epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విజయవాడ

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

14-7-2023 శుక్రవారం సంపుటి : 29
సంచిక : 164, పేజీలు : 12 వెల : 6.50



## మామ.. చందమామ!

### 'చంద్రయానం' నేడే

### గగనతలంలో అద్భుత ప్రయోగం

**శ్రీహరికోట (తడ), జులై 13 ప్రభాతవార్త:** అంతరిక్ష పరిశోధనలో భారత్ మరో ప్రతిష్టాత్మక ప్రయోగానికి సిద్ధమైంది. శ్రీహరికోటనుంచి చంద్రయాన్-3 ప్రయోగం శుక్రవారం మధ్యాహ్నం జరగనుంది. భారత బాహుబలి రాకెట్ ఎల్‌విఎం3-ఎం4 ఈ ఉపగ్రహాన్ని అంతరిక్షానికి మోసుకెళ్లనుంది. 642 టన్నుల బలశాలిఅయిన ఈ రాకెట్ 3894కిలోల బరువు ఉన్న చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని భూమికి 170 కిలోమీటర్ల దగ్గర దూరం పెరిజీ, 36500 కిలోమీటర్ల ఎక్కువ దూరం అపోజిలలోని జియో ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లో ప్రవేశపెట్టాల్సి ఉంది. మొత్తం రాకెట్ ప్రయాణం సుమారు 16 నిమిషాలు కాగా, రాకెట్ చివరి దశలో వేగం సెకనుకు 10 కిలోమీటర్లు పైనే ఉంటుంది. శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్షకేంద్రం చంద్రయాన్-3 రాకెట్ ప్రయోగంతో అదు ≫2

**ముహూర్తం: మధ్యాహ్నం 2.35 గంటలకు**

**వేదిక: షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్**

**బరువు మోసేది 642 టన్నుల బలశాలి రాకెట్**

**అంతరిక్షంలో ఉపగ్రహాన్ని వదిలే దూరం భూమికి దగ్గరగా 170 కిలోమీటర్లు**

### చంద్ర పరిశోధనలు సూపర్‌హిట్టేనా! 2లో



'శ్రీచైతన్య' అధినేత

డా. బిఎస్ రావు

## కన్నుమూత

**అమరావతి, జులై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రముఖ విద్యా సంస్థలు శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎస్‌రావు (75) గురువారం సాయంత్రం ఆకస్మికంగా కన్నుమూశారు. అనారోగ్యంతో ఆయన హైదరాబాద్‌లో మృతిచెందారు. ≫2

## ఓపెన్ బుక్ పద్ధతిలో పరీక్షా విధానం!

### ఉన్నతవిద్యా వ్యవస్థలో సంస్కరణలు

### వర్సిటీ విసిలు, విద్యాశాఖ అధికారులతో సిఎం జగన్ సమీక్ష



**విజయవాడ,జులై13,ప్రభాతవార్తప్రతినిధి:** విద్యార్థుల్లోని సృజనాత్మక శక్తిని, మేధోసంపత్తిని అత్యంత బలీయంగా పటిష్టం చేసే దిశలో ఉన్నత విద్యావ్యవస్థలో సంస్కరణలను అమలు చేయాలని ఎపి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు. ఓపెన్ బుక్ విధానంలో పరీక్షా విధానం అమలును పరిశీలించాలని ≫10

### తెలంగాణలో పరీక్షా విధానాలు సక్రమంగా లేవు: బొత్స 2లో








గురువాం పారిస్ విమానాశ్రయంలో ప్రధాని మోడీకి స్వాగతం పలుకుతున్న ఫ్రాన్స్ ప్రధాని ఎలిజబెత్ బార్న్

# డా. బిఎస్ రావు కన్నుమూత

>> గురువారం సాయంత్రం డాక్టర్ బిఎస్‌రావు భౌతిక కాయాన్ని విజయవాడకు తరలించారు. విజయవాడలోనే ఆయన అంత్యక్రియలు జరుగుతాయని తెలిసింది. డాక్టర్ బిఎస్ రావు పూర్తిపేరు బొప్పన సత్యనారాయణరావు. ఇంగ్లండ్, ఇరాన్‌లో వైద్యులుగా బిఎస్‌రావు సేవలు అందించారు. కాగా 1986లో శ్రీచైతన్య విద్యాసంస్థలను నెలకొల్పారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రంలో తొలుత విజయవాడలో శ్రీచైతన్య బాలికల జూనియర్ కళాశాలను డాక్టర్ బిఎస్‌రావు ప్రారంభించారు. తదనంతరం విజయవాడ నుంచి కళాశాలలను అంచెలంచెలుగా ఆయన విస్తరింపజేశారు. ప్రస్తుతం శ్రీచైతన్య 321 జూనియర్ కళాశాలలు, 322 టెక్నో స్కూల్స్,107 సిబిఎస్ఇ సూల్స్‌ను డాక్టర్ బిఎస్‌రావు స్థాపించారు. శ్రీచైతన్య విద్యా సంస్థల్లో 8.5 లక్షల మంది విద్యాభ్యాసం చేశారు. 38 సంవత్సరాలుగా విద్యాయజ్ఞం చేస్తూ లక్షలాదిమందికి ఆ యజ్ఞఫలాలను ఫలితల రూపంలో అందిస్తున్న ఈ సంస్థ వ్యవస్థాపకులు, మార్గనిర్దేశకులు అయిన డాక్టర్ బిఎస్‌రావు, డాక్టర్ ఝాన్సీ లక్ష్మీబాయి వైద్య వృత్తిలో బాగా రాణించి, ఇంటర్మీడియెట్ విద్య కోసం ఒక నూతన ఒరవడిపై దృష్టిసారించాలని నిర్ణయించుకున్నారు. వీరు ప్రవేశపెట్టిన ప్రణాళికా బద్ధమైన విధానం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విద్యాముఖ చిత్రాన్ని మార్చివేసింది.. బోధనలోనూ, సిబ్బంది నిర్వహణలోనూ మరింత మెరుగైన విధానాన్ని ప్రవేశపెట్టటంతో రాష్ట్రంలోని ప్రీయూనివర్సిటీ స్థాయి విద్యలో ఒక నూతన అధ్యాయం ప్రారంభమైంది.

**56 మంది విద్యార్థులతో తొలి బ్రాంచి:**

డాక్టర్ బొప్పన సత్యనారాయణరావు (బిఎస్ రావు) శ్రీచైతన్య జూనియర్ కళాశాలను కేవలం 56 మంది విద్యార్థులతో విజయవాడలో 1986లో ప్రారంభించారు. తొమ్మిదేళ్ల వరకు ఈ విద్యాసంస్థ ఎలాంటి విస్తరణకు నోచుకోలేదు.. విద్యార్థులు మాత్రం వెయ్యిమందికి పెరిగారు. 1995నుంచే ఈ విద్యాసంస్థ విస్తరించటం ఆరంభమైంది..ఒక బ్రాంచ్‌తో ఆరంభమైన ఈవిద్యాసంస్థ నేడు 321బ్రాంచ్‌లతో దేశవ్యాప్తంగా విస్తరించింది.

**కూతుళ్లకు ఉన్నత చదువుల కోసం చేసిన నిరీక్షణ.. ఆ ఫలితమే.. 'శ్రీచైతన్య'కు అంకురార్పణ**

డాక్టర్ రావుకు ఈసంస్థను ఏర్పాటుచేయాలనే ఆలోచన ఎలావచ్చిందంటే..ఆయన ఇరాన్ నుంచి ఇండియాకు వచ్చి తన కుమార్తెలు సీమ, సుష్మల ఉన్నత చదువుల కోసం బాలికల కాలేజీని వెతికారు.. సరైన కాలేజీ ఒక్కటీ కూడ కన్పించలేదు.అలాంటి నిరీక్షణ నుంచే ఆయన ఈ విద్యాసంస్థను ఏర్పాటుచేయటం జరిగింది. ఇంటర్ నుంచి విద్యార్థుల భవిష్యత్తుకు పునాది వేయటం అనేది శ్రీచైతన్య విద్యాసంస్థలు తన ప్రత్యేకతగా నిలుపుకుంది.. పదవ తరగతిలో మంచి మార్కులు స్కోర్ చేసిన విద్యార్థులను గుర్తించి, వారికి ఇంటర్ నుంచి చక్కటి పునాది వేసేందుకు సమాయత్తమయ్యేటట్లు ఈ విద్యాసంస్థను ఆయన తీర్చిదిద్దారు. పదవ తరగతి నుంచి ఇంటర్‌కు వెళ్లటం అనేది విద్యార్థి దశలో కీలక మలుపు. అందుకే ఈ మలుపునే ఆయన వ్యాపార విస్తరణకు అవకాశంగా మలచుకున్నారు. .

**సరిహద్దులు దాటి విస్తరణ:**

శ్రీచైతన్య విద్యాసంస్థలు ఆంధ్రప్రదేశ్ సరిహద్దులు దాటి విస్తరించటం 2004 నుంచి ప్రారంభమైంది.. ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో దీని బ్రాంచ్‌లు ఏర్పడ్డాయి. 2006 నుంచి ఐఐటి-జెఇఇ, ఎఐఇఇఇ, పిఎంటి కోచింగ్ సెంటరుల హిమాచల్ ప్రదేశ్, చండీగఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఏర్పాటు చేశారు.

# మామ.. చందమామ!

>> గడుగునా పోలీసులు, సిఐఎస్ఎఫ్ దళాల తనిఖీలతో నిండి ఉంది. 9 వేల మందికి పైగా వీక్షకులు ఇక్కడి విజిటర్స్ గ్యాలరీ నుంచి ఈ రాకెట్ ప్రయోగాన్ని సందర్శించనున్నారు. ఈ ప్రయోగ వీక్షణకు కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజి శాఖమంత్రి జితేంద్రసింగ్, నేషనల్ పోలీస్ అకాడమి డైరెక్టర్ అమిత్‌గార్గ్ తదితరులు వస్తున్నట్లు సమాచారం.

**గంటన్నర ముందే మొదలైన కౌంట్‌డౌన్**

చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లే ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్‌కు ఇస్రో శాస్త్రవేత్తలు ముందుగా చెప్పినట్లు కాకుండా గంటన్నర ముందే కౌంట్‌డౌన్ మొదలుపెట్టారు. గురువారం మధ్యాహ్నం 1 గంట 5 నిమిషాలకు కౌంట్‌డౌన్ ప్రారంభమైంది. మొత్తం 25 గంటల 30 నిమిషాల పాటు కౌంట్‌డౌన్ కొనసాగనుంది. ఈ ప్రక్రియలో ద్రవ ఇంధనం నింపడంతో పాటు ఆఖరి నిమిషాలలో అత్యంత క్లిష్టమైన క్రయోజనిక్ ఇంధనాన్ని కూడా నింపుతారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ గత రెండురోజులుగా షార్‌లోనే ఉంటూ రాకెట్ ప్రయోగ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు. ఇదిలావుంటే శ్రీహరికోటపై ప్రపంచ శాస్త్రవేత్తల దృష్టి కేంద్రీకృతమైంది. విశ్వ పరిశోధనల కోసం ఎన్ని రాకెట్ల ద్వారా మరెన్నో శాటిలైట్లు ప్రయోగించినప్పటికీ చంద్రయాన్ ప్రయోగాలు ఎప్పటికప్పుడు ప్రాధాన్యతను సంతరించుకుంటున్నాయి. చంద్రుని దక్షిణ ధ్రువంపై మన ఉపగ్రహం మాత్రమే పరిశోధన చేస్తున్న కారణంగా ప్రపంచ శాస్త్రవేత్తలు ఈ ప్రయోగ విజయం కోసం ఎదురు చూస్తున్నారు. శ్రీహరికోట ఇటీవల వరుస విజయాలతో దూసుకుపోతున్న కారణంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన చంద్రయాన్-3 కూడా నిర్ణీత కక్ష్యకు చేరుకొని అనంతరం 41 రోజుల పాటు మూడున్నర లక్షల కిలోమీటర్లు ప్రయాణించి చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగాలని ఒక లూనార్ డే అంటే 14 రోజుల పరిశోధన విజయవంతంగా నిర్వహించి శాస్త్రవేత్తల నమ్మకాన్ని నిలబెట్టాలని యావత్ భారత ప్రజలు కోరుకుంటున్నారు.

**ఇస్రో చరిత్రలో సరికొత్త అధ్యాయం**

చంద్రయాన్-3 ప్రయోగాన్ని ఇస్రో చరిత్రలోనే సరికొత్త అధ్యాయంగా భావిస్తున్నారు. ఆగస్టు 23వ తేదీ చంద్రయాన్-3 ఉపగ్రహం, ఉపగ్రహంలోని ల్యాండర్ అత్యంత భద్రంగా సున్నితంగా చంద్రుని దక్షిణ ధ్రువంపై వాలుతుందని శాస్త్రవేత్తలు నమ్ముతున్నారు. అంతకుముందే శుక్రవారం మధ్యాహ్నం 16 నిమిషాలలో ఎల్‌వీఎం3-ఎం4 రాకెట్ చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోని నిర్ణీత కక్ష్యలో చేర్చాల్సి ఉంది. అలా చేరిన తర్వాత భూకేంద్రాల నుంచి శాస్త్రవేత్తలు ఈ ఉపగ్రహాన్ని నియంత్రించి మొదట భూమి చుట్టూ తక్కువ దూరం నుంచి ఎక్కువ దూరానికి నడిపించిన అనంతరం ఒక్కసారిగా చంద్రునికి సమీపానికి చేరుకుంటుంది. అక్కడ ఎక్కువదూరం నుంచి తక్కువ దూరం నడిపించి ఈ ఉపగ్రహాన్ని చంద్ర కక్ష్య సమీపానికి చేరుస్తారు. చంద్రయాన్-3లో ప్రవేశపెట్టిన మూడు కీలక పరికరాలు చంద్ర గ్రహంపై పరిశోధనలకు ఉపయోగపడతాయి. ఇందులో మొదటిది మాడ్యూల్. ఇది రాకెట్ పైభాగంలో అమర్చి ఉన్నారు. దీనిపైన ల్యాండర్, ల్యాండర్ లోపల రోవర్ అమర్చారు. మాడ్యూల్ ప్రధానంగా ల్యాండర్, రోవర్‌లను చంద్రుని దగ్గరకు తీసుకెళ్లే పరికరంగా చెప్పుకోవాల్సి ఉంటుంది. అంటే ఇది చంద్ర కక్ష్యకు దగ్గరగా ల్యాండర్, రోవర్‌లను విడిచిపెడుతుంది. అనంతరం ల్యాండర్ చంద్రునికి సమీపంలో విడిపోయిన తర్వాత దాంతో పాటు ఉన్న రోవర్‌తో సహా మెల్లగా చంద్రుని దక్షిణ ధ్రువంపై దిగుతుంది. దీనినే సాఫ్ట్ ల్యాండింగ్ అంటారు. ఎటువంటి కుదుపులు లేకుండా అత్యంత సున్నితంగా ఇది చంద్రునిపైన దిగిన అనంతరం ల్యాండర్ నుంచి రోవర్ విడిపోతుంది. ఇక్కడ కొన్ని ప్రత్యేకతలు ఈ సారి ఉన్నాయి. అటు ల్యాండర్‌కు ఇటు రోవర్‌కు ప్రత్యేక కెమెరాలు అమర్చి ఉంచారు. ల్యాండర్‌లో ఉన్న కెమెరాల ద్వారా రోవర్ చేస్తున్న పరిశోధనలను ఇస్రో శాస్త్రవేత్తలు అంచనాలు వేస్తారు. అదే విధంగా రోవర్‌కు ఉన్న కెమెరా ద్వారా ల్యాండర్ చేసే పరిశోధనలు అంచనాలు వేస్తారు. ఈ విధంగా ఒక లూనార్‌డే అంటే 14 రోజుల పాటు చంద్రునిపై పరిశోధనలు కొనసాగబోతున్నాయి. అది జరిగితే మనం మరోసారి ప్రపంచ వ్యాప్తంగా తల ఎత్తుకొని తిరిగే సమయం వస్తుంది.



గురువారం ఢిల్లీలోని ఎర్రకోటను తాకిన యమునానది నీరు

# తెలంగాణలో పరీక్షా విధానాలు సక్రమంగా లేవు: బొత్స

## సర్వీస్ కమిషన్ పరీక్షలైనా నిర్వహించలేరా అని ప్రశ్న

**విజయవాడ,జులై 13,ప్రభాతవార్త ప్రతినిధి:** తెలంగాణ విద్యావ్యవస్థపై ఏపి విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ సంచలన వ్యాఖ్యలు చేసారు.తెలంగాణలో అమలులో వున్న పరీక్షా విధానాలు బాగోలేదన్నారు.అప్టాల్ సర్వీస్ కమీషన్ పరీక్షలను నిర్వహించుకోలేని పరిస్థితిల్లో తెలంగాణ ఉందన్నారు.విజయవాడలో మీడియా సమావేశంలో గురువారం మాట్లాడిన మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ సర్వీస్ కమీషన్ పరీక్షల్లోనే ఏ రకంగా,ఎన్ని విధాలుగా అవతవకలు, స్కాంలు జరిగాయో గమనించాలన్నారు. రోజు మనం గమనిస్తుంటే తెలంగాణ పోటీ పరీక్షల స్కాంలో ఎంతమంది అరెస్టులు అవుతున్నారో వార్తలు వస్తూనే ఉన్నాయన్నారు. ఉపాధ్యాయులను బదిలీ చేసుకోలేని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందన్నారు.అందుకే ఒక రాష్ట్రాన్ని ఇంకో రాష్ట్రంతో పోల్చకూడదన్నారు. విద్యా విధానంలో మనం తీసుకుని వస్తున్న మార్పులు జాతీయ స్థాయిలో గుర్తింపులోకి వస్తున్నాయన్నారు. పవన్ కల్యాణ్ వలంటరీ వ్యవస్థపై చేసిన విమర్శలకు బొత్స సత్యనారాయణ ఘాటుగా బదులిచ్చారు.పవన్ కల్యాణ్ ముందు వలంటీర్ల విధివిధానాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పవన్ కల్యాణ్ ఆడపిల్లలపై అసభ్యకరంగా మాట్లాడటం కరెక్టా అన్నారు. ఈ వ్యవస్థ వలన సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారులకు అందుతున్నాయన్నారు. టిడిపి హయంలో సర్వేపేరుతో వ్యక్తిగత సమాచారం తీసుకుని ఓటర్లు జాబితాలో పేర్లు తొలిగించారన్నారు. అప్పుడు తానే డిజిపికి ఫిర్యాదు చేసానన్నారు.పవన్ కల్యాణ్ ఆయన పార్టనర్ మాత్రమే హైదరాబాద్‌లో ఉంటారన్నారు. వాళ్లలాగా ప్రజల డేటాను హైదారాబాద్‌లో ఉంచాల్సిన అవసరం ప్రభుత్వానికి లేదని మంత్రి అన్నారు చంద్రబాబు సన్నిహిత సింగపూర్ మంత్రిని అరెస్ట్ చేసారన్నారు.ఆ మంత్రినే తీసుకుని వచ్చి అమరావతిలో చంద్రబాబు అట్టహసంగా ప్రచారం చేసిన విషయాన్ని గుర్తుకు తెచ్చుకోవాలన్నారు. పవన్ కల్యాణ్ గాలి కబుర్లు చెబుతున్నారన్నారు.ఆయన మాటలను పట్టించుకోనవసరం లేదన్నారు. ఏ నిఘా వర్గాలు సమాచారం ఇచ్చాయో పవన్ కల్యాణ్ చెప్పాలన్నారు.నిఘా వర్గాలు ఇచ్చినట్లు ఆధారాలు ఉంటే పవన్ కల్యాణ్ చూపించాలని మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 341 డిమాండ్లు పరిష్కారం: సిఎస్ జవహర్‌రెడ్డి

**విజయవాడ,జూలై13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించి 341 డిమాండ్లను పరిష్కరించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి,జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో స్పష్టం చేసారు. సచివాలయం మొదటి బ్లాక్‌లో ఉద్యోగ సంఘాల నేతలతో సిఎస్ సహా వివిధశాఖల అధికారులు సమావేశమయ్యారు. పెండింగ్‌లో ఉన్న అంశాలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కరోనాతో చనిపోయిన ఉద్యోగుల స్థానంలో వారి కుటుంబాలకు చెందిన వారికి కారుణ్య విధానంలో 1042 ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. కాంట్రాక్టు ఉద్యోగుల క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే ఆదేశాలు జారీ చేసింది, ఆ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు కుడా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సంఘం నేత వెంకట్రామిరెడ్డి సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించే వరకు నోటిఫికేషన్లు ఇవ్వొద్దని కోరామన్నారు. జిపిఎస్ ఉత్తర్వులు వచ్చే ముందు చర్చలు జరపాలని, ఉద్యోగుల ఇళ్ల స్థలాల కోసం జిల్లా కేంద్రాల్లో 100 ఎకరాలు కేటాయించాలని కోరామన్నారు.ఔట్ సోర్సింగ్ ఉద్యోగు జీతాలు పెంచాలని, పథకాలు అందించాలని కోరినట్లు చెప్పారు.పెన్షరుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరినట్లు ఏపీ ఎన్జీవో నేత బండిశ్రీనివాసరావు తెలిపారు.40 రోజుల్లో కాంట్రాక్టు ఉద్యోగు లను క్రమబద్ధీకరిస్తామని ప్రభుత్వం చెప్పిందని వెల్లడించారు. పోలీసులు, ఉద్యోగులకు సరెండర్ లీవ్‌లు రూ.800 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని ఆగస్టు, సెప్టెంబరుల్లో బకాయిలు ఇస్తామని చెప్పారని తెలిపారు.2004 ముందు చేరిన వారికి ఓపిఎస్ అమలు చేయాలని కోరామన్నారు.

# చంద్ర పరిశోధనలు సూపర్‌హిట్టేనా!

## చంద్రయాన్-3 ప్రపంచ దేశాల భవిష్యత్ ప్రయోగాలకు దారి చూపించనుందా!

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి /శ్రీహరికోట**

చంద్రయాన్.. భారత ప్రజల నోళ్లలో ప్రస్తుతం నానుతున్న పేరు. చంద్రునిపై పరిశో ధనలు చేయడం వల్ల మన భారత దేశం వంటి ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న దేశానికి ప్రయోజనం ఉందా.. ఐదారు వంటల కోట్ల రూపాయలు వెచ్చించడం వల్ల అంత ఉప యోగం ఉంటుందా ? ఇది కొందరి ప్రశ్న. అయితే పరిశోధనలు ఎప్పుడూ ఏదో ఒక ఫలితాన్ని ఇస్తూనే ఉంటాయి. ముఖ్యంగా అంతరిక్ష పరిశోధనలు ప్రపంచ మానవాళి భవిష్యత్తును మార్చేశాయి. నేడు చంద్రునిపై, రేపు సూర్యునిపై జరిగే పరిశోధనలు కూడా విశ్వానికి ఎంతో మేలు చేసేవే అని విజ్ఞానులు అంటున్నారు. శుక్రవారం ప్రయోగిస్తున్న చంద్రయాన్-3 గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతుంటే ప్రపంచ వ్యాప్తంగా మన స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి మొదలైంది. ఒక విధంగా చెప్పాలంటే అందరూ మన తెలుగు నేల శ్రీహరి కోటపైనే దృష్టి సారించారు. ఒకటికి రెండుసార్లు చంద్రునిపై పరిశోధనలకు మూన్ మిషన్లు పంపించిన భారత్ ఏమి సాధించిందన్నది ఒక వైపు ప్రశ్న. అయితే దాన్ని శాస్త్రవేత్తలు కొట్టిపారేస్తున్నారు. ముఖ్యంగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ ప్రశ్నలకు ధీటుగానే సమాధానమిచ్చారు. గతంలో తాము ప్రయోగించిన రెండు చంద్రయాన్‌లు సూపర్ హిట్ అయ్యాయని గురువారం సూళ్లూరు పేటలో స్పష్టం చేశారు. అవి రెండూ యావరేజ్ ఫలితాలు సాధించాయన్న పాత్రికేయుల ప్రశ్నను కొట్టిపారేశారు. రెండు ఫలితాల్లో తాము సాధించిన పరిశోధనలను గర్వంగా పేర్కొన్నారు. చంద్రయాన్-1తో చంద్రునిపై నీటి జాడలు ఉన్నాయని మనమే తెలుసుకున్నట్లు చెప్పారు. చంద్రయాన్-2తో చంద్రునిపై ద్రవరూపంలో నీరు దొరుకుతుందని నిర్ధారణ చేశామని కూడా చెప్పారు. అయితే అప్పట్లో చంద్రునిపై మనం ప్రయోగించిన ఉపగ్రహాలతో పంపించిన ల్యాండర్ సాఫ్ట్ ల్యాండింగ్ కాకపోవడమే కొంత ఇబ్బంది కలిగించిందని చెప్పారు. ఈ కారణంగానే చంద్రయాన్-3 ప్రయోగంలో కొన్ని కీలక మార్పులు చేశామని, సాఫ్ట్ ల్యాండింగ్ జరిగి తీరుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తాము ఆశించిన మేరకు ఒక మూన్‌డే అంటే 14 రోజుల పరిశోధనలు పూర్తవుతాయని ధీమా వ్యక్తం చేశారు.

**'మంగళ'కరంగా ఆ ప్రయోగాలు**

మన ఇస్రో శాస్త్రవేత్తల సత్తాను ఎవరూ తక్కువగా అంచనా వేయడం లేదు. మంగళయాన్ ప్రయోగంతో తొలిసారే గురితప్పకుండా సత్తా చాటిన విషయాన్ని మెజారిటీ ప్రజలు గుర్తు చేస్తున్నారు. ఇస్రో పరిశోధనల కోసం విభిన్న రాకెట్లు తయారు చేసి ఎప్పటికప్పుడు డిజైన్లు మార్చుకుంటూ మనం ముందుకు వెళుతున్నామని వీరి వాదన. బరువు ఎక్కువైన ఉపగ్రహాలతో పాటు అతి తేలికైన ఉపగ్రహాలను కూడా అలవోకగా అంతరిక్షంలోని నిర్దేశిత కక్ష్యలకు పంపిస్తున్నామని, ఇది ఇటీవల ఇస్రోలోనే ఎక్కువగా కనిపిస్తోందని చెప్తున్నారు. నేడు చంద్రయాన్-3 ఆశించిన విధంగా విజయం సాధిస్తే ఆ వెంటనే ఆదిత్య ఎల్1 పేరుతో సూర్య పరిశోధనల కోసం ఆగస్టు ఆఖరులోనే రాకెట్‌ప్రయోగం ఉంటుందని ఇస్రో ఛైర్మన్ సైతం పేర్కొన్నారు.

చంద్రయాన్-3 విజయం యావత్ ప్రపంచానికి ఎంతో అవసరమని ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు పలువురు ఇస్రో రిటైర్డ్ ఉద్యోగులు కూడా గట్టిగా చెప్తున్నారు. అమెరికా, రష్యా, చైనా, జపాన్ వంటి అన్ని విధాలుగా అభివృద్ధి సాధించిన దేశాలు కూడా చంద్రయాన్-3పై ఆసక్తి ప్రదర్శిస్తున్నట్లు చెప్తున్నారు. ముఖ్యంగా చంద్రుని దక్షిణ ధ్రువం ఎలా ఉంటుందో, అక్కడ ఏముందో, సహజ వనరులు దొరుకుతాయా అన్నదానిపై అంతా దృష్టి పెట్టారు. చంద్రుని దక్షిణ ధ్రువంపై మనమే మొదట పరిశోధనలు చేయబోతున్నామని మరోసారి గర్వంగా సౌత్ పోల్‌కు చేరుకొని చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ మనకూ సాధ్యమవుతుందని నమ్ముతున్నారు. గతంలో ఎదురైన అనుభవాలను గుర్తు చేసుకుంటూ చంద్రయాన్-1లో మూన్ ఇంపాక్ట్ ప్రోబ్, చంద్రయాన్-2లో విక్రమ్‌ల్యాండర్, ప్రజ్ఞాన రోవర్‌లు క్రాష్ ల్యాండింగ్ అవడం మాత్రమే పొరపాటు జరిగిందని, ప్రస్తుతం అలా కాకుండా చంద్రునిపై సాఫ్ట్ ల్యాండింగ్ జరగడం, చంద్రుని పైకి ఒక రోవర్‌ను పంపించడం, చంద్రుని ఉపరితలంపై పరిశోధన చేయడం మనకు మాత్రమే సాధ్యమైన పనిగా నిరూపించాలని ఉవ్విళ్లూరుతున్నారు.

# మొదటిఘాట్‌లో మళ్లీ చిరుతప్రత్యక్షం

**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల నుండి తిరుపతికి దిగివెళ్లే మొదటిఘాట్‌లో మళ్లీ చిరుతపులి ప్రత్యక్షమైంది. బుధవారం రాత్రి తిరుమల నుంచి కారులో దిగుతున్న భక్తులకు ఘాట్‌లో 56వ మలుపువద్ద చిరుత ఉండటాన్ని గమనించారు. వాహనదారులు హారన్ మోగించుకుంటూ రావడంతో భయపడిన చిరుత ఘాట్‌లో పరుగెత్తి అడవిలోకి వెళ్లింది. గతంలో చిరుత ఏకంగా కాలినడక మార్గంలో బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచిన విషయం విదితమే. మళ్లీ చిరుతపులి కదలికలు ఉండటంతో భక్తులు భయందోళన చెందుతున్నారు.

**వారం - వర్జ్యం**

**14-7-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, ఆషాఢ మాసం, కృష్ణ పక్షం, కార్తి పునర్వసు
ద్వాదశి రా.07-48; రోహిణి రా.11-38
వర్జ్యం మ.03-25 ల 05-03
తిరిగి వర్జ్యం తె.05-29 ల
రా.కా.ఉ.10-30-12.00
యమగండం మ.3-00 ల 4-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
మ.12-24 ల 1-12 వ

**వార్తాఫలం**

**మేషం:** స్త్రీలకు సమస్యలుంటాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**వృషభం:** వాహన యోగం. ఉద్యోగులు సంయమనం పాటించడం మంచిది.

**మిథునం:** రుణాలు తీరుస్తారు వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది.

**కర్కాటకం:** ప్రతికూలంగా ఉంటుంది. ప్రశాంతత కరువవుతుంది.

**సింహం:** విద్యార్థులకు అధిక శ్రమ. ధన లాభ సూచనలున్నాయి.

**కన్య:** శత్రు బాధలు సమసిపోతాయి. రుణాలు తీరుస్తారు. చర్చలు వాయిదా.

**తుల:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**వృశ్చికం:** సామాన్య ధన లాభం. సమస్యలు తీరి ప్రశాంతత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** కోర్టు వ్యవహారాలు సానుకూలం. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. కీర్తి ప్రతిష్టలు లభిస్తాయి.

**కుంభం:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ వార్తలు వింటారు.

**మీనం:** రుణాలు తీర్చడంలో ఇబ్బందులు ఉంటాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:13/07/23

| DAY - SINGAM SERIES Dr No:195 | DAY - KUIL SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 957425 | 1st Prize Rs.100000/- 336182 |
| 2nd Prize Rs.7000/- 04430 | 2nd Prize Rs.7000/- 06021 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13404 16944 17178 25581 38175 | 28623 33526 49544 57289 63416 |
| 71382 81624 91572 93872 94258 | 67895 77208 79122 91190 94403 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0297 1320 1434 1928 4279 4610 4907 | 0985 1090 1101 2146 5956 6631 7401 |
| 7119 9280 9671 | 7500 8049 9023 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0670 1003 1267 3319 3747 4010 5335 | 1106 1249 2685 4189 4911 5099 5269 |
| 6694 8459 8669 | 6499 8678 9655 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0056 1130 2509 4440 5552 6871 8588 | 0059 1878 3462 4787 6759 8190 9296 |
| 0092 1261 2557 4548 5564 7078 8829 | 0159 1966 3590 5221 6792 8197 9359 |
| 0193 1290 2625 4764 5608 7129 9190 | 0216 1991 3685 5380 6951 8271 9409 |
| 0203 1511 2689 4775 5706 7182 9247 | 0312 2016 3728 5401 7040 8274 9632 |
| 0221 1623 2720 4804 6045 7396 9543 | 0445 2043 3742 5481 7048 8398 9672 |
| 0286 1662 2738 4844 6064 7573 9566 | 0516 2044 3807 5540 7178 8571 9708 |
| 0572 1692 2795 5036 6175 7592 9587 | 0633 2466 3901 5622 7239 8643 9747 |
| 0605 1923 3336 5037 6479 7917 9744 | 0667 2669 3957 5708 7288 8788 9810 |
| 0626 2007 3425 5148 6548 7938 9840 | 0911 2688 4016 5726 7338 8794 9811 |
| 0713 2031 3545 5166 6597 7954 9928 | 0945 2710 4036 5766 7509 8812 9877 |
| 0780 2067 3706 5217 6610 7978 | 1000 2716 4160 5867 7607 8818 |
| 0903 2155 3755 5300 6643 8143 | 1027 2843 4274 5923 7680 9017 |
| 1074 2186 4234 5354 6704 8442 | 1209 2949 4472 6462 7699 9220 |
| 1098 2263 4252 5448 6762 8515 | 1584 2962 4486 6488 7710 9244 |
| 1120 2355 4315 5513 6803 8524 | 1801 3224 4677 6594 7830 9250 |

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:13/07/23

| DAY - ROSA SERIES Dr No:195 | DAY - DEAR SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.100000/- 479759 | 1st Prize Rs.100000/- 876310 |
| 2nd Prize Rs.7000/- 36587 | 2nd Prize Rs.7000/- 03738 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 04391 08791 11276 39610 43638 | 08113 10795 36135 37752 38432 |
| 50577 56760 67909 77638 98676 | 62692 69225 70184 70821 80248 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2664 3458 4536 5013 7448 8440 8549 | 2776 2813 3529 4212 6828 7764 8020 |
| 8888 9171 9181 | 8052 8252 9640 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0189 0408 1981 3926 4163 4191 7660 | 0402 0525 1628 2572 3940 4486 5266 |
| 9780 9828 9974 | 7961 9485 9875 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0000 2360 3499 5316 6322 7938 9190 | 0043 1223 2513 4325 5899 7718 8814 |
| 0050 2366 3692 5324 6416 7947 9478 | 0175 1307 2535 4388 6040 7748 8959 |
| 0164 2371 3728 5364 6787 8001 9484 | 0185 1320 2647 4505 6129 7766 9159 |
| 0272 2412 3756 5423 6986 8111 9556 | 0253 1331 2670 4551 6139 7811 9439 |
| 0367 2424 3943 5457 7073 8185 9618 | 0255 1378 2990 4615 6302 7866 9591 |
| 0512 2503 4177 5567 7082 8431 9630 | 0339 1401 3091 4866 6308 7916 9630 |
| 0566 2795 4311 5663 7083 8587 9801 | 0345 1414 3231 4912 6319 8196 9651 |
| 0656 2847 4579 5777 7143 8600 9849 | 0367 1463 3235 5064 6489 8230 9692 |
| 0665 2855 4671 5789 7356 8660 9865 | 0572 1617 3240 5197 6743 8292 9715 |
| 0895 2865 4679 5867 7472 8701 9970 | 0675 1650 3299 5340 6754 8296 9995 |
| 0997 2879 4766 5895 7509 8970 | 0722 1969 3809 5455 7105 8371 |
| 1213 3033 4939 5900 7513 9051 | 0726 2054 3889 5573 7135 8525 |
| 1386 3118 5031 5994 7587 9167 | 0733 2098 3992 5583 7258 8534 |
| 1488 3334 5179 6193 7672 9169 | 1174 2222 4036 5686 7306 8634 |
| 1649 3496 5258 6228 7936 9187 | 1203 2370 4199 5726 7652 8643 |

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:13/07/23

| DAY - THANGAM SERIES Dr No:195 | DAY - VAIRAM SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.100000/- 456441 | 1st Prize Rs.50000/- 158634 |
| 2nd Prize Rs.7000/- 99328 | 2nd Prize Rs.7000/- 19349 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 07372 50788 52592 73832 77490 | 00598 16171 26194 44274 45628 |
| 77610 83077 84384 91444 98478 | 46236 75129 81768 92985 93590 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0737 1006 1282 1923 4247 4490 5282 | 2049 3470 3529 4708 5204 6272 7112 |
| 6648 7497 9873 | 7291 7304 9750 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0875 1519 2587 3232 3786 4058 4661 | 0162 2634 2877 3539 5207 5743 6251 |
| 4752 5798 7939 | 7515 8078 8878 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0148 1624 3034 4844 5770 6592 8583 | 0010 2633 3680 4984 6820 7976 9152 |
| 0290 1744 3357 4904 5779 6723 8723 | 0098 2867 3692 5402 6833 8062 9170 |
| 0305 1865 3360 5022 5823 6844 8892 | 0513 2910 3724 5434 6901 8127 9353 |
| 0404 1934 3448 5030 5852 7089 8968 | 0714 2939 3726 5704 6933 8152 9447 |
| 0687 1971 3678 5084 5861 7614 9039 | 0790 3005 4004 5705 7072 8364 9457 |
| 0755 1972 3736 5094 5990 7715 9230 | 0949 3081 4014 5767 7073 8419 9458 |
| 0834 2143 3867 5098 6039 7826 9258 | 1105 3133 4292 5795 7150 8451 9624 |
| 0936 2180 3978 5156 6189 7937 9271 | 1211 3185 4373 5995 7233 8467 9652 |
| 0973 2312 4002 5159 6205 8287 9615 | 1392 3297 4431 6078 7268 8529 9828 |
| 1016 2415 4053 5329 6355 8310 9672 | 1480 3300 4468 6320 7390 8618 9893 |
| 1188 2426 4055 5418 6361 8323 | 1765 3413 4557 6380 7429 8629 |
| 1265 2503 4138 5495 6465 8348 | 1857 3511 4676 6447 7703 8751 |
| 1283 2843 4362 5653 6539 8366 | 1869 3596 4742 6519 7895 8833 |
| 1499 2947 4554 5663 6543 8381 | 2224 3598 4802 6783 7948 8836 |
| 1577 3025 4558 5769 6587 8445 | 2406 3638 4857 6803 7960 9149 |

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:13/07/23

| DAY - NALLANERAM SERIES Dr No:195 | DAY - MANI SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 473152 | 1st Prize Rs.50000/- 583206 |
| 2nd Prize Rs.7000/- 71931 | 2nd Prize Rs.7000/- 65729 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00949 30438 35645 43906 51404 | 06365 09367 30160 42321 44169 |
| 60443 63176 86214 96184 97797 | 55697 88258 90624 95137 95138 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0610 1728 2510 3736 4986 6193 7517 | 0299 2828 3302 3950 5080 5516 5887 |
| 7949 8762 9601 | 7608 8224 9432 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0880 1154 1572 2525 5557 5638 6560 | 1480 1691 2510 2961 5629 5805 7907 |
| 8759 9480 9540 | 8863 9006 9584 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 0786 2769 4552 5942 7272 8366 | 0060 1581 3423 4696 5967 7324 9104 |
| 0090 1053 2926 4573 5975 7531 8746 | 0061 1797 3613 4714 6004 7563 9184 |
| 0095 1308 3136 4688 6142 7677 8825 | 0199 1895 3672 4899 6267 7644 9213 |
| 0227 1504 3351 5083 6249 7737 8866 | 0271 1947 3673 4904 6348 7717 9407 |
| 0238 1596 3536 5162 6264 7840 8992 | 0343 1959 3695 5022 6413 7747 9471 |
| 0247 1678 3610 5336 6361 7868 9113 | 0394 2211 3751 5082 6524 7768 9488 |
| 0255 1773 3632 5366 6370 7900 9425 | 0452 2232 3959 5083 6573 7787 9543 |
| 0323 1776 3910 5370 6540 7901 9636 | 0492 2349 4025 5110 6604 8030 9757 |
| 0380 1812 3948 5416 6609 8004 9752 | 0836 2549 4061 5300 6877 8090 9786 |
| 0400 1965 4030 5480 6615 8005 9774 | 0893 2629 4203 5366 6900 8190 9955 |
| 0446 2221 4052 5535 6680 8027 | 0907 2911 4231 5476 6982 8193 |
| 0522 2291 4227 5832 6931 8164 | 1143 2921 4265 5559 7102 8592 |
| 0534 2402 4383 5887 7098 8218 | 1158 3165 4358 5618 7185 8677 |
| 0581 2486 4491 5907 7107 8241 | 1201 3212 4369 5736 7308 8782 |
| 0712 2505 4492 5908 7248 8355 | 1385 3321 4627 5764 7310 8864 |

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:13/07/23

| DAY - KUMARAN SERIES Dr No:195 | DAY - VISHNU SERIES Dr No:195 |
|---|---|
| 1st Prize Rs.50000/- 326633 | 1st Prize Rs.50000/- 635527 |
| 2nd Prize Rs.7000/- 47472 | 2nd Prize Rs.7000/- 72303 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 08609 28654 41409 51525 68545 | 28923 38773 46367 47458 56405 |
| 75264 81659 89644 94486 99262 | 56851 69724 80937 85193 87146 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0497 1399 3138 3674 4748 5818 6181 | 0775 3983 5982 5989 6431 6620 8571 |
| 6208 6613 7654 | 9240 9732 9887 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2091 4674 5432 6501 7148 7630 8537 | 0306 0551 1293 2031 3666 5392 5721 |
| 8592 9015 9649 | 6636 6800 7837 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1292 3034 4403 5805 7336 8528 | 0019 1172 3112 4429 5793 7720 9047 |
| 0376 1306 3355 4568 5992 7427 8631 | 0035 1469 3216 4440 5815 7874 9097 |
| 0526 1375 3370 4583 6075 7432 8880 | 0076 1472 3310 4579 5899 7915 9100 |
| 0639 1520 3371 4648 6271 7492 9044 | 0152 1511 3410 4613 5927 7969 9332 |
| 0666 1908 3546 4680 6355 7497 9076 | 0545 1731 3497 4664 6357 8013 9418 |
| 0685 1988 3560 4776 6398 7818 9252 | 0571 2044 3546 4686 6507 8064 9426 |
| 0699 1990 3723 4834 6420 7824 9506 | 0610 2134 3655 4741 6708 8433 9466 |
| 0753 2030 3822 4898 6600 7969 9771 | 0724 2256 3673 5003 6799 8507 9587 |
| 0799 2119 3837 5111 6674 8008 9905 | 0738 2412 3820 5054 6826 8537 9729 |
| 1002 2290 3893 5151 6799 8099 9954 | 0739 2622 3874 5065 6957 8577 9990 |
| 1067 2427 4092 5285 7049 8165 | 0750 2944 3993 5512 7082 8753 |
| 1123 2481 4194 5288 7075 8265 | 0961 2968 4086 5555 7177 8783 |
| 1142 2679 4287 5494 7169 8323 | 0973 3044 4227 5599 7315 8835 |
| 1144 2835 4303 5674 7217 8345 | 0979 3066 4379 5697 7343 8843 |
| 1251 2996 4312 5705 7258 8414 | 1063 3110 4388 5710 7467 8898 |

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:13/07/23

| SWARNALAXMI SERIES Dr No:195 | DAY - LION SERIES Dr No:54 |
|---|---|
| 1st Prize Rs.50000/- 965389 | 1st Prize Rs.50000/- 742837 |
| 2nd Prize Rs.7000/- 32204 | 2nd Prize Rs.7000/- 64108 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 19290 21616 32888 54119 54794 | 18851 29627 31370 42320 53413 |
| 65501 76436 87640 98100 98310 | 64338 75249 75753 86528 97387 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0328 1625 2625 3530 3999 4916 5108 | 0389 0563 0728 5233 5834 6690 6833 |
| 5531 7235 9219 | 7324 7474 8176 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 2494 2515 4305 4432 5263 5703 5933 | 0195 0790 1863 1960 2618 4758 5777 |
| 6551 7392 8969 | 6908 8551 8951 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0515 1820 3514 4638 6278 8125 9116 | 0010 1592 3130 4531 6128 7943 9135 |
| 0551 1839 3556 4705 6366 8255 9189 | 0025 1685 3134 4536 6225 7962 9168 |
| 0617 2015 3606 4981 6472 8420 9257 | 0074 1754 3230 4583 6551 8011 9229 |
| 0751 2260 3633 4992 6838 8492 9422 | 0206 1823 3274 4627 6650 8225 9257 |
| 0808 2266 3897 5033 6857 8566 9533 | 0229 1875 3275 4649 7082 8276 9320 |
| 0893 2288 3947 5129 6874 8677 9568 | 0314 2079 3346 4967 7412 8451 9484 |
| 1026 2405 4014 5220 7032 8724 9569 | 0520 2123 3494 5377 7448 8592 9595 |
| 1093 2422 4065 5267 7046 8816 9596 | 0564 2125 3611 5411 7574 8628 9740 |
| 1163 2514 4198 5343 7186 8818 9725 | 0777 2292 3672 5543 7634 8644 9752 |
| 1258 2527 4210 5365 7453 8864 9756 | 0853 2364 3963 5580 7646 8676 9864 |
| 1315 2528 4283 5394 7459 8871 | 0993 2375 4041 5622 7710 8823 |
| 1377 2799 4325 5527 7732 8882 | 1061 2648 4082 5786 7745 8845 |
| 1449 3094 4473 5568 7860 8894 | 1382 3072 4090 5912 7754 8916 |
| 1630 3243 4480 5686 7985 8925 | 1418 3074 4156 5921 7926 9080 |
| 1735 3502 4551 5725 8009 9080 | 1540 3085 4252 6079 7938 9111 |

# యుసిసిపై ఆ పార్టీలు తమ వైఖరి వెల్లడించాలి



గురువారం అనంతపురంలో మీడియాతో మాట్లాడుతున్న సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

## ద్రోహం చేసిన పార్టీలతో స్నేహం చేస్తున్నాయి

## భూ పంపిణీలో చిత్తశుద్ధి ప్రకటించుకోవాలి

### మీడియాతో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు

**అనంతపురం, జులై 13 ప్రభాతవార్త బ్యూరో:** యూనియన్ సివిల్ కోడ్ (యుసిసి)పై రాష్ట్రంలో మూడు ప్రధాన పార్టీలైన వైఎస్సార్సీ, టిడిపి, జనసేన తమ వైఖరిని స్పష్టం చేయాలని సిపిఎం కేంద్ర పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి.రాఘవులు డిమాండ్ చేశారు. అనంతపురం నగరంలో జరుగుతున్న రాష్ట్ర కమిటీ సమావేశాలకు బివి.రాఘవులు, ఎంఎ.బేబి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గురువారం ఉదయం రేడియెంట్ ఫంక్షన్‌హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బివి.రాఘవులు, ఎంఎ.బేబి, అనంతపురం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బివి.రాఘవులు మాట్లాడుతూ.. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో యూనియన్ సివిల్ కోడ్ అంశాన్ని కేంద్రం ముందుకు తీసుకొస్తోం దని తెలిపారు. దేశంలో ప్రతి మతానికి ఒక పర్సనల్ లా ఉందని పేర్కొన్నారు. ఇందులో మహిళలకు వ్యతిరేకంగానున్న వాటిని మొదట సమీక్షించి, అన్నింటిలోనూ సమానత్వాన్ని తీసుకొచ్చాక దీన్ని అమలు చేయాలని తమ పార్టీ సూచిస్తోందన్నారు. మొదటి లా కమిషన్ ఇది వరకే దీనిపై రిపోర్టును ఇచ్చియుందని గుర్తు చేశారు. ఆ రిపోర్టును ఇంత వరకు బయట పెట్టకుండా, మరో లా కమిషన్ వేసి హడావుడి చేయడం వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే అని విమర్శించారు. ఒక క్రమ పద్ధతిలో అన్ని పర్సనల్ లాలను సమీక్షిస్తూ ముందుకుపోవాలని మొదటి లా కమిషన్‌యే సూచించి ఉందని గుర్తు చేశారు. ఆ రకంగానే అమలు చేయాలని తాము భావిస్తున్నట్లు చెప్పారు.నిత్యావసర ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయ న్నారు. ద్రవ్యోల్బణం 4.8శాతం నమోదైందని చెప్పారు. ఈ ధరల నియం త్రణకు కేంద్రం ఎటువంటిచర్యలు తీసుకోక పోవడం లేదని విమర్శిం చారు. ఇక రాష్ట్రంలో పేదలకు 60 వేల ఎకరాలు పంచుతామని మంత్రి వర్గంలో తీసుకున్న నిర్ణయం చిత్తశుద్ధితో అమలు చేసేదా లేక ఎన్నికల కోసం చేస్తున్నదా అన్నది ప్రశ్నార్థకంగా ఉందనన్న సందేహాన్ని వ్యక్తం చేశారు. వాలెంటీర్ల వ్యవస్థపై మీడియా ప్రతినిధులు అడిగిన దానికి ఆయన స్పందిస్తూ ప్రజలకు సేవలను దగ్గర చేడానికి ఒక వ్యవస్థ ఏర్పాటు చేయడం సరైంది. కానీ దాన్ని ఆచరణలో ఏమి చేస్తున్నారన్నది ప్రధానమైన అంశమన్నారు. రాష్ట్రంలో ఈవ్యవస్థద్వారా స్థానిక సంస్థలు అధికారాలను, నిధులను నాశనం చేసే విధంగా ఉందన్నారు. పంచాయితీల పరిధిలోకి వీటికి తీసుకొచ్చి సక్రమంగా సేవలందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

**యుసిసి అంటే అల్ట్రా కమ్యునికల్ కాల్యుకులేషన్ మారింది : ఎంఎ.బేబి**

యూనిఫాం సివిల్ కోడ్ కాకుండా అల్ట్రా కమ్యునికల్ కాల్క్యులేషన్స్ అనే అర్థం వచ్చే విధంగా కేంద్రంలోని బిజెపి మార్చి వస్తోందని సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ఎంఎ బేబి విమర్శించారు. యూనిఫాం సివిల్ కోడ్ అంటూ ఈ శాన్య రాష్ట్రాలకు, గిరిజనులకు, క్రిష్టియన్స్, దీని పరిధిలోకి రావన్న మాటలను బిజెపి నాయకులు చెబుతున్నారని గుర్తు చేశారు.



# ఉచిత గుండెమార్పిడి శస్త్రచికిత్సలు అమోఘం

## పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో కేంద్రమంత్రి గడ్కరీ

**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని పద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిరుపేద పిల్లలకు ఉచితంగా గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయడం అభినందనీయమని కేంద్రరోడ్లురవాణారహదారుల మంత్రి నితిన్‌గడ్కరీ చెప్పారు. ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ వైద్యసేవలను భగవంతుని సేవగా అభివర్ణించారు. ఇంతటి బృహత్తర కార్యక్రమం చేస్తున్న టిటిడి యాజమాన్యానికి, ఆస్పత్రి వైద్యబృందానికి కేంద్రమంత్రి అభినందనలు తెలియజేశారు. గుండె, ఊపిరితిత్తులు తదితర అవయవమార్పిడి శస్త్రచికిత్సలు చెన్నై, హైదరాబాద్, బెంగుళూరు వంటి పెద్దనగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయని, ఇప్పుడు తిరుపతి పద్మావతి హృదయాలయంలో అందుబాటులోకి తీసుకురావడం శుభపరిణామమన్నారు. ఈ ఆస్పత్రిలో ఇప్పటి వరకు దాదాపు 1,600వరకు గుండె సంబంధిత శస్త్రచికిత్సలు ఉచితంగా చేశారని, దేశవ్యాప్తంగా అవయవమార్పిడికి సంబంధించిన వైద్యుల కొరత ఉందని, మరింతమందికి శిక్షణ అవసరమని అన్నారు. పేదలకు ఉచితంగా గుండె శస్త్రచికిత్సలతోబాటు గుండె మార్పిడి శస్త్రచికిత్సలు చేయడం అభినందనీయమని కేంద్రమంత్రి అన్నారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానంతరం గురువారం ఉదయం కేంద్రమంత్రి నితిన్‌గడ్కరీ తిరుపతిలోని టిటిడి పద్మావతి హృదయాలయంను టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డితో కలసి సందర్శించారు. ఇక్కడ ఆస్పత్రి డైరెక్టర్ డాక్టర్ శ్రీనాథరెడ్డి, ఆర్ఎంఒ డాక్టర్ భరత్ ఆస్పత్రిలోని ఐసియు,ఔట్‌పేషెంట్ విభాగం, ఆపరేషన్ థియేటర్లు, వార్డులను కేంద్రమంత్రికి వివరించారు. వీటిని ఆయన పరిశీలించి నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు.

# జాబ్ ఓరియంటెడ్ కోర్సులపై ఎఎన్‌యు దృష్టి

## కొత్తగా 15కోర్సులు ఏర్పాటు

### విసి ప్రొఫెసర్ రాజశేఖర్ వెల్లడి

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,జులై13, ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా వర్సిటీలో జాబ్ ఓరియండెట్ కోర్సులను తీసుకొచ్చినట్లు విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ తెలిపారు. ఇప్పటి వరకు సాంప్రదాయ కోర్సులతో పాటు పలు సెల్ఫ్‌ఫైనాన్స్ కోర్సులను, ఉద్యోగ, ఉపాధి కోర్సులను నిర్వహిస్తున్న వర్సిటీ ఈ విద్యా సంవత్సరం నుంచి నూతన కరికులంతో కొత్త కోర్సులపై దృష్టిసారించినట్లు వివరించారు. వీటిల్లో పోస్ట్ గ్రాడ్యుయేషన్, అండర్ గ్రాడ్యుయేషన్, డిప్లమో, సర్టిఫికెట్ కోర్సులున్నాయి. విద్యార్థుల సౌకర్యార్థం రెండేళ్ళు, ఏడాది, ఆరు నెలలు, మూడేళ్ల కాలానికి అనుగుణంగా కోర్సులు ఏర్పాటు చేసినట్లు వివరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన కోర్సులు ఇలా ఉన్నాయి. ఎంయస్సీ కంప్యూటేషనల్ డేటా సైన్స్, ఎంఎస్సీ ఫారెస్ట్రీ, ఎంయస్సీ సాలిడ్ వేస్ట్‌మేనేజ్‌మెంట్ అండ్ పొల్యూషన్ కంట్రోల్, ఎంఎ అప్లయిడ్ లింగ్విస్టిక్స్ అండ్ ట్రాన్స్‌లేషన్ స్టడీస్, ఎంఏలో మాస్టర్ ఆఫ్ ఫెర్ఫామింగ్ ఆర్ట్స్, ఎంఏ మ్యూజిక్, ఎంఏ డాన్స్, ఎం.టెక్ ఇరిగేషన్ అండ్ వాటర్ రీసోర్సెస్ ఇంజనీరింగ్, ఎంబిఏ మీడియా మేనేజ్‌మెంట్, ఎంబిఏ టెక్నాలజీ మేనేజ్‌మెంట్, బి.ఏలో మ్యూజిక్, బి.ఏ డాన్స్, బి.ప్లాన్, బి.డిజైన్‌లు ఉన్నాయి. వాటితో పాటు డిప్లమోలో ఫిల్మ్ మేకింగ్, ఫోటోగ్రఫీ, ఫిల్మ్ డైరెక్షన్, నటన కోర్సులున్నాయి. అలాగే సర్టిఫికెట్ కోర్సుల్లో స్టోరీ అండ్ స్క్రిప్ట్ రైటింగ్, సినిమాటోగ్రఫీ, షార్ట్‌ఫిల్మ్ ప్రొడక్షన్ అండ్ డాక్యుమెంటరీ కోర్సులను అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా కోర్సులలో ప్రవేశాలకు, 10వ తరగతి, ఇంటర్ మీడియేట్, డిగ్రీ అర్హతలుగా నిర్ణయించినట్లు విసి తెలిపారు.

## ఉభయజిల్లాల్లో రహదారుల అభివృద్ధికి సహకరించండి

### కేంద్రమంత్రి గడ్కరీకి మంత్రి పెద్దిరెడ్డి వినతి



**తిరుమల,జులై 13ప్రభాతవార్తప్రతినిధి:** పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో రహదారుల అభివృద్ధిచేపట్టాలని, జాతీయ రహదారుల అనుసంధానంపై తగిన సహకారం అందించాలని రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. తిరుమలలో ఉన్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని గురువారం ఉదయం మంత్రి పెద్దిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో పారిశ్రామికంగా ఉన్న ప్రాధాన్యత, రహదారుల నిర్మాణం తదితర అంశాలపై వివరించారు. ఈ విషయ ంపై కేంద్రమంత్రి గడ్కరీ సానుకూలంగా స్పందించారు.

# మనిషి తలరాతను మార్చడం చదువుకే సాధ్యం



గురువారం మదనపల్లెలో అమ్మఒడి పంపిణీ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపి మిథున్ రెడ్డి

## పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

### అమ్మఒడి చెక్కు పంపిణీలో ఎంపి మిథున్‌రెడ్డి

**మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :** మనిషి తలరాతను మార్చడం చదువుకే సాధ్యమని, పేద విద్యార్థుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాజంపేట ఎంపి, లోకసభ పక్షనేత పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని టిప్పుసుల్తాన్ మైదానం నందు మదనపల్లెకు సంబంధించి అమ్మఒడి మెగా చెక్కు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎంపి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్ రెడ్డి విద్యాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తున్నారన్నారు. నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రైవేటు పాఠశా లలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చడం జరిగిందన్నారు. పేద పిల్లలు బాగా చదవాలన్న మంచి ఆశయంతో అమ్మఒడి పథకాన్ని శ్రీకారం చుట్టి ఏటా రూ.15వేలు తల్లులు ఖాతాల్లో జమ చేస్తున్నారన్నారు. విద్యార్థులు బాగా చదివి డాక్టర్లు, ఇంజనీర్లు కావాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకోసం ఇంగ్లీష్‌మీడియం తీసుకొచ్చారన్నారు. విద్యాదీవెన, వసతిదీవెన, విద్యాకానుకల్లో యూనిఫామ్, పుస్తకాలను ప్రభుత్వం ఉచితంగా ఇస్తోందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం విద్యకు ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదన్నారు. వాలెంటరీ వ్యవస్థ దేశానికే ఆదర్శమన్నారు.

చివరి అమ్మఒడి కార్యక్రమం ఇదేనన్నారు. జగనన్న సురక్షతో ఇంటి వద్దకే ప్రభుత్వ పథకాలు అందుతున్నాయన్నారు. ఎమ్మెల్యే నవాజ్‌బాషా మాట్లాడుతూ పేద విద్యార్థుల సంక్షేమంకోసం ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. విద్యార్థులు బాగా చదివి, ఇంజనీర్లు, డాక్టర్లు కావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. గత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 14ఏళ్లల్లో చేయని అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్.జగన్ నాలుగేళ్లల్లో చేసి చూపించారన్నారు. జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని అమ్మఒడి కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రతి ఒక్కరికి ఉచితంగా నాణ్యమైన విద్యను అందజేయాలన్నదే ముఖ్యమంత్రి లక్ష్యం అన్నారు. అనంతరం ఎంపి, ఎమ్మెల్యే, కలెక్టర్ల చేతుల మీదుగా మెగా చెక్కును అందజేశారు. తొలుత కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపచేశాయి.

## శ్రీకాళహస్తిలోనే తేల్చుకుంటా! పవన్ కల్యాణ్

**శ్రీకాళహస్తి,జులై 13 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తిలో శాంతి యుతంగా ప్రజాస్వామ్య బద్ధంగా ధర్నా చేయటానికి ప్రయత్నించిన తమ పార్టీ కార్యకర్తలపై పోలీసుల తీరును నిశితంగా పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్‌ఖండించారు.పోలీసుల కథేంటో శ్రీకాళహస్తిలోనే తేల్చుకుంటానని ఛాలెంజ్ విసిరారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికార పార్టీ ఆగడాలను నిశితంగా విమర్శిస్తున్న జనసేన పార్టీకి చెందిన కోట వినూత, ఆమె భర్త చంద్రబాబులపై పోలీసులు దృష్టి పెట్టారు. ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామానికి ఓ ఫ్యాక్టరీ దారికి అడ్డంగా రోడ్డు నిర్మించినందుకు స్పందించిన జనసేన పార్టీ నాయకులను అక్రమంగా అరెస్టు చేయటమే కాకుండా వారిపై అక్రమ కేసులు బనాయించారనే ఆరోపణ ఉంది. చంద్రబాబును విజయవాడలో అరెస్టు చేసి ఏర్పేడు పోలీసులకు అప్పగించారు. బుధవారం రాష్ట్రంలో ప్రభుత్వం వాలంటీర్లముసుగులో పార్టీపై సాగిస్తున్న దాడికి నిరసనగా రావణాసురుని రూపంలో జగన్ బొమ్మను దగ్ధం చేయటానికి ప్రయత్నించిన జనసేన నాయకులను హౌస్ అరెస్టుచేయగా కార్య కర్తలపై సిఐ అంజూ యాదవ్ రుచుకు పడ్డారు. అక్కడ కొట్టే సాయి అనే కార్యకర్తను చెంపలు వాయించారు.

Ref.D/176//2023, dated 12-07-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారమ్ నెం. VI (A)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన పశ్చిమగోదావరి జిల్లా వేలేరుపాడు మండలం, సిద్దారం గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.5 ఆఫ్ పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం భూమి కావలయునని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించి నందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలనుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంబందించిన యావన్మందికి యెరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టుకు సంబంధించిన పర్యావరణ ప్రభావ మధింపు క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జె 12011/74/2005-A1, తేది.25.10.2005 ప్రకారం జారీచేయబడినది.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్ట్ ఆఫీసర్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, K.R. పురం పశ్చిమగోదావరిజిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస పునరుపాధి కల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకుని నియమించుచూ ప్రభుత్వ(భూసేకరణ), డిపార్టుమెంటు తేది. 18.06.2016 నందు ప్రకటించబడును. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించెదరు. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, యూనిట్-2, ఏలూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుములముగా అధికారం ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన, కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబధించిన వ్యక్తి/ వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకోవచ్చును.

షెడ్యూల్

గ్రామం : సిద్దారం మండలం : వేలేరుపాడు

| వరుస సంఖ్య | రి.సర్వే.నెం. | రైతు పేరు, తండ్రి/ భర్త పేరు | భూమి తరగతి | విస్తీర్ణం (Sq.ft) | డోర్ నెం. | అందుగల కట్టడము | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | కుంజ ముత్యాలు తండ్రి లింగయ్య | పుంజ | — | 6-9 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో | జామ-1 |
| 2 | గ్రామ కంఠం | కుంజ లింగయ్య తండ్రి ముత్యాలు | పుంజ | — | 6-4 | పెంకుటిల్లు, వెదురు గోడలు తో | అరటి-1, తాటి -1, జామ-1, మామిడి -4, చింత -1, బొప్పాయి -2, జమాయిల్ -1 |
| 3 | గ్రామ కంఠం | కుంజ గంగులు తండ్రి ముత్యాలు | పుంజ | — | 6-1 | పెంకుటిల్లు, వెదురు గోడలు, సిసి ఫ్లోరింగ్, కోళ్ళపాక | చింత -1, కొబ్బరి -1, అరటి -3, మునగ -1 |
| 4 | గ్రామ కంఠం | ఆసి రాములమ్మభర్త వెంకయ్య | పుంజ | — | 2-35 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో | మామిడి -1 |
| 5 | గ్రామ కంఠం | వంజం ముత్యాలు తండ్రి ముకయ్య | పుంజ | — | 6-4 | తాటాకు ఇల్లు, వెదురు గోడలతో, సి సి ఫ్లోరింగ్, వంట పాక | నిమ్మ-1, కొబ్బరి -2, అరటి -5, మామిడి -1, చింత -1 |
| 6 | గ్రామ కంఠం | కొవాసి కనకమ్మభర్త ముత్యాలు | పుంజ | — | 6-57 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో | — |
| 7 | గ్రామ కంఠం | మడివి మల్లమ్మభర్త సింగరాజు | పుంజ | — | 6-18 | ఐరన్ షీట్ షెడ్ సిమెంట్ వాల్ తో, సి సి ఫ్లోరింగ్ | తాటి -3, సీతాఫలం -1 |
| 8 | గ్రామ కంఠం | కబ్బి మంగమ్మభర్త భీముడు | పుంజ | — | 6-8 | తాటాకు ఇల్లు , వెదురు మట్టి గోడలుతో | సీతాఫలం -4, చింత -1 |
| 9 | గ్రామ కంఠం | కబ్బి ఎర్రయ్యతండ్రి భీముడు | పుంజ | — | 6-6 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో | నిమ్మ-1, జామ -1, అరటి -2 |
| 10 | గ్రామ కంఠం | కబ్బి సహదేవ్ తండ్రి భీముడు | పుంజ | — | 6-15 | తాటాకు ఇల్లు తడికల గోడతో, సి సి ఫ్లోరింగ్ | నిమ్మ-1, సీతాఫలం |
| 11 | గ్రామ కంఠం | పల్లెల మల్లమ్మభర్త శిరమయ్య | పుంజ | — | 6-12 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో | జీడి మామిడి -1, చింత -3 |
| 12 | గ్రామ కంఠం | జి.పి.యస్.స్కూల్ | పుంజ | — | 6-59 | ఆర్ సి సి స్లాబ్, టాయిలెట్స్ | — |
| 13 | గ్రామ కంఠం | వంజం రామయ్య తండ్రి ముకయ్య | పుంజ | — | 6-14 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో, వంట పాక, కోళ్ళపాక, మేకల పాక | చింత -3, తాటి -6, అరటి -3 |
| 14 | గ్రామ కంఠం | వంజం శ్రీను తండ్రి రామయ్య | పుంజ | — | 6-14 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో | — |
| 15 | గ్రామ కంఠం | వంజం కుమారి G/o ముకయ్య | పుంజ | — | 2-33 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో | — |
| 16 | గ్రామ కంఠం | కనుముల రంగమ్మ భర్త రాజులు | పుంజ | — | 6-16 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో | తాటి -3, మలబ్బి -1 |
| 17 | గ్రామ కంఠం | మడకం లక్ష్మణ రావు తండ్రి కనకయ్య | పుంజ | — | 6-55 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలతో | — |
| 18 | గ్రామ కంఠం | పాడియం లక్ష్మయ్య తండ్రి పోచయ్య | పుంజ | — | 6-13 | ఐరన్ షీట్ షెడ్, సిమెంట్ గోడలతో, సి సి ఫ్లోరింగ్, వంట పాక, మేకల పాక | జామ -1, సీతాఫలం -1 తాటి -5 |

సం/- ఎస్.సరళా వందనం, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (LA)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

Ref.D/174//2023, dated 12-07-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారమ్ నెం. VI (A)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, టేకుపల్లి గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.5 ఆఫ్ పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం భూమి కావలయునని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించి నందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలనుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి యెరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, కు సంబంధించిన పర్యావరణ ప్రభావ మధింపు క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జె 12011/74/2005-A1, తేది.25.10.2005 ప్రకారం జారీచేయబడినది.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్ట్ ఆఫీసర్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, K.R. పురం పశ్చిమగోదావరిజిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస పునరుపాధి కల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకుని నియమించుచూ ప్రభుత్వ(భూసేకరణ), డిపార్టుమెంటు తేది. 18.06.2016 నందు ప్రకటించబడును. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించెదరు. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, యూనిట్-2, ఏలూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుములముగా అధికారం ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన, కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకోవచ్చును.

షెడ్యూల్

గ్రామం : టేకుపల్లి మండలం : వేలేరుపాడు

| వరుస సం | రి.సర్వే. నెం. | రైతు పేరు, తండ్రి/భర్త పేరు | భూమి తరగతి | విస్తీర్ణం (Sq.ft) | డోర్ నెం. | అందుగల కట్టడము | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | కొండాక సూర్య ప్రకాష్ రావు తండ్రి వీర భద్రం | పుంజ | --- | 9-30 | ఏసి షీట్ షెడ్ విత్ వాల్స్, సిసి ఫ్లోరింగ్, మేకల పాక | బొప్పాయి -1 |
| 2 | గ్రామ కంఠం | పిట్ల మంగి రెడ్డి తండ్రి కొండ రెడ్డి | పుంజ | --- | 9-27 | ఇరాన్ షీట్ షెడ్, మేకల పాక | --- |
| 3 | గ్రామ కంఠం | పిట్ల చుక్కా రెడ్డి తండ్రి కొండ రెడ్డి | పుంజ | --- | 9-38 | ఏసి షీట్ షెడ్, పశువుల పాక | జామ-1, నారింజ -1, జీలుగు -1, తాడి -5 |
| 4 | గ్రామ కంఠం | పిట్ల వెంకట రెడ్డి తండ్రి కన్నం రెడ్డి | పుంజ | --- | 9-50 | తాటాకు ఇల్లు ,మేకల పాక | కొబ్బరి -1, తాడి -3 |
| 5 | గ్రామ కంఠం | పిట్ల మునమ్మ భర్త లచ్చి రెడ్డి | పుంజ | --- | 3-93 | తాటాకు ఇల్లు , మేకల పాక | నిమ్మ-1, తాడి -1, బొప్పాయి -1 |
| 6 | గ్రామ కంఠం | పిట్ల రామిరెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | --- | 3-29 | తాటాకు ఇల్లు , మేకల పాక | బొప్పాయి |
| 7 | గ్రామ కంఠం | వెన్నెల కన్నా రెడ్డి తండ్రి దేవి రెడ్డి | పుంజ | --- | 9-56 | తాటాకు ఇల్లు | --- |
| 8 | గ్రామ కంఠం | సోకేల మంగిరెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | --- | 9-49 | తాటాకు ఇల్లు , వంట పాక , మేకల పాక | జామ-1 |
| 9 | గ్రామ కంఠం | చెదల శ్రీరామ్ రెడ్డి తండ్రి పెంట రెడ్డి | పుంజ | --- | 9-47 | తాటాకు ఇల్లు , మేకల పాక | తాడి -1 |
| 10 | గ్రామ కంఠం | సోకుల లచ్చి రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | --- | 9-52 | తాటాకు ఇల్లు , మేకల పాక | --- |
| 11 | గ్రామ కంఠం | సోకుల కొండా రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | --- | 9-54 | తాటాకు ఇల్లు | --- |
| 12 | గ్రామ కంఠం | పిట్ల చిన గంగి రెడ్డి తండ్రి కన్నం రెడ్డి | పుంజ | --- | 9-37 | తాటాకు ఇల్లు , వంట పాక , మేకల పాక | --- |
| 13 | గ్రామ కంఠం | గురుమెట్ల శ్యామల భార్య పోతి రెడ్డి | పుంజ | --- | 9-24 | తాటాకు ఇల్లు | నిమ్మ -1 |
| 14 | గ్రామ కంఠం | గురుమెట్ల శ్రీరామ కృష్ణ రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | --- | 9-23 | తాటాకు ఇల్లు | అరటి -6 |
| 15 | గ్రామ కంఠం | గిరిమెట్ల బుచ్చి రెడ్డి తండ్రి పండే రెడ్డి | పుంజ | --- | 9-21 | తాటాకు ఇల్లు | కుంకుడు -1 |
| 16 | గ్రామ కంఠం | వెట్ల రాజారెడ్డి తండ్రి దేవి రెడ్డి | పుంజ | --- | 9-33 | తాటాకు ఇల్లు | చింత -1 |
| 17 | గ్రామ కంఠం | చెదల్ల వెంకమ్మ భర్త శ్రీరామ్ రెడ్డి | పుంజ | --- | 9-32 | తాటాకు ఇల్లు | --- |
| 18 | గ్రామ కంఠం | వెట్ల శ్రీనివాసరెడ్డి తండ్రి రాజా రెడ్డి | పుంజ | --- | 9-18 | తాటాకు ఇల్లు | --- |
| 19 | గ్రామ కంఠం | తెలిపేటి శరభ రెడ్డి తండ్రి తాతా రావు రెడ్డి | పుంజ | --- | 9-36 | తాటాకు ఇల్లు మేకల పాక | జీలుగు చెట్లు -3 |
| 20 | గ్రామ కంఠం | గురుగుంట్ల గంగిరెడ్డి తండ్రి పండే రెడ్డి | పుంజ | --- | 9-22 | తాటాకు ఇల్లు పై కప్పు, తడికల గోడలు , మేకల పాక | --- |
| 21 | గ్రామ కంఠం | మూర్ల శ్రీ రామ్ రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి | పుంజ | --- | 9-44 | తాటాకు ఇల్లు, తాటాకు వంట పాక , వెదురు తడికల గోడలు , మేకల పాక | --- |
| 22 | గ్రామ కంఠం | గురుగుంట్ల నడిపిచిన్న రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | --- | 9-51 | తాటాకు ఇల్లు మేకల పాక | కుంకుడు -1, నిమ్మ-1 |
| 23 | గ్రామ కంఠం | కేచల సుబ్బలక్ష్మి భర్త మాధవ రెడ్డి | పుంజ | --- | 9-51 | ఏసి షీట్ షెడ్ , వంట పాక , వెదురు గోడలు | --- |
| 24 | గ్రామ కంఠం | అందాల బుల్లి రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి | పుంజ | --- | 9-12 | తాటాకు ఇల్లు , వంట పాక పశువుల పాక | జీలుగు -2 |
| 25 | గ్రామ కంఠం | కోశల నరోజినీ రెడ్డి భర్త విశ్వనాథ రెడ్డి | పుంజ | --- | 9-15 | తాటాకు ఇల్లు | --- |
| 26 | గ్రామ కంఠం | గురుగుంట్ల ముత్యాలమ్మ భర్త మంగి రెడ్డి | పుంజ | --- | 9-16 | తాటాకు ఇల్లు | --- |
| 27 | గ్రామ కంఠం | పిట్ల వెంకటేశ్వర రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | --- | 9-57 | ఏసి షీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్ , సిమెంట్ గోడలు | నేరేడు -2 |
| 28 | గ్రామ కంఠం | మూర్ల ఇంద్ర రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి | పుంజ | --- | 9-20 | ఏసి షీట్ షెడ్ , సిసి ఫ్లోరింగ్ , సిమెంట్ గోడలు , మేకల పాక | --- |
| 29 | గ్రామ కంఠం | గురుగుట్ల చెల్లమ్మ భర్త లచ్చి రెడ్డి | పుంజ | --- | 9-28 | తాటాకు ఇల్లు, తడికల గోడ | --- |
| 30 | గ్రామ కంఠం | గురుగుంట్ల సూరెప్ప రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | --- | 9-48 | తాటాకు ఇల్లు , తడికల గోడ | --- |
| 31 | గ్రామ కంఠం | తెలిపేటి వెంకమ్మ భర్త తాతా రావు రెడ్డి | పుంజ | --- | 9-17 | తాటాకు ఇల్లు , తడికల గోడ | --- |
| 32 | గ్రామ కంఠం | మూర్ల రామ్మూర్తి రెడ్డి తండ్రి లింగ రెడ్డి | పుంజ | --- | 9-14 | ఏసి షీట్ , వంట పాక , పశువుల పాక | చింత-1, మామిడి-2 |
| 33 | గ్రామ కంఠం | గురుగుంట్ల బజరమ్మ భర్త చిన్నం రెడ్డి | పుంజ | --- | 9-5 | తాటాకు ఇల్లు | --- |
| 34 | గ్రామ కంఠం | వెట్ల బుచ్చమ్మ భర్త చట్ల రెడ్డి | పుంజ | --- | 9-25 | తాటాకు ఇల్లు , తడికల గోడలు , పశువుల పాక | --- |
| 35 | గ్రామ కంఠం | వెట్ల చిన్నా రెడ్డి తండ్రి చట్ల రెడ్డి | పుంజ | --- | 9-26 | తాటాకు ఇల్లు ,వంట పాక, తడికల ఇల్లు , మేకల పాక | కొబ్బరి -1 |
| 36 | గ్రామ కంఠం | వెట్ల పోతి రెడ్డి తండ్రి ముత్యాల రెడ్డి | పుంజ | --- | 9\10 | తాటాకు ఇల్లు , తడికల గోడలు | --- |
| 37 | గ్రామ కంఠం | వెట్ల వెంకన్న బాబు రెడ్డి తండ్రి పర్కి రెడ్డి | పుంజ | --- | 9-10 | తాటాకు ఇల్లు ,వంట పాక , తడికల గోడలు , పశువుల పాక | --- |
| 38 | గ్రామ కంఠం | మూర్ల లచ్చి రెడ్డి తండ్రి ముక్క రెడ్డి | పుంజ | --- | 9-11 | తాటాకు ఇల్లు , తడికల గోడలు , పశువుల పాక | --- |
| 39 | గ్రామ కంఠం | వెట్ల శ్రీనివాస రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | --- | 9-1 | ఇరాన్ షీట్ , మేకల పాక , షాప్ | --- |
| 40 | గ్రామ కంఠం | గురుగుంట్ల యర్రమ రెడ్డి తండ్రి చిన్నం రెడ్డి | పుంజ | --- | 9-3 | తాటాకు ఇల్లు , వంట పాక , తడికల గోడ , పశువుల పాక | --- |
| 41 | గ్రామ కంఠం | మూర్ల మంగిరెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | --- | 9-46 | తాటాకు ఇల్లు, తడికల గోడలు | --- |
| 42 | గ్రామ కంఠం | పిట్ల సీతమ్మ భర్త పండే రెడ్డి | పుంజ | --- | 9-13 | తాటాకు ఇల్లు , వెదురు మెట్ గోడలు ,వంట పాక , పశువుల పాక | నిమ్మ-1 |
| 43 | గ్రామ కంఠం | పిట్ల కన్నం రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | --- | 5-49 | తాటాకు ఇల్లు, వంట పాక , పశువుల పాక | --- |
| 44 | గ్రామ కంఠం | పిట్ల పెద్ద వీరమ్మ భర్త గంగి రెడ్డి | పుంజ | --- | 9-8 | తాటాకు ఇల్లు, తడికల గోడలు | జీలుగు -2 |
| 45 | గ్రామ కంఠం | అందాల వెంకట రెడ్డి తండ్రి పెంట రెడ్డి | పుంజ | --- | 9-40 | తాటాకు ఇల్లు, తడికల గోడలు | --- |
| 46 | గ్రామ కంఠం | పిట్ల సీతారామి రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | --- | 9-34 | తాటాకు ఇల్లు, వంట పాక , తడికల గోడలు | కొబ్బరి చెట్లు-1, మామిడి-1, జామ-1, నిమ్మ-1 |
| 47 | గ్రామ కంఠం | పిట్ల రమేష్ రెడ్డి తండ్రి గంగి రెడ్డి | పుంజ | --- | 9-7 | తాటాకు ఇల్లు, మేకల పాక | --- |
| 48 | గ్రామ కంఠం | వెట్ల కనక రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | --- | 9-42 | తాటాకు ఇల్లు , తడికల గోడలు , వంట పాక , పశువుల పాక | --- |
| 49 | గ్రామ కంఠం | మూర్ల అక్కమ్మ భర్త రాంబాబు రెడ్డి | పుంజ | --- | 6-45 | తాటాకు ఇల్లు , వెదురు మెట్ గోడలు ,వంట పాక | --- |
| 50 | గ్రామ కంఠం | తెలెపాటి సూర్య చంద్ర రెడ్డి తండ్రి తాతా రావు రెడ్డి | పుంజ | --- | 9-31 | తాటాకు ఇల్లు ,వంట పాక , తడికల గోడలు | కొబ్బరి-1 |
| 51 | గ్రామ కంఠం | మూర్ల చిన్న వెంకట రెడ్డి తండ్రి పోతూ రెడ్డి | పుంజ | --- | 9-41 | తాటాకు ఇల్లు , పశువుల పాక , పశువుల పాక , తడికల గోడలు | కుంకుడు చెట్టు -1, నిమ్మ-1 |

సం/- ఎస్.సరళా వందనం, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (LA)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

వార్త

మతం మానవుని కోసమే కానీ,
మానవుడు మతం కోసం కాదు.

-అంబేద్కర్

# విస్తరిస్తున్న పేదరికం!


ధనిక, పేదల మధ్య వ్యత్యాసం తగ్గించి సమసమాజాన్ని నిర్మించడమే ధ్యేయంగా పనిచేస్తున్నామని అందుకోసం పేదల అభ్యున్నతికి గత ఏడున్నర దశాబ్దాలుగా లక్షలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నట్లు పాలకులు పదేపదే చెప్పుకుంటున్నా ధనికులు మరింత లక్ష్మీపుత్రులుగా ఎదిగిపోతున్నారు. పేదలు మరింత పేదలుగా దిగజారిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతున్నా భారతదేశంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉందని చెప్పొచ్చు. మొత్తం సంపదలో దాదాపు యాభై ఎనిమిది శాతంపైగా వేళ్లమీద లెక్కపెట్టగలిగిన పిడికెడు మంది గుప్పిట్లో చిక్కుకుపోయిందనే విస్తుపోయే విషయాలు అనేక అధ్యయనాల్లో వెల్లడవుతున్నాయి. పేదల ఆదాయం సంగతి అటుంచి కనీసం మూడుపూటల తిండికి నోచుకోలేని వారు కోట్ల సంఖ్యలో ఉన్నారు. పేదరిక నిర్మూలనకు పథకాలతో సాధించామని చెప్పుకుంటున్న ప్రగతి కరోనాతో పాతాళలోకానికి పడిపోయిందనే చెప్పొచ్చు. కొవిడ్ కారణంగా కోట్లాది మంది భారతీయులు పేదరికంలోకి జారిపోయారని అమెరికాకు చెందిన ఒక పరిశోధనా కేంద్రం విస్పష్టంగా ప్రకటించింది. ధనికులు, పేదల మధ్య ఆదాయవ్యత్యాసాలు కొవిడ్ కారణంగా మరింతగా పెరిగాయని ఆక్స్‌ఫామ్ నివేదిక స్పష్టం చేస్తున్నది. లాక్‌డౌన్ అమలులోకి వచ్చిన తర్వాత దాదాపు పదిహేను కోట్ల మందికిపైగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు పోగొట్టుకున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలతోపాటు అసంఘటితరంగాల్లో పనిచేస్తున్నవారు ఒక్కసారిగా పేదరికంలోకి జారిపోయారు. నిరుద్యోగం అప్పటికే తాండవిస్తున్నా కరోనా తర్వాత మరింతగా పెరిగిపోయింది. కరోనాతో దేశంలో పెరిగిన పేదరికంపై అధ్యయనం చేసి అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవడానికి నిర్మాణాత్మకమైన ప్రయత్నం జరగలేదనే చెప్పొచ్చు. ప్రపంచవ్యాప్తంగా కూడా పేదరికం పెరిగినట్లు ఐక్యరాజ్యసమితి గణాంకాలు చెబుతున్నాయి. కరోనా తీవ్రంగా ఉన్న 2021లో ప్రపంచవ్యాప్తంగా ఏడు కోట్ల డెబ్భైలక్షల మంది తీవ్రమైన పేదరికంలోకి జారిపోయారని ఐక్యరాజ్యసమితి నివేదిక విశ్లేషించింది. ఆకలితో అలమటించే పరిస్థితులను రూపుమాపాలనే లక్ష్యాన్ని అందుకోవడం ఇప్పట్లో సాధ్యం కాకపోవచ్చని కూడా ఆ నివేదికలో ఐక్యరాజ్యసమితి అభిప్రాయపడింది. 2030 నాటికి ఆకలిసమస్యను అధిగమించాలని ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యం నెరవేరడానికి మరో ఏడేళ్లుమాత్రమే మిగిలి ఉన్నా ఆకలితో అలమటించేవారి సంఖ్య యేడాది యేడాదికి పెరుగుతుండడంతో లక్ష్యానికిచేరువయ్యే అవకాశాలు కన్పించడం లేదు. వాస్తవంగా పేదరికం ఆకలి సమస్యను ప్రపంచంనుంచి తరిమివేయాలని 2015లో ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాన్ని (ఎస్‌డిజీ) నిర్దేశించుకున్నది. కానీ అప్పటికంటే ప్రస్తుతం అదనంగా పద్దెనిమిది కోట్లమంది పెరిగారు. దీనికితోడు ప్రపంచంలో ప్రతిముగ్గురిలో ఒకరు అంటే దాదాపు రెండు వందల ముప్పైఒకకోట్ల మంది ఒక మోస్తరు నుండి తీవ్రమైన ఆహారభద్రత సమస్యను ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యకరమైన ఆహారాన్ని భరించేస్థితిలో లేనివారి సంఖ్య కూడా రోజురోజుకీ పెరిగిపోతున్నదని ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలోనే ఫుడ్అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ విడుదల చేసిన నివేదికలో స్పష్టంచేసింది. ఈపరిస్థితి ఇలాగే కొనసాగితే 2030 నాటికి ప్రపంచజనాభాలో ఎనిమిది శాతం మంది పౌష్టికాహారలోపానికి గురవుతారని అంటే 2015లో ఉన్న స్థాయికే మళ్లీ చేరుకుంటామని నివేదికలో హెచ్చరించారు. ఇండోనేషియా, చైనా, లావోస్, బంగ్లాదేశ్ తదితరదేశాల్లోని పదిశాతం ధనికుల సంపద గతరెండు దశాబ్దాల్లో పదిహేను శాతంపెరిగింది. అదే సమయంలో దేశంలో ఆర్థికంగా అట్టడుగున ఉన్న పదిశాతం ప్రజలసంపాదన దాదాపు పదిహేడు శాతానికి మించి పడిపోయింది. కూలీల చెల్లింపుల విషయంలో ఆసియాదేశాల్లో మహిళలపై వివక్షతీవ్రంగానే ఉంది. ఒకే పనిచేస్తున్నా పురుషులకు ఇచ్చే కూలీలు మహిళలకు ఇవ్వడంలేదు. వేతనాల చెల్లింపుల్లో ఈ వివక్ష భారత్‌లోనే ఎక్కువగాఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారతదేశానికి సంబంధించి పేదరికంపై ఏనాటి నుంచో పోరాటం చేస్తున్నారు. లక్షలాదికోట్ల రూపాయల ప్రజాధనంతో వివిధరకాల పథకాలు రూపొందించి అమలు చేస్తున్నారు. కానీ వాటి ఫలితాలు ఆశించిన స్థాయిలో కన్పించడం లేదు. స్వల్పవృద్ధి తప్పిస్తే పేదరికాన్ని నిర్మూలించలేకపోతున్నారు. పేదకుటుంబాలకు ఆకలిబాధ లేకుండా చేయాలనే లక్ష్యంతో ఎన్నోసబ్సిడీ పథకాలను ప్రభుత్వం నిర్వహిస్తున్నది. ప్రజాపంపిణీ వ్యవస్థ అందులో అతిపెద్దది. దేశంలో సగానికిపైగా ప్రజలు ఈ పథకం కిందలబ్ధిపొందుతున్నారు. ఈ లబ్ధిపొందే వారిసంఖ్య అంతకంతకు పెరుగుతుండడం పేదలసంఖ్య పెరుగుతుందనే సంకేతాలు ఇస్తున్నది. మరొకపక్క గ్రామీ ణాభివృద్ధి సంస్థ చెబుతున్న లెక్కలకు ప్రజాపంపిణీవ్యవస్థ లెక్కలకు పొంతనఉండడం లేదు. ఆ లెక్కల ప్రకారం పేదల సంఖ్య తగ్గిపోతుంటే ప్రజాపంపిణీ సంస్థ లెక్కల్లో పేదరికం ఊహించని రీతిలో పెరిగిపోతున్నది. ఎన్నిపథకాలు రూపొందించినా, మరెన్ని నిధులు వెచ్చించినా పేదరికంపై పోరాటం ఆశించిన ఫలితాలు ఇవ్వకపో వడానికి మూలాలపై అన్వేషణ జరగాలి. దానంతట అదే తగ్గిపోతుందనుకుంటే భ్రమ. ఆఫ్రికా దేశాల్లోనూ ప్రభుత్వాలు కీలకమైన పాత్ర పోషిస్తూనే పేదరికాన్ని నిర్మూ లించడం సాధ్యపడుతుందనే విషయాన్ని టాంజేనియా అనుభవం చెబుతున్నది. ప్రభుత్వ విధానాలు అందుకు అనుగుణంగా ఉండాలి. ఆర్థికాభివృద్ధితోపాటు సంపద, పంపిణీ, వ్యవసాయరంగంలో సంస్కరణలు, వైద్య, విద్య తదితర అంశాలపై కేంద్రీకరించాలి.

రామా అంటూ హిందువులు, అల్లా అంటూ ముస్లింలు మరణిస్తారు. ఆ ఇద్దరి మధ్య తేడా చూడనివాడే ధన్యజీవి.



కబీర్

మతాలన్నీ చేరి మతిచెడి కలహిస్తే, ప్రేమ అనేమాట పారిపోతుంది. ప్రేమలేని మతం పిచ్చిగా మారుతుంది.



విశ్వయోగి విశ్వంజీ

## ప్రజావాక్కు



### కఠిన చర్యలు తీసుకోవాలి

రాష్ట్రంలో ఓటర్ల నమోదులోనూ, తొలగించడంలోనూ అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయి. చాలావరకు బూత్ లెవెల్ అధికారులు లాలూచీతో అధికార పార్టీ తొత్తులుగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య ప్రక్రియను అపహాస్యం చేస్తున్నారు. వృద్ధులు, నిరక్షరాస్యులు వారి ఓట్లు ఉన్నాయా లేదా చూసుకోలేరు. ఎన్నికల సంఘం క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని ఓటరుజాబితాల ప్రక్రియనురాష్ట్ర ప్రభుత్వ అధికారుల నుంచి తొలగించాలి. తప్పులు జరిగిన చోట ఆయా అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో తిరుపతిలోజరిగిన అవకతవకలు అలసత్వంతో చేసినవి కావు. జిల్లా కలెక్టర్‌స్థాయి నుంచి పోలీసుల వరకు అధికార పార్టీకి తొత్తులుగా వ్యవహరించారు. కేవలం కొద్దిమందిపై సస్పెన్షన్ చర్యలతో సరిపెట్టడం సరికాదు. దొంగఓట్ల విషయంలో అధికారులువక్రభాష్యాలు చెబుతూ సమర్థించుకుంటున్నారంటే ఎంత లాలూచీగా వ్యవహరిస్తున్నారో అర్థం అవుతున్నది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### ఆహార పదార్థాల కల్తీ

తెలుగు రాష్ట్రాల్లో ఆహారపదార్థాల కల్తీ విపరీతంగా పెరిగిపోతూ ఉన్నది. ముఖ్యంగాహోటల్స్, బేకరీలు, ఫ్రై సెంటర్స్‌లో ఎక్కువగా కల్తీపదార్థాలు విక్రయిస్తూ ఉన్నారు. ఆహార పదార్థాల్లో రుచికోసం రంగులుకలపడం, మసాలాలు అధికంగా వాడటంవల్ల అవి తిన్నవారికి జీర్ణావస్థలో మార్పులు వచ్చిజీర్ణాశయం దెబ్బతినడం, అల్సర్, కాలేయ వ్యాధులు సంభవించి మృత్యువాతపడుతూ ఉన్నారు. సంబంధితఫుడ్‌సేఫ్టీ అధికారుల తనిఖీలు లేకపోవడం వల్ల వారు ఇష్టానుసారం పదార్థాలు తయారు చేసి విక్రయిస్తున్నారు. ముఖ్యంగా యువత, విద్యార్థులు వీరిబారిన పడి అనారోగ్య సమస్యలు తెచ్చుకొని డబ్బులు కూడా విపరీతంగా ఖర్చుపెడుతున్నారు. కల్తీ ఆహార పదార్థాల సెంటర్‌ల మీద దాడులు చేసి వానిని సీజ్ చేయాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సమస్యలను పరిష్కరించండి

పంచాయతీరాజ్ విభాగంలో నెలకొన్న సమస్యలను పూర్తిగా పరిష్కరించే ప్రయత్నం ప్రభుత్వ యంత్రాంగంచేయాలి. జిల్లా పరిషత్‌లకు పోస్టులనుపెంచాలి. అలాగే చాలాస్కూళ్లలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులు అసలులేవు. పాఠశాలలకు జూనియర్ అసిస్టెంట్ పోస్టులను తప్పకుండా మంజూరు చేయాలి. అన్ని సమస్యలను వెంటనే పరిష్కరించాలి.

-షేక్ అస్లాం షరీఫ్, శాంతినగర్

### పాతపెన్షన్ అమలు చేయాలి

రెండువేల మూడు డియస్సీ ఫలితాలొచ్చినా, రాజకీయంగా ఆలస్యమై నియామకాలు రెండుసంవత్సరాలు ఆలస్యంగా ఇవ్వడం వలన పాతపెన్షన్ కోల్పోయి అన్యాయంగా నూతన పెన్షన్‌లోకి నెట్టేయడం జరిగింది. ఇట్టి విషయమై సుప్రీంకోర్టు ఈ మధ్య రాజకీయ కారణాలతో ఫలితాలొచ్చినా నియామకాలు ఆలస్యమైనవారికి పాతపెన్షన్ వర్తింపచేయాలని చాలాస్పష్టమైన తీర్పునిచ్చింది. 2003నోటిఫికేషన్ వెలువడ్డప్పుడు దాంట్లో సిపియస్ ప్రస్తావనఎక్కడాలేదు. సుప్రీంకోర్టు ఇచ్చినతీర్పును కొన్ని రాష్ట్రాలు అమలు చేస్తున్నా, మన రాష్ట్రంలో అమలు చేయడం లేదు. జి.ఓనవంబర్ 57ను అర్హులందరికి వర్తింపచేయాలని స్పష్టంగా చెప్పడం జరిగింది. పెన్షన్ అనేది ప్రతి ఉద్యోగి హక్కు. ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజాక్షేమమే తమక్షేమమనే ఈ ప్రభుత్వం ఈ పాతపెన్షన్ 2003 డియస్సీ, పోలీసు శాఖవారికి అదే సమయంలో విడుదలైన గ్రూప్-2 అభ్యర్థులందరికీ జి.ఓ.నంబర్ 57 ఇంప్లిమెంటేషన్ చేసి ఓ.పి.యస్ వర్తింపచేయాలి.

-సి.శేఖర్, పాలమూరు

### ఓటు కోసమే అవినీతి ప్రచారం

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో బిజెపి చేతిలో ఓడిపోయేంత బలహీనంగా ఏమీలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నా అది బిజెపి గెలుపునకు మాత్రం ఉపయోగపడదు. మరోవంక కాంగ్రెస్‌పార్టీకి గ్రామీణప్రాంతాల్లో మంచి క్యాడర్‌ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఆపార్టీని అభిమానించేవారు చాలామంది ఉన్నారు. కర్ణాటకలో విజయం తరువాత ఆ సంఖ్య మరింత పెరిగింది. బలమైన ఈ రెండు పార్టీలను వెనక్కినెట్టి బిజెపి మొదటి స్థానంలోకి రావడం అనేది జరగని పని. ఎంత ప్రయత్నించినా నాయకత్వ మార్పులు చేసినా పెద్ద తలలు ఎన్నివచ్చి ప్రచారం చేసినా ఆ పార్టీకి మిగిలేది పెద్ద సున్నాయే.

-రాశి, హైదరాబాద్

### పంట బీమా చెల్లించాలి

పంటబీమా మొత్తంప్రభుత్వమే చెల్లిస్తుందని ఎన్నికల వాగ్దానం చేసి, పంటనష్టపోయిన రైతులకు మొండి చేయి చూపించడం దుర్మార్గం. బాధతో దిక్కుతోచని స్థితిలో న్యాయం చేయమని రోడ్లెక్కిన రైతులపై కేసులు పెట్టడం పాలకులకు ప్రజారంజకంగా పాలించడం చేతకాదని మరోసారిరుజువైంది. నమ్మి భూములిచ్చిన అమరావతి రైతులను పోలీసులు లాఠీలతో వేధిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులు సంఘటితమై పాలకులు నిరంకుశ పోకడలను గట్టిగాఎదుర్కోవాలి. ఇందుకు రైతు సంఘాలు మరింత చురుకైన పాత్ర పోషించాలి.

-గడ్డిపాటి శ్రీహరి, పోతునూరు, ఏలూరుజిల్లా


**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ట్రిబ్యునల్స్ కాలహరణ కహానీ!

*ఆంధ్రప్రదేశ్ వంశధార నాగావళి నదులు అనుసంధానం చేస్తే శ్రీకాకుళం వాసుల ఇక్కట్లు తప్పుతాయి. 2021లో వంశధార ట్రిబ్యునల్ తీర్పు కూడా ఇచ్చింది. వంశధార నాగావళి నదుల అనుసంధానం చేసుకోవచ్చుని, నేరెడు బ్యారేజీ నిర్మించుకోవచ్చని చెప్పింది. అయితే ఒడిశా సుప్రీం కోర్టుకెక్కి వంశధార ట్రిబ్యునల్ తీర్పు నోటీఫై చేయకుండా స్టే తెచ్చింది. కొసమెరుపు ఏమంటే అటు ఉత్తరాంధ్ర ఒడిశాతో ఇటు రాయలసీమ తెలంగాణతో గల వివాదంలో చిక్కుకొని గొంతెండిపోతున్నా గుక్కెడు నీటి కోసం తపించవలసి వస్తోంది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ఎంత ఆలస్యమైనా శ్రీశైలం జలాశయం దిగువ ప్రాంతాలకు వచ్చేనష్టం ఏమీ లేదు. ఎటొచ్చీ గోడదెబ్బ చెంపదెబ్బ రెండూ రాయలసీమ వాసులకే తగులుతుంది.*

**వి.శంకరయ్య**

దేశంలో అంతర్ రాష్ట్ర నదీజలాల వివాద పరిష్కారానికి నియమింపబడే ట్రిబ్యునళ్ల తీర్పులు ఇవ్వడంలో కాలహరణ జరుగుతోందని ఫలితంగా వ్యయం పెరగడంతోపాటు ఆలస్యం కావడంతో వివాదాలు కూడా మరింత జటిలం అవుతున్నాయని ప్రస్తుతం అమలులో ఉన్న విధానం మార్చుచేసిఒకే ట్రిబ్యునల్ నియమించాలని కేంద్రప్రభుత్వం భావిస్తున్నట్లు ఆ మధ్య వార్తలు వచ్చాయి. కాని ఆ తర్వాత ఏమైందో తెలియలేదు. 1956 అంతర్ రాష్ట్ర నదీ జలాల వివాదాల చట్టం అమలులోనికి వచ్చిన తర్వాత ఈ జలాల వివాదాలను సుప్రీంకోర్టు కూడా పరిష్కరించే అవకాశం లేకుండాపోయింది. ట్రిబ్యునళ్ల తీర్పు కేంద్ర ప్రభుత్వం నోటీఫై చేస్తే మంచైనా, చెడైనా సుప్రీంకోర్టు కూడా జోక్యం చేసుకొనే అవకాశం లేదు. తిరిగి మరొక ట్రిబ్యునల్ తీర్పు వచ్చేవరకు అమలు జరుగవలసిందే. అప్పటివరకు ఏ రాష్ట్రమైనా కట్టుబడి ఉండాల్సిందే. అయితే బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పు తమకు సమ్మతం కాదని తుది తీర్పు వచ్చిన 2013లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సుప్రీంకోర్టుకెక్కి స్టే తెచ్చింది. పదేళ్ల గడుస్తున్నా ఈ కేసు ఈ నాటికీ పరిష్కారం కాలేదు. ఆ తీర్పు అమలులోనికి రాలేదు. ఫలితంగా బచావత్‌ట్రిబ్యునల్ ఇచ్చినతీర్పే కృష్ణ బేసిన్‌లో అమలు జరుగుతోంది. నదీజలాలను రాష్ట్రాల మధ్య పంపిణీ చేసే అవకాశం ఎటూ కేంద్ర ప్రభుత్వానికి లేదు. కావేరి జలాల వివాదంలో మాత్రం ఒకదఫా ప్రత్యేక పరిస్థితుల్లో సుప్రీంకోర్టు జోక్యం చేసుకొన్నది. ఇంత కథనం ఎందుకంటే రాష్ట్ర విభజన తర్వాత రెండు తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణజలాల వివాద పరిష్కారానికి బాధ్యత అప్పగించబడిన బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ ఏళ్లు గడుస్తున్నా ఇంకా విచారణ సాగిస్తోంది. ట్రిబ్యునల్ కాలపరిమితి ముగిసినందున తాజాగా కేంద్ర జలవనరుల శాఖ 2024 మార్చి వరకు గడువు పొడగించినట్లు వార్తలు వెలువడ్డాయి. ట్రిబ్యునళ్ల తీర్పులు ఎంత ఆలస్యమయ్యే కొద్దీ అంతకు మించి వివాదం మరింత పెరుగుతోంది. ఫలితంగా ప్రాజెక్టుల నిర్మాణం ఆగిపోవడంతో వాటి వ్యయం కూడా పెరిగి తడిసి మోపెడు అవుతుంది. ఇదంతా ఒక చైన్ రియాక్షన్ లాగా సాగుతుంది. వాస్తవంలో రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89 మేరకు విచారణ సాగిస్తున్న బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుతో సంబంధంలేకున్నా ప్రతి అంశానికి తెలంగాణ ప్రభుత్వం ట్రిబ్యునల్ తీర్పువచ్చేవరకు ఆగమని అడ్డగోలు వాదన చేస్తోంది. అదే సమయంలో మరో ట్రిబ్యునల్ వేయమని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతోంది. గతంలో కృష్ణగోదావరి నదులపై నియమింపబడిన ట్రిబ్యునళ్లు తుదకు కృష్ణ నదిపై రెండవ ట్రిబ్యునల్‌గా విచారణ జరిపిన ఇదే బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ కూడా తీర్పు చెప్పేందుకు ఇంతకాలం తీసుకోలేదు. ప్రస్తుతం విచారణ జరుపుతున్న బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌లో ఒక సభ్యుణ్ణి నియమించడానికి కేంద్ర ప్రభుత్వం కొంత కాలం గడిపినా విచారణకు తీసుకొనే సమయం రికార్డు బ్రేక్ చేస్తుందేమో. గతంలో ఇదే ట్రిబ్యునల్ కృష్ణజలాల వివాద పరిష్కారానికి 2004లో నియమింపబడితే మధ్యంతర నివేదిక 2010లోనూ తుది నివేదిక 2013లో సమర్పించింది. అప్పట్లో కర్ణాటక, మహారాష్ట్ర ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రాల మధ్య కృష్ణ జలాలను పంపిణీ చేసింది. ఇప్పుడు కేవలంరెండు రాష్ట్రాల మధ్య పంపిణీకి ఇన్నేళ్లు తీసుకోవడం ఒకింత ఆశ్చర్యమే. ప్రస్తుతం విచారణ జరుపుతున్న బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్‌కు రాష్ట్రవిభజనచట్టమే కరదీపిక. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 89మేరకు గడువు పొడిగించారు. సెక్షన్ 89 సబ్‌సెక్షన్ (ఎ) ప్రకారం 1956 అంతర్ రాష్ట్ర జల వివాద చట్టం కింద నియమింపబడిన ట్రిబ్యునల్ తీర్పు అమలులో ఉంటే అది ప్రాజెక్టుల వారీగా నీళ్ల పంపకం చేయకుండా మిగులు నీళ్లు ఉంటే రెండు రాష్ట్రాల మధ్య పంపకం



చేయాలని, నీటి ఎద్దడిరోజుల్లో ప్రొటోకోల్ నిర్ణయించాలని మాత్రమే ట్రిబ్యునల్‌కు బాధ్యత అప్పగించారు. వాస్తవంలో ప్రస్తుతం బచావత్ అవార్డు అమలులో ఉంది. బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేసి ఉంది. అంతేకాదు బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ గతంలో కృష్ణబేసిన్‌లో రెండవ ట్రిబ్యునల్‌గా (సుప్రీంకోర్టు స్టేతో నోటీఫై చేయబడలేదు) నీటి కేటాయింపులు చేసినప్పుడు బచావత్ ట్రిబ్యునల్ ప్రాజెక్టుల వారీగా చేసిన కేటాయింపుల జోలికి ఏమాత్రం పోలేదు. నికర మిగులు జలాలను లెక్కగట్టి, భాగస్వామ్య రాష్ట్రాలమధ్య పంపిణీ చేసింది. ప్రస్తుతం బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ఆలస్యమయ్యే కొద్దీ రెండు తెలుగు రాష్ట్రాల మధ్య అంతర్‌రాష్ట్ర జల వివాదాలు మరింత పీటముడి పడకతప్పదు. ప్రస్తుతం తెలంగాణ వాదన పక్కన బెడితే ట్రిబ్యునల్ తీర్పు వెలువడితే గోదావరి మిగులు జలాలను పోలవరం నీళ్లను కృష్ణడెల్టాతోపాటు సాగర్ కుడి కాలువకు తరలించి తద్వారా కృష్ణలో మిగిలే నికర జలాలను రాయలసీమ తదితర మెట్ట ప్రాంతాలకు అధికారయుతంగా తరలించుకొనే వెసులుబాటు ఆంధ్రప్రదేశ్‌కు ఉంటుంది. ఇప్పుడు కూడా గోదావరి బేసిన్ నుండి కృష్ణ బేసిన్‌కు తెలంగాణ నీటిని తరలించుతోంది. ఎపి అంశానికొస్తే కృష్ణ బేసిన్ నుండి మరొక బేసిన్‌కు నీళ్ల తరలించకూడదని గగ్గోలు పెడుతోంది. అదే బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు వచ్చిన తర్వాత ఎపి గోదావరి బేసిన్ నుండి కృష్ణబేసిన్‌కు, కృష్ణ బేసిన్ నుండి పెన్నా బేసిన్‌కు బేషుగ్గా నీటిని అధికారయుతంగా బదలీ చేయవచ్చు. ఉమ్మడి రాష్ట్రంలో కృష్ణబేసిన్‌లో తమకు సరైన వాటా దక్కలేదని తెలంగాణ చేసే వాదనకు బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పుతో ఫుల్‌స్టాప్ పడవచ్చు. ఆంధ్రప్రదేశ్ ఒక బేసిన్ నుండి మరొక బేసిన్‌కు అధికారయుతంగా నీటిని తరలించేందుకు న్యాయపరమైన చిక్కులు తొలగిపోతాయి. కృష్ణడెల్టాకు పట్టిసీమ లేక పోలవరం నీళ్లు వస్తాయి కాబట్టి ఆ నీటిని తమకు కేటాయించాలని తెలంగాణ కోరుతోంది. వాస్తవంలో ఆ పరిధి ట్రిబ్యునల్‌కు లేదు. అయినా తీర్పు కోసం వేచి ఉండకతప్పదు. ట్రిబ్యునల్ తీర్పు రాకమునుపే ఇలాంటి కేటాయింపులు చేస్తే తెలంగాణ చేతికి ఆయుధం ఇచ్చిన వారమవుతాం. గతంలో కూడా బచావత్ ట్రిబ్యునల్‌ను 1969లో నియమించితే 1973కల్లా నివేదిక సమర్పించింది. అప్పట్లో బచావత్ ట్రిబ్యునల్‌నే గోదావరి ట్రిబ్యునల్‌గా నియమించినందున కృష్ణజలాల పంపిణీ బాధ్యత ముగియగానే గోదావరి జలాల వివాదాన్ని విచారణ చేపట్టి 1980 కల్లా తీర్పు వెలువరించింది. ఏదిఏమైనా ట్రిబ్యునల్లు తీర్పులు ఇవ్వడంలో కాలహరణం జరిగినా సర్వోన్నత న్యాయస్థానంలో నదీ జలాల కేసులు సత్వరం పరిష్కారం కాకున్నా అంతర్‌రాష్ట్ర జలవివాదాల్లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల వివాదాలు ముదిరి పరిష్కార దశ దాటిపోతాయి. ఆంధ్రప్రదేశ్‌కుచెందిన నిత్య క్షామపీడిత ప్రాంతమైన రాయలసీమ కృష్ణజలాల వివాదంలో చిక్కుకొనగా ఉత్తరాంధ్రకు చెందిన జిల్లాలు ఒడిశా రాష్ట్ర పేచీలతో సతమతమవుతున్నాయి. వంశధార నదికి చెంది గతంలో జరిగిన ఒప్పందం మేరకు గొట్టా బ్యారేజీ నిర్మింపబడింది. చెరి యాభై టియంసిలు నీళ్ల పంచుకోవాలి. ఇప్పుడు ఎపి 30 టియంసిలు నీళ్ల కూడా వాడుకోవడం లేదు. పైగా ఒడిశా ఒక్క చుక్క వినియోగించుకోవడం లేదు. మరో నదికి నీటిని మళ్లించుతోంది. ఇందులోభాగంగా ఆంధ్రప్రదేశ్ వంశధార నాగావళి నదులు అనుసంధానం చేస్తే శ్రీకాకుళం వాసుల ఇక్కట్లు తప్పుతాయి. 2021లో వంశధార ట్రిబ్యునల్ తీర్పు కూడా ఇచ్చింది. వంశధార నాగావళి నదుల అనుసంధానం చేసుకోవచ్చుని నేరెడు బ్యారేజీ నిర్మించుకోవచ్చని చెప్పింది. అయితే ఒడిశా సుప్రీం కోర్టుకెక్కి వంశధార ట్రిబ్యునల్ తీర్పు నోటీఫై చేయకుండా స్టే తెచ్చింది. కొసమెరుపు ఏమంటే అటు ఉత్తరాంధ్ర ఒడిశాతో ఇటు రాయలసీమ తెలంగాణతో గల వివాదంలో చిక్కుకొని గొంతెండిపోతున్నా గుక్కెడు నీటి కోసం తపించవలసి వస్తోంది. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ తీర్పు ఎంత ఆలస్యమైనా శ్రీశైలం జలాశయం దిగువ ప్రాంతాలకు వచ్చేనష్టం ఏమీ లేదు. ఎటొచ్చీ గోడ దెబ్బ చెంపదెబ్బ రెండూ రాయలసీమ వాసులకే తగులుతుంది. ●

# ప్రభుత్వ ఆరోగ్య సేవలు మెరుగుపడేనా?

**దండంరాజు రాంచందర్ రావు**

తెలంగాణ రాష్ట్రం దేశంలో అత్యుత్తమ వైద్యసేవలందిస్తూ గొప్ప ప్రగతిని సాధించింది. పేద ప్రజలకు ఉత్తమమైన వైద్యసేవలందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలో మూడోస్థానంలో నిలిచిందని నీతి ఆయోగ్ పేర్కొన్నది. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కృషి వల్ల 2014 సంవత్సరంలో 92గా ఉన్న మాతృమరణాల రేటు 2022 నాటికి గణనీయంగా తగ్గి 43కు చేరింది. ఈరోజు దేశంలో అతి తక్కువ మాతృమరణాలు జరుగుతున్న రాష్ట్రాల్లో తెలంగాణ మూడోస్థానంలో ఉన్నది. ప్రతి లక్ష జనాభాకు సగటున 19 ఎంబిబిఎస్ సీట్లతో వైద్యవిద్యలో తెలంగాణ ప్రప్రథమ స్థానంలోఉన్నది. అదే విధంగా మెడికల్ పీజీ సీట్లలో ప్రతి లక్ష జనాభాకు 7 సీట్లతో దేశంలో రెండో స్థానంలో ఉన్నది. రాష్ట్రం ఏర్పడినప్పుడు కేవలం 1400 ఆక్సిజన్ బెడ్‌లు ఉండేవి. వాటి సంఖ్యను ఇరవై రెట్లుపెంచి 27,966 బెడ్‌లకు పెంచడం జరిగింది. సర్వేంద్రియానాం నయనం ప్రధానం అని ఆర్యోక్తి. చూపు తగ్గితే జీవితం మసకబారిపోతుంది. రాష్ట్రంలో కంటిచూపు సమస్యలతో బాధపడుతున్నవారి కష్టాలు తీర్చడం కోసం ప్రభుత్వం కంటి వెలుగు పథకాన్ని అమలు చేస్తున్నది. మొదటి దశ విజయ స్ఫూర్తితో రెండవ దశ కంటివెలుగు నేత్రవైద్యం నిరాటంకంగా కొనసాగింది. కంటిచూపు సమస్యల నివారణ కోసం రాష్ట్రవ్యాప్తంగా భారీ ఎత్తున ఉచితకంటి పరీక్షలు జరిపి కళ్లద్దాలను సైతం అందిస్తున్న కంటి వెలుగు పథకం దేశానికి మార్గదర్శకంగా నిలిచింది. 2018లో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన తెలంగాణ ప్రభుత్వం ఒక కోటి 54 లక్షల మందికి పరీక్షలు నిర్వహించి, 40 లక్షలకుపైగా కళ్లద్దాలను పంపిణీ చేసిరికార్డు సృష్టించింది. ఈ కంటి వెలుగు కార్యక్రమం చూసి ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్‌సింగ్‌మాన్ తమతమ రాష్ట్రాల్లోనూ కంటివెలుగును అమలు చేస్తామని ప్రకటించడం గర్వకారణం. తెలంగాణ ప్రభుత్వం వరంగల్‌నగరంలో అంతర్జాతీయ స్థాయిలో ప్రమాణాలతో హెల్త్‌సిటీ నిర్మిస్తున్నారు. ఇందులో భాగంగా 1100 కోట్ల ఖర్చుతో రెండువేల బెడ్ల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ భవన నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే దీన్ని పూర్తి చేసి ప్రారంభించాలని ప్రభుత్వం బలమైన సంకల్పంతో ఉంది. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలని, అందుకు తగిన స్థాయిలో భవనాలు, వసతులుఏర్పాటు చేస్తున్నారు. తెలంగాణ మారుమూల ప్రాంతాలకు వైద్యవిద్యను చేరువచేస్తూ వైద్య సేవలను మరింత విస్తృత పరిచేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మెడికల్ కాలేజీని ఏర్పాటు చేయడం జరిగింది. సమైక్యపాలనలో తెలంగాణ ప్రాంతంలో కేవలం మూడే మెడికల్ కాలేజీలు ఉండేవి. రాష్ట్రంలో వైద్యసేవలను మరింత విస్తరించాలని పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యాన్ని అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో పెద్దఎత్తున సూపర్ స్పెషాలిటీ హాస్పిటళ్లను నిర్మిస్తున్నది. రాజధాని నగరం హైదరాబాద్ నలువైపులా గచ్చిబౌలి, ఎల్బీనగర్, అల్వాల్, సనత్‌నగర్ ప్రాంతాల్లో ప్రభుత్వం భారీఎత్తున సూపర్ స్పెషాల్టీ ఆస్పత్రుల నిర్మాణం చేపట్టింది. వీటి నిర్మాణంలో 4,200 పడకలు అందుబాటులోకి వస్తాయి. వీటితోపాటు నిమ్స్‌లో మరో రెండువేల పడకలు కోసం అదనంగా ముఖ్యమంత్రి కెసిఆర్ ఇటీవలనే శంకుస్థాపన చేశారు. ఉమ్మడిరాష్ట్రంలో తెలంగాణలో కేవలం మూడంటే మూడే డయాలసిస్ సెంటర్లు ఉండేవి. తెలంగాణ ప్రభుత్వం పేషంట్లు పడుతున్న బాధలను గుర్తించి 104 డయాలసిస్ సెంటర్లను అందుబాటులోకి తెచ్చింది. కెసిఆర్ ఉదారహృదయంతో డయాలసిస్ పేషంట్లకు ఆసరా పింఛన్లు సైతం అందిస్తుండడంతో వారికెంతో ఊరట లభించింది. వీరికి ఉచిత బస్‌పాస్ సౌకర్యం కూడా అందుబాటులో ఉంది. గర్భం ధరించిన దశలో రెక్కాడితే కానీ డొక్కాడని నిత్యంకష్టపడే మహిళలు కోల్పోయే ఆదాయాన్ని ప్రభుత్వమే అందించి వారి ఆరోగ్యాన్ని పరిరక్షించాలనే లక్ష్యంతో కెసిఆర్ కిట్‌పథకం ప్రారంభించినారు. ప్రభుత్వ వైద్యశాలల్లో మహిళలు సురక్షితంగా ప్రసవించాలనే లక్ష్యంకూడా ఈ పథకంలో ఒక భాగం. కెసిఆర్ కిట్‌లో తల్లీబిడ్డలకు ఉపయోగపడే 16 వస్తువులతో కూడిన ప్రత్యేక కిట్‌ను ప్రభుత్వం అందిస్తున్నది. కెసిఆర్ కిట్‌పథకం అమలుతోపాటు ఎంసిహెచ్ హాస్పిటళ్లను బలోపేతం చేయడంతో ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యరెట్టింపు అయి 61 శాతానికి పెరిగింది. గర్భవతులలో పోషకాహారలోపం తలెత్తకుండా ఉండేందుకు న్యూట్రిషన్ కిట్ ఇచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. గర్భిణుల్లో రక్తహీనత సమస్య అధికంగా ఉన్న ఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి జోగులాంబ గద్వాల, కొముం భీమ్ ఆసిఫాబాద్, ములుగు, నాగర్‌కర్నూలు, వికారాబాద్‌లలో ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ●

# తెలంగాణలో బిజెపికి భవిష్యత్ ఉందా?

**డాక్టర్ కోలాహలం రామ్‌కిశోర్**

ఇటీవల మీడియాలో వస్తున్న వార్తలను బట్టి ఇప్పుడు తెలంగాణలో బిజెపిలో నాయకుల మధ్య ఆధిపత్య పోరు మొదలైంది. బిజెపిలో ప్రధానంగా మూడు వర్గాల వారు ఉన్నారు. మొదటి వర్గంలో ఆర్ఎస్ఎస్ మూలాలు ఉండి, మొదటి నుండి బిజెపి నియమావళికి కట్టుబడ్డ కిషన్‌రెడ్డి, కె.లక్ష్మణ్, రామచందర్‌రావు, అరవింద్, రాజాసింగ్ వంటి నాయకులు ఉన్నారు. రెండవ వర్గంలో ఇతర పార్టీల నుండి వచ్చి చేరిన వారు. వారిలో ప్రముఖులు విజయశాంతి, రఘునందనరావ్ మొదలైనవారు ఉన్నారు. ఇక మూడవ వర్గంలో డి.కె అరుణ, ఈటెల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి మొదలైన నాయకులు ఉన్నారు. రెండవ వర్గం, మూడవ వర్గాల నుండి వచ్చిన నాయకులను ఆర్ఎస్ఎస్‌లో బిజెపిలో ఉన్న అంతర్గత కఠినమైన క్రమశిక్షణ, వారికి లేదు. వారుకేవలం కెసిఆర్‌తో వ్యక్తిగతంగా ఏర్పడిన విభేదాల కారణంగా కెసిర్‌పై వ్యక్తిగత కక్షతో ఆయనను ఎలాగైనా గద్దె దింపాలన్నది వారి ఏకైక లక్ష్యం. పనిలో పనిగా తమకు బిజెపిలో ఏదైన తమ హోదాకు అనుభవానికి, గౌరవానికి తగిన గుర్తింపునిస్తూ పదవులు దక్కాలని వారు ఆశిస్తున్నారు. ఇలాంటి డిమాండులు చేసేవారంటే బిజెపి పార్టీకి గిట్టదు. కానీ కెసిఆర్‌ను తెలంగాణలో బలహీనపరచడానికి వారిని పార్టీలో కలుపుకుంది బిజెపి. బిజెపిలో చేరిన వారు 'వ్రతం చెడి' వచ్చినందుకు, తమకు తగిన ఫలితం దక్కాలిగా? కానీ బిజెపి కేంద్ర నాయకత్వం వారిపట్ల ఉదాసీనంగా ఉంది. దానితో తమకు తగిన గుర్తింపు, పదవులు, హోదా దక్కకపోవడంతో వారు తీవ్ర నిరాశకు లోనైనారు. లోలోపల రగిలిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీలోవలె ఏదిపడితే అది మీడియా ముందు మాట్లాడటానికి బిజెపిలో అనుమతి, స్వేచ్ఛ ఉండదు. పైగా తాము రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కంటే సమర్థులం అనే నమ్మకం వారికి ఉంది. పైగా బండి సంజయ్ మాటతీరు, తమను లక్ష్యపెట్టని వ్యవహారశైలి, వారికి నచ్చడం లేదు. పైగా 'మునుగోడు' ఉప ఎన్నికల్లో పార్టీ ఓడిపోవడంతో రాష్ట్ర అధ్యక్షుడిగా బండిసంజయ్‌ని దించాలనే గూడుపుఠాని రహస్య సమావేశాలు అసంతృప్తులు నిర్వహించారు. పైకి తామంతా ఒక్కటే అని చెబుతున్నా వివిధ సందర్భాల్లో వారు మీడియా ముందు వ్యక్తపరిచిన, భావాలు నిజాలు తెలుపుతున్నాయి. వాస్తవానికి బిఆర్‌యస్‌పై వ్యతిరేకతతోపాటు రఘునందన్‌రావు, ఈటెల రాజేందర్ వ్యక్తిగత పలుకుబడితో వారు ఉప ఎన్నికలలోగెలిచారు. బిజెపి పార్టీకి ప్రజల్లో ఉన్న బలం మీద కాదు. బిఆర్‌యస్‌లో రెండవ స్థానంలో కొనసాగిన ఈటెల రాజేందర్‌కు తగిన గౌరవం



పార్టీలో దక్కలేదు. పైగా తన బద్ధశత్రువు కెసిఆర్‌పై ఆయన కుటుంబంపై అవినీతి ఆరోపణలు ఉన్నా వారిపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఊరికే కెసిఆర్‌నూ, కవితలను జైలుకు పంపుతామని బెదిరిస్తున్నారు అంతే. రాజేందర్ సూచనలను, సలహాలను కేంద్ర నాయకత్వం పట్టించుకోవడం లేదు. ఇక రఘునందనరావు, విజయశాంతి విషయానికివస్తే వారికి ప్రజల్లో బాగా పలుకుబడి ఉన్న నేతలు. కానీ వాళ్ల శక్తి సామర్థ్యాలను పార్టీ సక్రమంగా వినియోగించుకోవడం లేదు. పార్టీ కీలక సమావేశాల్లో ప్రసంగించే అవకాశం ఇవ్వడం లేదు. బహిరంగ సభల్లో జనాన్ని రంజింప చేయగలరు. ప్రజలను సమ్మోహనపరచగలరని పేరుపడ్డ మంచి వాగ్ధాటి ఉన్న వక్తలు వారు. అయినా వారిని స్టేజిపైకి కూడా ఆహ్వానించడం లేదు. ఒకవేళ పిలిచినా ప్రసంగించే అవకాశం రావడం లేదు. కనీసం రఘునందన రావుకు అసెంబ్లీలో ఫ్లోర్ లీడరు పదవి కూడా ఇవ్వలేదు. దీంతో వారు లోలోపల అసంతృప్తి అవమానంతో కుమిలిపోతున్నారు. అలాగే కాంగ్రెస్‌లో సీనియర్ నాయకురాలు, మాజీమంత్రి అయిన డికె అరుణకు కూడా రాష్ట్రంలో కీలకపదవి ఏమీదక్కలేదు. ఏదో నామమాత్రపు జాతీయ ఉపాధ్యక్ష పదవి ఇచ్చారు. దీనికితోడు కర్ణాటక రాష్ట్రంలో బిజెపి ఘోరంగా ఓడిపోవడంతో రాష్ట్రంలో పార్టీపై తీవ్ర అపనమ్మకం ఏర్పడింది. ఇతర పార్టీల నుండి కొత్త చేరికలు లేకపోగా, రాబోయే ఎన్నికల్లో తమ భవిష్యత్తు ఏమిటనే బెంగ వారిలో కలిగింది. ఏదో రోజు వారు కాంగ్రెస్ వైపో లేదా బిఆర్‌యస్‌వైపో గోడదూకే అవకాశం ఉంది. రఘునందన్ రావు, ఈటెల రాజేందర్ ఉపఎన్నికలలో గెలవడం, జిహెచ్‌యంసి ఎన్నికలలో కొన్ని సీట్లు గెలుచుకున్నంత మాత్రాన, తెలంగాణలో అధికారంలోకి రాగలం అని అనుకోవడం సత్యదూరమే. విశ్లేషకుల అంచనా ప్రకారం కాంగ్రెస్, బిజెపికి రెండు, మూడవ స్థానాలు దక్కవచ్చునని అనుకుంటున్నారు. బిఆర్‌యస్‌కు గతంలో కంటే ఓట్లశాతం, సీట్లు తగ్గినా తిరిగి అధికారంలోకి వస్తుందని మీడియాసమావేశాల్లో బిజెపి నాయకులు ముఖ్యంగా గడ్కరీ, ఈటెల రాజేందర్ మాటల్లో చూడవచ్చు. రాహుల్ గాంధీకి ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో మంచి స్వాగతం లభించింది. పార్టీకితిరిగి పునర్జీవం వచ్చేఅవకాశం ఉందని ప్రజలు అనుకుంటున్నారు. రేవంత్‌రెడ్డి మంచి ఊపుమీద ఉన్నారు. ఇటీవల తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో బిఆర్‌యస్ తన ప్రభుత్వం నిర్మించిన అనేకప్రభుత్వ కట్టడాలు, పాలనా విధానం, వివిధ సంక్షేమ పథకాలపై పెట్టిన ఖర్చు, జరిగిన అభివృద్ధిపై గణాంకాలతో సహా ప్రజలకు వివరించింది. దాదాపు జూన్ 2 నుండి 22 వరకు ప్రతిరోజూ అనేక బహిరంగ సభలు ఏర్పాటు చేసింది. కెసిఆర్, కెటిఆర్‌లు అనేక బహిరంగసభల్లో ప్రజలకు తాము ఏమీచేసామో వివరించారు. లక్షల్లో ప్రజలు జాతరలా తరలివచ్చారు. ప్రతి సమావేశం ఓఎన్నికల ప్రచార సభలాతలపించింది. వేచిచూద్దాం. ఫలితాలు ఎలాఉంటాయో. ప్రజలు ఎవరికి పట్టం కడతారో. ●



సిఎం పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలిస్తున్న గుంటూరు కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

# విజయవాడ వార్త

## గుంటూరు కేర్‌వెల్‌లో ఉచిత మెడికల్ క్యాంప్

**గుంటూరు కల్చరల్, జూలై 13, ప్రభాతవార్త :** స్థానిక గుంటూరువారితోట 7వలైనులోని కేర్‌వెల్ హాస్పటల్ గుంటూరు పరిసర ప్రాంతాల్లో పేదలకు లివర్ సమస్యలపై ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి సేవలు చేస్తున్నట్లు డయాబెటాలజిస్ట్,గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ ప్రముఖ డాక్టర్ నాగూర్ భాష తెలిపారు.ఈ ఉచితవైద్య శిబిరం హాస్పటల్ ఆవరణలోనే 15న మధ్యాహ్నం 2నుంచి సాయంత్రి 5గంటల వరకు జరుగుతుందని తెలిపారు.దాదాపుగా ఒక్కో పేషంట్‌కు సుమారు రూ.10వేల విలువచేసే ఫైబ్రో స్కాన్ ద్వారా వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పేదలు ఉపయోగించుకోవాల్సిందిగా కేర్‌వెల్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్‌భాషా తెలిపారు.వైద్య పరీక్షలు చేయించుకునేవారు 8341713713, 9854757999 ఫోన్ నంబర్లలలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని గౌస్‌భాషా పేర్కొన్నారు.

## కృష్ణాయపాలెంలో సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

**గుంటూరు, జూలై 13, ప్రభాతవార్త ప్రతినిధి:** తుళ్లూరు మండలం కృష్ణాయపాలెంలోని జగనన్న లేఅవుట్‌లో సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇళ్ల నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొననున్న నేపథ్యంలో గురువారం ఉదయం కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ ఆరీఫ్ హఫీజ్, ఎమ్మెల్సీ తలశిల రఘురామ్‌తో కలిసి ఏర్పాట్లపై అధికారులకు తగు సూచనలు జారీచేశారు. కార్యక్రమంలో డిఆర్డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ హరిహరనాథ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ మంజుల డి.హోస్‌మనికి అభినందన

**విజయవాడ, జూలై 13, ప్రభాతవార్త:** ప్రభుత్వ వైద్యఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమశాఖ ప్రభుత్వ కార్యదర్శి (కోవిడ్-19, ఎంఅండ్‌వి)గా నియమితులైన డాక్టర్ మంజుల డి.హోస్‌మనిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ నర్సెస్



అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు డి.మంజులదేవి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈసందర్భంగా మంజులాదేవి మాట్లాడుతూ, గతంలో ఒడిస్సాలో కమర్షియల్ టాక్స్ కమిషనర్‌గా డాక్టర్ మంజుల హోస్‌మని వ్యవహరించారని,క్లిష్టమైన సమస్యల పట్ల కీలకంగా వ్యవహరించి ప్రజలకు మెరుగైన సేవలందించారని కొనియాడారు. వీరిని వైద్యశాఖలో ప్రభుత్వం నియమించటం అభినందనీయమని అన్నారు.

# వ్యవసాయానికి పెద్దపీట

**-నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలపై ఉక్కుపాదం-జిల్లా సమీక్షా సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి 'ధర్మాన'**

**గుంటూరు, జూలై13, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో కల్తీ విత్తనాలు విక్రయించే వ్యాపారులపై కఠినమైన చర్యలు తీసుకుని ఉక్కుపాదంతో అణచివేయాలని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంప్స్ శాఖమంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావు అధికారులను ఆదేశించారు.. గురువారం కలెక్టరేట్‌లో జిల్లా సమీక్షా సమావేశం మంత్రి అధ్యక్షతన జరిగింది.. మండలి చీఫ్‌విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతరావు, కెఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, కల్పలతరెడ్డి, ఎమ్మెల్యేలు ఆళ్ల రామకృష్ణారెడ్డి, కిలారి వెంకట రోశయ్య, మొహమ్మద్ ముస్తఫా, అన్నాబత్తుని శివకుమార్, జెసి రాజకుమారి, జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ పాల్గొన్నారు. ఈ సమావేశంలో



హాజరైన ప్రజాప్రతినిధులు

వ్యవసాయం, ఉద్యాన శాఖ, ఎపిఎంఐపి, ఇరిగేషన్, హౌసింగ్, ఉపాధి హామీ పథకం పనులు, విద్య, వైద్య, ఆరోగనం, జగనన్న భూహక్కు మరియ భూరక్ష( రీసర్వే), జగనన్న సురక్ష పై విస్తృత స్థాయిలో సమీక్షించారు. అంశాలకు సంబంధించి ఎమ్మెల్సీ చీఫ్ విప్ డాక్టర్ ఉమ్మారెడ్డి మాట్లాడుతూ, నకిలీ విత్తనాల వల్ల పంటలు నష్టపోతే అందించే పరిహారంపై పంటల వారీగా వ్యవసాయ శాఖ అధికారులు నివేదిక అందించాలన్నారు. ప్రజాప్రతినిధులు తెలిపిన అంశాలపై ఇన్‌చార్జి మంత్రి ధర్మాన మాట్లాడారు.. ప్రభుత్వం వ్యవసాయ రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి రైతులకు అవసరమైన సహాయక చర్యలు పెద్దఎత్తున నిర్వహిస్తున్నా, నకిలీ విత్తనాలు, ఎరువుల వలన కొంత మంది రైతులు నష్టపోతున్నారని అన్నారు. నకిలీ విత్తనాలు, పురుగుమందుల విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ




జిల్లా సమీక్షా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి ధర్మాన ప్రసాదరావు.

అధికారులు పూర్తిస్థాయిలో తనిఖీలు నిర్వహించాలన్నారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు చేసే వ్యాపారులపై కఠిన వైఖరి అవలంభించాలని, వ్యవసాయశాఖ యంత్రాంగం మొత్తం ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకుని నకిలీ విత్తనాలు, ఎరువుల విక్రయాలు జరగకుండా చూడాలని అన్నారు.. కౌలు రైతులందరికీ సిసి ఆర్సీ కార్డుల మంజూరుతోపాటు, బ్యాంకుల ద్వారా పంట రుణాలు అందించేందుకు లీడ్ బ్యాంక్ మేనేజర్ బ్యాంకర్లతో నిరంతరం సమీక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ, కౌలు రైతులందరికీ పంట రుణాలు అందించేందుకు బ్యాంకుల వారీగా లక్ష్యాలు నిర్దేశించి ప్రతివారం సమీక్ష నిర్వహిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణం సెప్టెంబర్ 15 నాటికి పూర్తి అయ్యేలా పనులను వేగవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు సంబంధిత ఏజెన్సీలను ప్రోత్సహించాలని అన్నారు. మంగళగిరి ఎయిమ్స్‌కు మంచినీటి సరఫరా కోసం పైప్‌లైన్ పనులు మరింత వేగవంతంగా జరుగుతున్నాయని, అక్టోబర్ నాటికి పైప్‌లైన్ ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జెసి రాజకుమారి మాట్లాడుతూ, జిల్లాలో జరుగుతున్న జగనన్న భూహక్కు మరియు భూరక్ష (రీ సర్వే) పనులపై చెబుతూ, జిల్లాలో పట్టణ ప్రాంతం సిఆర్డీఏ పరిధి మినహాయించి 173 గ్రామాల్లో రీ సర్వే పనులు జరుగుతున్నాయని తెలిపారు. మొదటి విడతలో 5 గ్రామాల్లో రీసర్వే పూర్తిచేసి భూహక్కు పత్రాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. సమావేశంలో జిడిసిసి బ్యాంకు చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, డిసిఎమ్మెస్ చైర్‌పర్సన్ భాగ్యలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## చిగురిస్తున్న రైతన్న అశలు..

**కురుస్తున్న చిరుజల్లులు**

**యద్లపాడు, జూలై 13, ప్రభాతవార్త :** మండలంలో కురుస్తున్న వర్షాలవల్ల రైతులు పూర్తిస్థాయిలో వ్యవసాయ పనులలో నిమగ్నమైనారు. ఇప్పటికే



కొన్ని గ్రామాలలో నాటిన ప్రత్తి విత్తనాలు కొంత వరకు మొలకలు వచ్చినా మరి కొన్ని ఇంకా రావలసి ఉందంటున్నారు రైతులు. రోజు వారి ఎంతో కొంత వర్షపాతం నమోదు కావటంతో రైతులు ఒకింత ఊరట చెందినట్లే అయింది. ముందుగా భూములు దున్నుకున్న రైతుల పొలాలలో ఇప్పటికే ప్రత్తి మొక్కలు చిగురించాయి. జులై మాసంలో అధికారుల లెక్కలు ప్రకారం అశాజనకమైనన వర షపాతం నమోదు అవుతుందని తెలుపుతున్నారు.

## యార్డుకు 36వేలకు పైగా మిర్చిబస్తాల రాక

**గుంటూరు, జూలై13, ప్రభాతవార్త :** గుంటూరు మిర్చియార్డుకు వివిధ ప్రదేశాల నుంచి 36,610 బస్తాల మిర్చి గురువారం అమ్మకానికి యార్డుకు వచ్చాయి.వీటిలో 40,535 బస్తాల మిర్చి అమ్మకాలు జరిగాయి.ఇంకా 12,085 బస్తాల మిర్చి నిల్వఉంది.కామన్ వెరైటీ 334 రకం రూ.10,000నుంచి 23,500వరకు,ఐదవ నంబర్ రకం రూ.10,500నుంచి 20,500 వరకు, 273 నంబర్ రకం రూ.16,200 నుంచి రూ.19,700 వరకు, 341 నంబర్ రకం రూ.11,700 నుంచి 22,000 వరకు, తేజ రకం రూ.9,500నుంచి రూ.24,500వరకు, బాడిగి రూ.10,000 నుంచి 25,500వరకు,తాలురకం రూ.5,000 నుంచి రూ.14,500 వరకు ధరపలికింది.

## దిరిశం పద్మజ్యోతి హయాంలో రూ.300 కోట్లతో అభివృద్ధికి బాటలు..

**- మహిళా నేత దిరిశం'కు ఎమ్మెల్యే సీటు ఇవ్వాలి**

**ఎ కొండూరు, జూలై 13, ప్రభాత'వార్త' :** ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు మెట్ట ప్రాంత నియోజకవర్గ అభివృద్ధికి 2009 నుండి 2014 వరకు డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో మహిళా ఎమ్మెల్యేగా పనిచేసిన దిరిశం పద్మజ్యోతి నియోజకవర్గ స్థాయి నాయకులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారుల సమన్వయంతో సుమారు రూ.300 కోట్ల నిధులతో రాజకీయాల కతీతంగా అభివృద్ధికి బాటలు వేశారు. తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు, ఎ కొండూరు, విస్సన్నపేట, గంపలగూడెం మండలాల్లో అర్హులైన పేద ప్రజలకు 5వేల పక్కా గృహాలు నిర్మించారు. అలాగే రైతుల అభివృద్ధి, సంక్షేమం కోసం తిరువూరులో రూ.5కోట్లు, ఎ కొండూరులో 2.5 కోట్లు, విస్సన్నపేటలో రూ.3కోట్లు నిధులతో సౌకర్యార్థం గోడౌన్స్ నిర్మాణం ద్వారా రైతులు ఆరుగాలం కష్టించి పండించిన పంటకు గిట్టుబాటు ధర వచ్చేవరకు, దళారి చేతిలో నష్టపోకుండా పంట నిల్వ ఉంచుకొని అభివృద్ధి చెందే విధంగా ఆమె ఎంతో కృషి చేశారు. అలాగే నియోజకవర్గంలో ఎక్కువ మంది పిల్లలు బడి బైట ఉండి బాల కార్మికులుగా తయారవ్వకుండా వారికోసం 150 కొత్తగా ప్రాథమిక పాఠశాలలను అందుబాటులోకి తెచ్చి బడిబాటకు వెళ్లే విధంగా బడిబాటకు పంపి విద్యావంతులుగా తీర్చిదిద్దిన ఘనత దిరిశం పద్మజ్యోతిదేనని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. గంపలగూడెం, కొండపర్వ, ఎ కొండూరు మండలాల్లో కస్తూర్బా గాంధీ (కెజిబివి) మోడల్ స్కూల్స్ ఆమె హయాంలో సాధ్యమయ్యాయని, తిరువూరులో లింక్ రోడ్ల అభివృద్ధికి రూ.22 కోట్లతో అభివృద్ధి చేసిన ఘనత పద్మజ్యోతిదేనని అలాగే తిరువూరును మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేసి మున్సిపాలిటీకి భవన నిర్మాణం ఆమె హయాంలోనే జరిగిందని ప్రజలు చెప్పుకుంటున్నారు. తిరువూరు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుతో బైపాస్ వరకు సెంట్రల్ లైటింగ్ కళ, చంద్రుపట్ల, గానుగపాడు, చింతలపాడు, సొబ్బాల గ్రామాలకు వంతెనల నిర్మాణం, తిరువూరులో స్టేడియం నిర్మాణం ఆమె హయాంలో జరిగింది. తిరువూరు మండలం రాజుగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశారు. అలాగే దిరిశం ప్రభాకరరావు చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదివే వారికి ఆర్థిక ప్రోత్సాహం అందిస్తుండటం వల్ల ఎంతో మంది డాక్టర్లుగా, లాయర్లుగా, ఇంజనీర్లుగా కొందరు ప్రభుత్వ ఉద్యోగులుగా స్థిరపడి ఉన్నత జీవన ప్రమాణాలతో జీవిస్తున్నారు. ఈ మధ్య కాలంలో వేమిరెడ్డిపల్లి గ్రామంలో ఒక చిన్నారికి లక్షల్లో అయ్యే వైద్య ఖర్చులను ఆమె భరించి ఆ చిన్నారికి ప్రాణదానం చేయడంతో పాటు, అనారోగ్య పరిస్థితుల్లో వైద్యం చేయించుకోలేని రోగులకు తన శక్తిమేర ఆర్థిక సాయం అందించి వారిని ఆదుకునే గొప్ప మనసున్న మహిళా నేత దిరిశం పద్మజ్యోతి, ఆమె పార్టీలో కార్యకర్తలకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చి కార్యకర్తలే పార్టీకి పునాది అని కార్యకర్తలతో ఎక్కువ సమయం గడిపి ప్రజా సమస్యలు నియోజకవర్గ సమస్యను ఆకళింపు చేసుకొని పరిష్కారం దిశగా చర్యలు తీసుకునేవారు. ఆమె సహనం కోల్పోకుండా సమస్య ఎంత జటిలమైనా ఓపికతో విని పరిష్కరించి పార్టీ క్యాడర్‌కు ఎంతో నమ్మకం ధైర్యం భరోసా నింపడం ఆమె రాజకీయ చతురతకు నిదర్శనమని ప్రజలు భావిస్తున్నారు. డైనమిక్ సిఎం జగనన్న రాబోయే ఎన్నికల్లో సిఎం జగనన్న రాబోయే ఎన్నికల్లో తిరువూరు (ఎస్సీ) నియోజకవర్గం నుండి పద్మజ్యోతికి అవకాశం కల్పించాలని తద్వారా వెనుకబడ్డ ఈ మెట్ట నియోజకవర్గం రెట్టింపు అభివృద్ధి జరుగుతుందని నియోజకవర్గ ఎస్టీ, ఎస్సీ, బిసి, మైనార్టీ వర్గాల ప్రజలు మహిళా నేత పద్మజ్యోతిపై విశ్వాసంతో ఉన్నారు.

## జగనన్న సురక్ష లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ

**కంచికచర్ల, జూలై 13, ప్రభాత'వార్త' :** కంచికచర్ల పంచాయతీ కార్యాలయ ఆవరణ, సచివాలయం-1 పరిధిలో గురువారం ఉప సర్పంచ్ వేమా సురేష్ బాబు అధ్యక్షతన నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, లబ్దిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఆ క్రమంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 99శాతానికి పైగా అర్హులైన పేదలందరికి ప్రభుత్వ పథకాలు అందిస్తూ, అందరికి మంచి జరగాలనే తపనతో అడుగులు వేస్తున్న ఇలాంటి ప్రభుత్వం దేశ చరిత్రలో ఎక్కడ కనరాదన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లుగా నాణ్యమైన విద్య వైద్యం రైతులు మహిళలకు కావలసిన పథకాలు అందిస్తూ, ప్రతి ఇంట్లో ఏ చిన్న సమస్యవున్నా పరిష్కరించాలనే దృఢ సంకల్పంతో ఈ జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏపి మరో శ్రీలంక అవుతుందన్న టిడిపి నేతలు మన సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయం, వాలంటరీ వ్యవస్థను ఎగతాళి చేసిన తమ మ్యానిఫెస్టోలో విడుదల చేస్తూ కాళ్లు అరిగేలా తిరిగినా పని చేయని టిడిపి వారే ఇప్పుడు 30 ఇళ్లకు ఒక వాలంటరీని నియమిస్తామని అనడం గమనార్హమన్నారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా ఎలాంటి సర్వీస్ చార్జీలు లేకుండా 11 రకాల సేవలు ఈ జగనన్న కార్యక్రమం ద్వారా అందించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వేల్పుల సునీత, ఎంపిపి షేక్ మలక్ బషీర్, ఎంపిటిసి సభ్యులు, వైసిపి మండల అధ్యక్షులు నన్నపనేని నరశింహారావు, మాడుగుల మధు, సొసైటీ చైర్‌పర్సన్ కాలవ పెద్దబాబు, ఎంపిడివో బాలశంకర్ డిప్యూటీ తహశీల్దార్ నాగుల్‌మీరా తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా హయాంలో గిరిజన తండా గ్రామాల్లో రూపురేఖలు మారుస్తాం

**.. ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి వెల్లడి**

**ఎ కొండూరు, జూలై 13, ప్రభాత'వార్త' :** ముఖ్యమంత్రి జగనన్న తిరువూరులో ఇటీవల జగనన్న విద్యాదీవెన కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి రూ.10కోట్లు కేటాయించారని అందులో రూ.2.5 కోట్లు కృష్ణారావుపాలెం మెయిన్ రోడ్డు నుండి కేశా, గ్యామా తండాలకు వెళ్లే 2.5 కిమీ రహదారికి అలాగే తండా గ్రామాల్లో రహదారులు, డ్రైనుల నిర్మాణానికి కేటాయిస్తున్నట్లు తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో గురువారం పర్యటించి కేశా, గ్యామా తండా గ్రామాల్లో కాలనీ ఇళ్ల నిర్మాణం, జలజీవన్ మిషన్ కింద తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ తండా గ్రామాల గిరిజనులు సాగు చేసుకుంటున్న అడవి భూములకు పట్టాలు మంజూరుకు కృషి చేస్తానని అలాగే ఎన్నికల ముందే ఈ తండా గ్రామాల్లో ప్రజల సమస్యలను పరిష్కరించి తండాల్లో మౌలిక వసతుల కల్పనకు యాక్షన్ ప్లాన్ ద్వారా రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే రక్షణనిధి గిరిజనులకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక సిఎం జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాల అమలును గిరిజనులకు బ్రోచర్ ద్వారా అవగాహన కల్పించి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) సర్పంచ్ జరబల జమలమ్మ, ఉప సర్పంచ్ షేక్ అమీన్, పెద్దబాబు, ఎంపిటిసి గుంటక శివారెడ్డి సిద్దం పద్మ, వెంకటేశ్వరరావు, జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా, వైసిపి నాయకులు ఎ.శ్రీనివాసరావు, చిమట రామకృష్ణ (రేజా), కె.వైకుంఠరావు, దాసరి సతీష్, పర్వతనేని చంద్రమోహన్‌రావు, బద్దు, సక్రు, జమలయ్య, చంద్రశేఖర్, మాజీ ఎంపిపి జె.దీప్లానాయక్, రామచంద్రాపురం, సర్పంచ్ ఎం సీతయ్య, మోర్ల సాంబశివరావు, పిఎసిఎస్ చైర్‌పర్సన్ గుర్రాల వెంకటరావు, ఎం.లక్ష్మయ్య, మండల పిఆర్‌ఎఇ సాంబశివరావు, విద్యుత్ ఎఇ నాగరాజు తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు ఎమ్మెల్యే పిఎస్ దద్దనాల రాంబాబు, రాష్ట్ర యాదవ కార్పోరేషన్ డైరెక్టర్ కాలసాని విజయలక్ష్మి (తిరువూరు), కాలసాని నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రటరీ జె.శోభన్ బాబు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహసారథులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## దేశమంతా మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తా.

**-టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**

**మంగళగిరి, జూలై 13, ప్రభాతవార్త :** మంగళగిరి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే దేశమంతా మంగళగిరి నియోజకవర్గం వైపు చూసేలా ప్రగతిపథంలో నడిపిస్తానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భరోసా ఇచ్చారు.ఉండవల్లి నివాసంలో గురువారం నారా లోకేష్ సమక్షంలో మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేతలు,కార్యకర్తలు టిడిపిలో చేరారు.ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తానుస్వల్ప తేడాతో ఓడిపోయినా నాలుగేళ్ళుగా నియోజకవర్గంలో ప్రజల కోసం 23సంక్షేమ పథకాలు-అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నానని తెలిపారు.ఆరోగ్యరథం,పెళ్ళికానుక,తోపుడుబండ్లు,



జలధార,కుట్టుమిషన్లు,వెల్డింగ్ మిషన్లు,పండుగ కానుకలు,చేనేతలు-స్వర్ణకారుల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత తనదేనన్నారు.మన రాష్ట్రంలో 175నియోజకవర్గాల్లో ఏ ఒక్క ఎమ్మెల్యే అయినా, ఓడిపోయిన వారైనా నేను చేసినట్లు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశారేమో కనుక్కోండని ప్రజలకు సూచించారు.మీరు రెండుసార్లు గెలిపించిన ఎమ్మెల్యే వల్ల మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? నేను చేసిన సంక్షేమంలో కనీసం 10శాతం అయినా చేశాడా అని ప్రశ్నించగా లేదంటూ జనాలు జవాబిచ్చారు.తనని గెలిపిస్తే పేదరికం లేని,ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు.నేను పాదయాత్రలో ఉన్నా మనసంతా మంగళగిరిపైనే ఉంటుందన్నారు.ప్రతీరోజు మంగళగిరి నియోజకవర్గం,ప్రజల బాగోగుల గురించి తెలుసుకుంటూనే ఉంటానన్నారు.ఎవరైనా కష్టంలో ఉన్నానని,సమస్య ఉందని మేసెజ్ పంపినా కూడా స్పందిస్తానని భరోసా ఇచ్చారు.వైకాపా పాలనలో అభివృద్ధి లేదని,ధరలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.యువత, మహిళలు,రైతులు,నిరుద్యోగుల కోసం చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు ప్రకటించారన్నారు.ప్రజలు ఆశీర్వదిస్తే తెలుగుదేశం ప్రభుత ్వం ఏర్పడి అందరి జీవితాలు బాగుపడతాయన్నారు.కోర్టు పని మీద జనచైతన్యయాత్ర యువగళం పాదయాత్రకి బ్రేక్ ఇచ్చి వచ్చిన లోకేష్ సమక్షంలో జాయినింగ్ కార్యక్రమాలు జాతరలా సాగాయి.వందలాది మంది వైకాపా వాళ్ళు తమ కుటుంబాలతో కలసి వచ్చి తెలుగుదేశం వెంటే తాముంటామంటూ నినదించారు.అందరికీ పసుపు కండువాలు కప్పి తెలుగుదేశంలోనికి లోకేష్ ఆహ్వానించారు.నేటి నుంచి మనమంతా టిడిపి కుటుంబసభ్యులమని,టిడిపి బలోపేతం కోసం శక్తివంచన లేకుండా పనిచేద్దామని పిలుపునిచ్చారు.పార్టీలో చేరినవారు,టిడిపి నేతలతో లోకేష్ సెల్ఫీలు దిగారు.

## గుంటూరు విజయవాడలో టర్టిల్ వాక్స్ కార్‌కేర్ స్టూడియోలు

**విజయవాడ, జూలై 13, ప్రభాత'వార్త' :** కార్‌కేర్ కంపెనీ టర్టెల్ వాక్స్ తమ కొత్త కో బ్రాండెడ్ కార్ కేర్ స్టూడియోలను ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, గుంటూరు పట్టణాలో జె'తో భాగస్వామ్యం చేసుకొని ప్రారంభించారు. అత్యాధునిక డిటైలింగ్ టెక్నాలజీలు అత్యున్నత అర్హత కలిగిన శిక్షణ పొందిన సేవా సిబ్బందితో కూడిన ఈ టర్టిల్ కేర్ స్టూడియో విస్తృత శ్రేణితో వృత్తిపరమైన వాహన నిర్వాహణ, పరిశుభ్రత కోసం వినియోగదారుల డిమాండ్‌లను తీర్చనుంది.

## పామాయిల్ పరిశ్రమలో తోడ్పాడుదారుగా సమాధాన్

**విజయవాడ, జూలై 13, ప్రభాత'వార్త' :** ఆంధ్రప్రదేశ్‌లోని సిహెచ్ పోతేపల్లిలో కొత్త సమాధాన్ కేంద్రాన్ని గోద్రెజ్ అగ్రోవెట్ లిమిటెడ్ ఈ.డి బుర్జెస్ గోద్రెజ్ ప్రారంభించారు. ఇది గోద్రేజ్ కంపెనీకి 6వ సమాధాన్ కేంద్రం కాగా, రెండు దశాబ్దాలుగా వ్యాపార కార్యకలాపాలకు ఉపాధి అవకాశాలకు మూలస్తంభంగా ఉన్న సిహెచ్ పోతేపల్లి వద్ద కంపెనీ మొదటి మిల్లు ఆయిల్ పామ్ రైతులకు విజ్ఞానం, సాధనాలు, సేవలు పరిష్కారాల యొక్క సమగ్ర ప్యాకేజీని అందించే వనస్టాప్ సొల్యూషన్ సెంటర్ సమాధాన్ పామాయిల్ పరిశ్రమలో కీలకమైన తోడ్పాటుదారుగా ఉండడమే లక్ష్యంగా తాజా వ్యవసాయ పద్ధతులు అవలంభించడం, ఉత్పాదకతను పెంచడంతో పాటు రైతులు తమ దిగుబడికి మెరుగ్గా రాబడిని పొందడంలో ఆయిల్ ఫామ్ రైతులకు సహాయం చేస్తుంది.

## జగనన్న సురక్ష'లో ప్రభుత్వ ఉచిత సేవలు వినియోగించుకోండి

**గంపలగూడెం, జూలై 13, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా గంపలగూడెం మండలం పెనుగొలను-1, అనుముల్లంక గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు నిర్వహించారు. పెనుగొలను-1లో ఎంపిపి గోగులమూడి శ్రీలక్ష్మి పాల్గొని వివిధ రకాల సర్టిఫికెట్లను అందచేసి, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న 11 రకాల సేవలను వినియోగించుకోవాలని కోరారు. 615 సర్టిఫికెట్లను అందచేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎంపిడివో వై.పిచ్చిరెడ్డి గ్రామ సర్పంచ్ సంగెపు లలిత, ఎంపిటిసి మెంబర్ వడ్డెబోయిన శ్రీను, మండల వైసిపి నాయకులు గోగులమూడి చెన్నకేశవరెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజలకు మరింత మెరుగైన సేవలు

### మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్

**తెనాలి, జులై 13, ప్రభాత వార్త :** జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలను ప్రభుత్వం ప్రజలకు చేరవ చేస్తుందని వివిధ రకాల ధృవీకరణ పత్రాలను కార్యాలయాల చుట్టూ తిరిగే శ్రమ లేకుండా అందించడం శుభపరిణామమని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఖాలేదా నసీమ్ అన్నారు. గురువారం పట్టణంలోని 5వ వార్డులో 3,13,14,27,28 వార్డుల పరిధిలో గల, ఎన్‌విఆర్ కాలనీ, చినరావూరు, చెంచుపేట ప్రాంత వాసులకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ ఛైర్‌పర్సన్ సయ్యద్ ఖాలేదా నసీమ్ 11విధములైన ధృవీకరణ పత్రాలను 1132మందికి అందజేశారు. ఈ సందర్భంగా ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హత గల ప్రతి పేదవానికి సంక్షేమం అందించడంతో పాటు, వివిధ సమస్యల పరిష్కారానికి అవసరమయ్యే 11రకాల సేవలను ప్రజల చెంతకే తీసుకువెళ్ళి వారికి ప్రయోజనం కలిగిచేలా చేయడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. వైస్ ఛైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలోనే ప్రతి ఇంటికి వెళ్ళి ఆ కుటుంబాలకు కావాల్సిన అవసరాలు తెలుసుకుని వారికి అవసరమైన సర్టిఫికెట్లను జగనన్న సురక్ష ద్వారా అందించే లక్ష్యం ఎంతో గొప్పదన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకపోతున్న వారు అర్హత కలిగిన వారు ఉంటే వారికి కూడా సంక్షేమం అందించడం జగనన్న సురక్ష ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎం.జస్వంతరావు, వార్డు కౌన్సిలర్లు ఆవుల వెంకట కోయట్య, కుర్రా సుజాత, దాసరి వీర వసంతరావు, యాతాటి అనిల్, బోయపాటి అరుణ, మున్సిపల్ సహాయ కమీషనర్ అనూష, రామచంద్రరావు, వైసిపి నాయకులు, వాలంటీర్లు, గ్రామ సచివాలయ సిబ్బంది, గృహసారధులు పాల్గొన్నారు.



## పాఠశాల స్థాయి విద్యార్థుల ఎగ్జిబిషన్ ఆసక్తిదాయకంగా ఉంది

### జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణశర్మ

**తెనాలి, జులై 13, ప్రభాత వార్త :** పాఠశాల స్థాయి విద్యార్థులు ప్రయోగాత్మకంగా ఎగ్జిబిషన్ ద్వారా తమ తెలివి తేటలను, సృజనాత్మకతను వెలుగులోకి తీసుకురావడంలో సహకరిస్తున్న ఉపాధ్యాయులు అభినందనీయులని ఎగ్జిబిషన్ స్టాల్ అంశాలు ఆసక్తి దాయకంగా ఉన్నాయని గుంటూరు జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ అన్నారు. స్థానిక రావి రవీంద్రనాథ్ నగర్‌లో గల ట్రైబల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో గురువారం ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మ సందర్శించారు. ప్రధానంగా స్టాల్స్ ద్వారా తడిచెత్త, పొడిచెత్త వేరు చేసే విధానం, దోమల పెరుగుదలను నియంత్రించే అంశాలు, ప్లాస్టిక్ వినియోగం వల్ల వచ్చే నష్టాలు, వ్యర్థాల నుండి అర్థవంతమైన ఆదాయ వనరులను పెంచుకునే అంశాలు స్టాల్స్ ద్వారా విద్యార్థులు ప్రదర్శించారు. ప్రదర్శనను తిలకించిన అసిస్టెంట్ కలెక్టర్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ నిర్మలాహెలెన్ మాట్లాడుతూ తడిచెత్త, పొడి చెత్తను రీ సైకిలింగ్ చేయడం ద్వారా మరలా తిరిగి వినియోగపడేలా మార్చవచ్చునన్నారు. దోమల నియంత్రణకు పలు సూచనలు చేశారు. డెంగ్యూ వంటి ప్రాణాంతక వ్యాధులు వాపించకుండా ప్రతి ఒక్కరూ తమ నివాసప్రాంతాల్లో దోమల నియంత్రణకు ఆరోగ్య సూత్రాలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో రెసిడెన్షియల్ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ బండి విజయ్‌కుమార్, 27,28సచివాలయ వార్డు హెల్త్ సెక్రటరీలు రజనీ, సి.హెచ్.సునీత, కార్యకర్తలు యశోధ, నాగలక్ష్మీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వై.లక్ష్మీనారాయణ, లక్ష్మీప్రసన్న, పి.విజయరాణి, ఎ.చింపిరయ్య, పి.వెంకటేశ్వర్లు, బండారు మల్లేశ్వరరావు, షేక్ రషీద్, షేక్ నవీన్, తదితరులు పాల్గొన్నారు.



## సంగంజాగర్లమూడిలో భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచారం

**తెనాలి, జులై 13, ప్రభాత వార్త :** రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాలుగా అన్ని వర్గాల ప్రజలను అన్ని విధాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలన నుండి విముక్తి లభించినపుడే ప్రజలకు భవిష్యత్‌పై గ్యారెంటీ లభిస్తుందని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రన్న మినీ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళుతూ తెలుగుదేశం శ్రేణులు భవిష్యత్ గ్యారెంటీ ప్రచారాన్ని గురువారం ప్రారంభించారు. మ్యానిఫెస్టోలను సూపర్ 6 పథకాలను ప్రజలకు వివరించారు. ముఖ్యంగా మహిళలకు దీపం పథకం ద్వారా సంవత్సరానికి 3సిలెండర్లు, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం, రక్షిత మంచినీరు, తల్లికి వందనం కార్యక్రమం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా, చదువుకునే వారు ఇంట్లో ఎంత మంది ఉంటే వారందరికి సంవత్సరానికి రూ.15వేలు ఆర్థిక సాయం వంటి పదకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షుడు కేసన కోటేశ్వరరావు, సీనియర్ తెలుగుదేశం నాయకులు వీరమాచనేని వెంకటేశ్వరరావు, సాయిరమేష్, శ్రీను, శంకర్, సూరయ్య, కిలారి అనిత, యనమల అనిత, కొండలు, రాజు, నాగేశ్వరరావు, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.



## పట్టణంలోని 5వ వార్డులో యువత భవిష్యత్‌కు గ్యారెంటీ ప్రచారం

**తెనాలి, జులై 13, ప్రభాత వార్త :** రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మహానాడులో ప్రకటించిన మినీ మ్యానిపెస్టో అంశాల్లో యువతకు ప్రాధాన్యం కల్పించే విధంగా ఉద్యోగ భద్రత దిశగా సంపదను సృష్టించి సంక్షేమాన్ని అందించే దిశగా, మహిళలకు విభిన్న పథకాల ద్వారా చేయూతనందించే దిశగా రూపొందించిన మ్యానిపెస్టో ప్రజలకు వివరిస్తూ టిడిపి నాయకులు యువత భవిష్యత్‌కు భరోసా కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు తాడిబోయిన హరిప్రసాద్, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాదల కోటేశ్వరరావు, డాక్టర్ వేమూరి శేషగిరిరావు, కౌన్సిలరు దివి అనిత, జొన్నాదుల మహేష్, కఠెవరం గిరి, అక్కిశెట్టి వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, ఎన్టీఆర్ జగన్, తవ్వా ప్రసాద్, రహంతుల్లా బేగ్, పినపాటి రవీంద్ర, ఆవుల చక్రవర్తి, కోగంటి వెంకటేశ్వరరావు, కొర్రపాటి శ్రీనివాసరావు, యల్లంకి సాంబశివరావు, మీనాకుమారి పాల్గొన్నారు.



## కొల్లిపర మండలంలో ట్రిపుల్ ఐటికి ఐదుగురు విద్యార్థులు ఎంపిక

**కొల్లిపర,జూలై 13 ప్రభాతవార్త:** 10 తరగతిలో విద్యనభ్యసించిన 5 గురు విద్యార్థినీ,విద్యార్థులకు త్రిపుల్ ఐటీలో స్థానం దక్కించుకున్నారని ఎంఈఓ సాల్మన్‌రాజు తెలిపారు. గురు వారం స్థానిక విద్యాభవనంలో జరిగిన సమావేశంలో సాల్మన్‌రాజు మాట్లాడుతూ మండలంలోని మున్నంగి,కొల్లివర,అత్తోట జిల్లా పరిషత్ పాఠశాలల విద్యార్థులు త్రిపుల్ ఐటీ సీటులు దక్కిన వారిలో ఉన్నారన్నారు.కొల్లిపర హైస్కూల్‌కు చెందిన నీలా రజిత,ఎ.వి.బ్లెస్సీ,మున్నంగి హైస్కూలుకు చెందిన ఎన్.శైలజ,పి.షాహిన,అత్తోట హైస్కూలుకు చెందిన ఎ.గోవర్ధననాయుడు 10 వ తరగతిలో మంచి మార్కులు సాధించటంతో త్రిపుల్ ఐటికి ఎంపిక అయ్యారన్నారు.త్రిపుల్ ఐటీకి ఎంపిక అయిన వారిని రెండ ఎంఈఓ షూన్సిలత,ప్రధానోపాధ్యాయుడు ఈదా సాంబిరెడ్డి,అప్పారావు,వై.భారతి,ఉపాధ్యాయులు,తోటి విద్యార్థులు అభినందించారు.



## తాడేపల్లిలో 2వేల రూపాయల నోట్ల మార్పిడి దందా

**తాడేపల్లి, జూలై 13, ప్రభాతవార్త :** రూ.80లక్షలు రూ.500నోట్లిస్తే రూ.1కోటి 2వేల రూపాయల నోట్లు ఇస్తాం అంటూ టోకరా. 2వేల రూపాయల నోట్ల ఆశ చూపి ఫేక్ కరెన్సీతో బురిడి కొట్టించిన తాడేపల్లి గ్యాంగ్.సీతానగరం కేంద్రంగా నోట్ల మార్పిడికి సెకెచ్ విజయవాడలోని ఓ పాన్‌షాప్‌వద్ద ఫేక్ కరెన్సీ సేకరించిన ముఠా సభ్యులు,కేటుగాళ్ళ చేతిలో రూ.1కోటి నుంచి రూ.2కోట్ల రూపాయలకు మోసపోయిన ఓ మాజీ మంత్రికి చెందిన బంధువులు,మంగళగిరి ఎన్నారై జంక్షన్ వద్ద నోట్ల మార్పిడికి (ర్యాప్) పాల్పడిన ముఠా..బ్లాక్ మనీ కావడంతో పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు బాధితులు వెనుకంజ,నగదు పంపకాల్లో ముఠా సభ్యుల మధ్య విభేధాలు రావడంతో గుట్టు రట్టు.పోలీసుల అదుపులో ముఠా నాయకుడు..పరారీలో ముఠా సభ్యులు.గత కొంతకాలంగా సీతానగరం కేంద్రంగా గోల్డ్,క్యాష్ మోసాలు(ర్యాప్) లకు పాల్పడుతున్న ముఠా.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

## దోపిడి ప్రభుత్వాన్ని పారద్రోలాలి

### - మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు,జూలై 13,ప్రభాతవార్త:** రాష్ట్రంలో సాగుతున్న దోపిడి ప్రభుత్వాన్ని పారద్రోలాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ అన్నారు. మండల పరిధిలోని తాళ్ళపాలెం గ్రామంలో గురువారం ఇదేం ఖర్మ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేశారన్నారు. వివిధ రకాల పన్నులుపెంచి సామాన్యుని నడ్డివిరించిందన్నారు. ఇదే ప్రభుత్వం కొనసాగితే రానున్న కాలంలో అనేక ఇబ్బందులు ప్రజలు ఎదుర్కోక తప్పదన్నారు. ప్రజలంతా ఆలోచన చేయాలన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రజానీకం వైకాపాకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. 2024లో టిడిపి గెలుపు ఖాయమని, టిడిపి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లమూడి బాబూరావు, బొర్రు రామారావు, మాదల వెంకటేశ్వరరావు, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో సాయి సత్యవ్రతాలు

**పొన్నూరు, జూలై 13,ప్రభాతవార్త:** పట్టణంలోని సాయినగర్‌లో వేంచేసియున్న శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో ఏకాదశి, గురువారాన్ని పురస్కరించుకొని సాయి సత్యవ్రతాలు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కుంకుమార్చనలు నిర్వహించారు. సాయి సత్యవ్రతాలు ఆచరిస్తే ఈతి బాధలు తీరుతాయని, ఎలాంటి ఆపదలు చుట్టముట్టవని భక్తుల విశ్వాసం. మహిళా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అత్యంత భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులందరికీ తీర్థప్రసాద వినియోగం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ షిరిడి సాయి సేవా మండలి ఛైర్మన్ ఎఆర్‌కెఎస్టీ సాయి మాట్లాడుతూ ప్రతి నెలా ఏకాదశి రోజున ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ పూజాధికార్యక్రమాల్లో పాల్గొని మందిరం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఛైర్మన్ ఎఆర్‌కెఎస్టీ సాయి ఆధ్వర్యంలో సభ్యులు ఏర్పాట్లు చేశారు.



## సంగం డెయిరీని సందర్శించిన కరీంనగర్ డెయిరీ

**పొన్నూరు,జూలై 13,ప్రభాతవార్త:** కరీంనగర్ మిల్క్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్, రాజన్న సిరిసిల్ల జిల్లా, అగ్రహారం పాలశీతలీకరణ కేంద్రము పరిధిలోని మిల్క్ ప్రొడ్యూసర్ ఇనిస్టిట్యూషన్ అధ్యక్షులు జికా ప్రాజెక్ట్ కింద రెండు పర్యటనలో భాగంగా సంగం డెయిరీని సందర్శించారు. సందర్శనలో భాగంగా గురువారం కొత్తరెడ్డిపాలెం మిల్క్ ప్రొడ్యూసర్స్ వెల్ఫేర్ సొసైటీని సందర్శించారు.అనంతరం మిల్క్ చిల్లింగ్ సెంటర్ వేజండ్లను కూడా సందర్శించారు. సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సంగం డెయిరీ ప్రగతిని వివరించారు. జనరల్ మేనేజర్ కొల్లి వెంకటేశ్వరప్రసాద్ మాట్లాడుతూ కంపెనీలోని పాల సేకరణ తదితర అంశాలపై వివరాలను వారికి తెలిపారు. డాక్టర్ యన్.శివరామకృష్ణ మాట్లాడుతూ జాతి ఉన్నతీకరణలో భాగంగా అమలవుతున్న పథకాలు, వాటి విధివిధానాలను గురించి, సమీకృత దాణా, పశుగ్రాసం వాటి జాతులు తదితర విధానాలను వివరించారు.డాక్టర్ చైతన్య పశువుల యొక్క ఆరోగ్యం, పశుపోషణలో అందిస్తున్న విధానాలను వివరించారు. ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ వివిఎస్ఎన్ ప్రసాద్ సంగం డెయిరీ స్థాపన,, విస్తరణ, డివిసి కల్చర్డ్ బ్లాక్ గురించి వివరించారు.జనరల్ మేనేజర్ రవీంద్ర మాట్లాడుతూ డెయిరీకి వచ్చినటువంటి లాభాలలో ధరల వ్యత్యాసం కింద రైతులకు అందజేస్తున్న బోనస్ తదితర స్కీముల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలోడెయిరీ మేనేజర్ పి.ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.



## మున్నంగిలో జగనన్న సురక్ష కార్యక్రమం

**కొల్లిపర,జూలై 13 ప్రభాతవార్త:** అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించే ప్రక్రియే జగనన్న సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని తహశీల్దార్ నాంచారయ్య అన్నారు.గురువారం మండల పరిధిలోని మున్నంగిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది.ఎంపిడిఓ చంద్రమోహన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాంచారయ్య మాట్లాడుతూ 11 రకాల సేవలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు.అనంతరం సర్పంచ్‌లు వేమూరు దీనమ్మ.జ్యోతుల బాగ్యమ్మ,ఉప సర్పంచ్ ఆళ్ళ శివనాగిరెడ్డి,హౌసింగ్ ఏఈ సుబ్బారావు,వివిధ శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పేద ప్రజలకు శ్రీరామరక్ష..జగనన్న సురక్ష...

### -ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి

**మంగళగిరి, జూలై 13, ప్రభాతవార్త :** జగనన్న సురక్ష పేద ప్రజలకు శ్రీరామరక్ష వంటిదని ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి అన్నారు.గురువారం నగరంలోని టిటిడి కళ్యాణమండపం ఆవరణలో ద్వారకానగర్,ఇందిరానగర్ సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి చిరంజీవి ముఖ్యఅతిధిగా పాల్గొని పలువురు లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అర్హత ఉండి పొరపాటు ఎక్కడైనా మిగిలిపోయిన అర్హులను కూడా తలుపుతట్టి మరీ మంచి చేసే కార్యక్రమమే జగనన్న సురక్ష అన్నారు.పేద లబ్ధిదారులకు ప్రభుత్వ సేవలు,ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగులు,వాలంటీర్లు ప్రజాప్రతినిధులు,గృహసారధులందరూ నేరుగా లబ్ధిదారుల దగ్గరికి వెళ్ళడమే జగనన్న సురక్ష కార్యక్రమం అన్నారు.గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమం జూలై 1 నుంచి నిర్వహించడం జరుగుతుందని అర్హులై ఉండి ఏ ఒక్కరూ కూడా నాకు ఈ సేవలు అర్హత ఉండి అందలేదంటే అలాంటి వారిని జల్లెడ పట్టి వారికి కావలసిన డాక్యుమెంటేషన్ కోసం చేయి పట్టుకొని నడిపిస్తూ వారికి మంచి చేసే కార్యక్రమమే జగనన్న సురక్ష కార్యక్రమం అన్నారు.వివిధ రకాల సర్టిఫికేట్లు ఈ కార్యక్రమంలో జారీ చేయడం జరుగుతుందని,అందులో భాగంగా ఆదాయ,కుల,జన్మతిధి,కొత్త రేషన్‌కార్డు,ఆధార్‌కార్డులో మార్పులు చేర్పులు చేయడం జరుగుతుందన్నారు.ఎలాంటి సేవా రుసుం లేకుండానే 11రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నట్లు ఆప్కో ఛైర్మన్ గంజి చిరంజీవి స్పష్టంచేశారు.కార్యక్రమంలో అడిషనల్ కమీషనర్ హేమామాలిని,అసిస్టెంట్ కమీషనర్ వి.లక్ష్మీపతిరావు,డిప్యూటీ తహసీల్దార్ రమణరాజు,రెవెన్యూ అధికారి బాబూరావులతోపాటు పలువురు నగరపాలక,సచివాలయ సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.



## రేవేంద్రపాడుకి చెందిన ఓ కుటుంబానికి పారేపల్లి మహేష్ సాయం

**మంగళగిరి, జూలై 13, ప్రభాతవార్త :** విజయ హెల్త్ కేర్ ట్రస్టు బీసీ సంక్షేమ సంఘం సంయుక్తాధ్వర్యంలో రేవేంద్రపాడుకు చెందిన సముద్రం రాధ అను నిస్సహాయులకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు ట్రైసైకిల్ బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ అందజేశారు.మంగళగిరికి చెందిన వెనిగళ్ళ సతీష్‌కుమార్ ట్రై సైకిల్ కి ఆర్థిక సాయం అందించారని మహేష్ తెలిపారు.రేవేంద్రపాడు గ్రామం మర్రిచెట్టు సెంటర్లో నిస్సహాయ స్థితిలో తినడానికి తిండి లేక ఆర్థిక ఇబ్బందులతో అలమటిస్తున్న ఒక ముసలి అవ్వ ఆమె మనుమరాలు,(సముద్రం/రాధ) యొక్క ఇబ్బందిని రేవేంద్రపాడు గ్రామ వాలంటీర్ ద్వారా విజయ హెల్త్ కేర్ ట్రస్టుకు సమాచారం తెలుసుకొని విజయ హెల్త్‌కేర్ సభ్యులు సంక్షేమ సంఘం సభ్యులు హుటాహుటిన ఆ కుటుంబానికి ట్రై సైకిల్ నిత్యావసర సరుకులు అందించడమే కాకుండా వారి కుటుంబాన్ని బీసీ సంక్షేమ సంఘం సభ్యులు అడాప్ట్ చేసుకోవడం జరిగిందని పారేపల్లి మహేష్ తెలిపారు.కార్యక్రమానికి బిసి సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ విజయ హెల్త్‌కేర్ ట్రస్ట్ ఫౌండర్ కాగితాల స్వాతి గౌడ్,ఆలా శివాజీ,తిరువీధులు కిరణ్,ఉడత శ్రీనివాస్,మాదు నాగదుర్గ,మాదు వెంకటేశ్వరరావు,రాజేశ్వరీ,సునీత,నాగబాబు,మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ట్రిపుల్ ఐటికి నూతక్కి జెడ్పి హైస్కూల్ విద్యార్థిని ఎంపిక

**మంగళగిరి, జూలై 13, ప్రభాతవార్త :**

మంగళగిరి - తాడేపల్లి కార్పొరేషన్ పరిధి నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 10వ తరగతి పూర్తిచేసిన విద్యార్థిని ప్రతిష్టాత్మకమైన నూజివీడు ట్రిపుల్ ఐటికి ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం రాజీవ్‌రత్న గురువారం తెలిపారు.తమ ఉన్నత పాఠశాల్లో 2022-23విద్యాసంవత్సరంలో నిర్వహించిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన బి.అమూల్య(577),నూజివీడు ట్రిపుల్ ఐటి సీటు సాధించినట్లు తెలిపారు.ట్రిపుల్ ఐటిలో సీటు సాధించిన విద్యార్థి అమూల్యకు ఉపాధ్యాయులు బి.శ్రీనివాసరావు,టి.రాజారెడ్డి,మదన్మోహన్,జేమ్స్ వాణి,గీతా వాణి,లక్ష్మీలు అభినందనలు తెలిపారు.



## 'సితార కలెక్షన్' ఆవిష్కరణ

**విజయవాడ, జూలై 13, ప్రభాతవార్త:**

సిటీ వేదికగా పిఎంజె జ్యూవెల్స్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా రూపొందించిన సిఎంజె సిగ్నేచర్ లెక్షన్ సితారను ఆవిష్కరించింది. ముఖ్యఅతిథిగా దేవినేని అనుపమ ప్రారంభించారు. ఈసందర్భంగా ఇక్కడి గేట్‌వేలో ఎం జ్యూవెల్స్ కూడ ఈనె 13 నుంచి 15వరకు అతిపెద్ద వివాహ ఆభరణాల ప్రదర్శన జరుగుతుందని తెలిపారు.

## గుంటూరు కేర్‌వెల్‌లో ఉచిత మెడికల్ క్యాంప్

**గుంటూరు కల్చరల్, జూలై 13, ప్రభాతవార్త :**

స్థానిక గుంటూరువారితోట 7వలైనులోని కేర్‌వెల్ హాస్పటల్ గుంటూరు పరిసర ప్రాంతాల్లో పేదలకు లివర్ సమస్యలపై ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి సేవలు చేస్తున్నట్లు దయాబెటాలజిస్ట్,గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్ ప్రముఖ డాక్టర్ నాగూర్ భాష తెలిపారు.ఈ ఉచితవైద్య శిబిరం హాప్పటల్ ఆవరణలోనే 15న మధ్యాహ్నం 2నుంచి సాయంత్రి 5గంటల వరకు జరుగుతుందని తెలిపారు.దాదాపుగా ఒక్కో పేషంట్‌కు సుమారు రూ.10వేల విలువచేసే ఫైబ్రో స్కాన్ ద్వారా వారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని పేదలు ఉపయోగించుకోవాల్సిందిగా కేర్‌వెల్ హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ షేక్ గౌస్‌భాషా తెలిపారు.వైద్య పరీక్షలు చేయించుకునేవారు 8341713713, 9854757999 ఫోన్ నంబర్లలో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని గౌస్‌భాషా పేర్కొన్నారు.

## మునుమాక రైల్వే స్టేషన్ తనిఖీ చేసిన డిఆర్ఎం

**గుంటూరు, జూలై 13, ప్రభాతవార్త :**

గుంటూరు డివిజన్ పరిధిలోని నరసరావుపేట మరియు సంతమాగులూరు మధ్య మునుమాక స్టేషన్ ఉంటుంది.అయితే నిత్యం మునుమాక స్టేషన్‌లో గూడ్స రైలు నుండి ఎరువులు లోడింగ్ అన్‌లోడింగ్ జరుగుతుంది. అయితే నరసరావుపేట రాష్ట్ర అధికారులతోను, ఎరువుల వ్యాపారులతో సమావేశం నిర్వహించారు.సమావేశంలో మునుమాక స్టేషన్ రైల్వే అండర్ బ్రిడ్జి పనులు 21రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.అండర్ బ్రిడ్జిపూర్తవడం వల్ల లోడింగ్ మరియు అన్‌లోడింగ్ పనులు సజావుగా జరగడానికి బాగుంటుందన్నారు.ఇందులో రైల్లే డిఆర్ఎమ్ రామకృష్ణ,శ్యామ్ ప్రసాద్ జాయింట్ కలెక్టర్ నరసరావుపేట / శేషిరెడ్డి ఆర్‌డిఓ నరసపావుపేట డిస్ట్రిక్ట్ వ్యవసాయ అధికారి మస్తానమ్మ తదితరులు ఉన్నారు.



## ఇంటర్‌లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థ సన్మానం

**గుంటూరు, జూలై 13, ప్రభాతవార్త :**

గుంటూరులో వివిధ కాలేజీల్లో జూనియర్ ఇంటర్మీడియట్ చదవి ఏప్రిల్ నెలలో ప్రకటించిన ఫలితాల్లో ప్రతిభ చూపించిన విద్యార్థినీ విద్యార్థులను ప్రముఖ విద్యాసంస్థ మాస్టర్‌మైండ్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించి వారిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో జూలై 16, ఆదివారం సాయంత్రం 5గంటలకు బ్రాడీపేటలోని 4/11లోని బాలాజీ క్యాంపస్‌లో ప్రతిభా పురస్కారాలు అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మట్టుపల్లి మోహన్ తెలిపారు.కార్యక్రమానికి వచ్చే విద్యార్థులు గుర్తింపు కార్డు (ఆధార్ కార్డు/కాలేజీ ఐడి కార్డు) జూనియర్ ఇంటర్‌లో సాధించిన మార్కుల జాబితా తీసుకొని రావాలన్నారు.విద్యార్థులు ఉచిత రిజిస్ట్రేషన్‌కు ఫోన్ నెంబర్ 8978180847 లేదా 9248722218లలో సంప్రదించాలన్నారు.కార్యక్రమానికి హాజరయ్యే విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు సర్టిఫికేట్‌తోపాటు నగదు బహుమతి ఇవ్వనున్నట్లు మోహన్ తెలిపారు.విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై ఈ సదవాకాశాన్ని వినియోగించుకొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మోహన్ కోరారు.



## ఏపిఎన్ఎస్ఏ అధ్యక్షురాలిగా డాక్టర్‌విజయ బాధ్యతల స్వీకారం

**గుంటూరు, జూలై 13, ప్రభాతవార్త :** ఏపి న్యూరో సైంటిస్ట్స్ అసోసియేషన్ (ఏపిఎన్ఎస్ఏ)రాష్ట్ర అధ్యక్షురాలిగి గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత,సీనియర్ న్యూరాలజిస్ట్ డాక్టర్ పమిడిముక్కల విజయ బాధ్యతలు స్వీకరించారు.ఈనెల 9వ తేదిన కర్నూల్ జిల్లాలో జరిగిన ఏపి న్యూరోకాన్ రాష్ట్ర సదస్సులో డాక్టర్ విజయ సంఘ రాష్ట్ర అధ్యక్షురాలిగా బాధ్యతలు స్వీకరించారు.ఉమ్మడి ఏపిలో 1994లో న్యూరాలజిస్టులు,న్యూరో సర్జన్ల చే ఎపిఎన్ఎస్ఏ స్థాపించబడింది .సంఘంలో 655మంది న్యూరో స్పెషలిస్టులు ఉన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ విజయ మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా నేడు అన్నీ వయస్సుల వారిలో నాడీ వ్యవస్థ సంబంధిత రుగ్మతలు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.ప్రపంచ వ్యాప్తంగా సంభవించే మరణాల్లో బ్రెయిన్ స్ట్రోక్ రెండవ ప్రధాన కారకంగా నిలుస్తుందన్నారు.బ్రెయిన్ స్ట్రోక్‌తో ప్రతి ఏటా 90లక్షల మంది మరణించడం అత్యంత భాదాకరమని ఆవేదన వ్యక్తంచేశారు.అభివృద్ధి చెందుతున్న దేశాల్లో బ్రెయిన్ స్ట్రోక్,మైగ్రేయిన్,డీ మెన్షియా,ఎపిలెప్సీ,మెనింజైటిస్ సమస్యలు పెరిగిపోతున్నాయన్నారు.మహిళలు,పిల్లలు ఎక్కువగా ప్రభావితమవుతున్నారని వివరించారు.నరాల ంబంధిత వ్యాధుల పట్ల ప్రజల్లో అవగాహన లేమి,జీవనశైలి మార్పులు,ముందస్తు జాగ్రత్తలు తీసుకోక పోవడంతో ప్రాణాంతకమయ్యే ప్రమాదముందని హెచ్చరించారు.ఏపిఎన్ఎస్ఏ ఆధ్వర్యంలో ప్రజల్లో నరాల సంబంధిత వ్యాధులపై ప్రభుత్వ సంస్థలు,స్వచ్ఛంద సేవా సంస్థల భాగస్వామ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చెప్పారు.ఏపిఎన్ఎస్ఏ రాష్ట్ర నూతన అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ విజయను నగరంలోని పలువురు వైద్యులు అభినందనలు తెలిపారు.



## ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో కేటీఎస్ విద్యార్థుల ప్రతిభ

### విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే పీఆర్కే



**మాచర్ల, జూలై 13 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌కు చెందిన విద్యార్థులు గతేడాది నిర్వహించిన ఒలింపియాడ్ టాలెంట్ టెస్ట్‌లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. వివిధ తరగతులకు చెందిన రుత్వీకారెడ్డి, భువన్‌వర్లీ ఆశ్వంత్, శివాని, జోవితాశ్రీ, దీక్షిత్‌రెడ్డి, లీలాగోపిచంద్, నాగసుశాంత్, వెంకటేశ్వర్లు ప్రతిభ కనబరిచిన వారిలో ఉన్నారు. ఈ విద్యార్థులను గురువారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతురావు, ఇన్‌చార్జిలు గౌరి, నాగజ్యోతి, బాజీ, శ్రీలక్ష్మిరెడ్డి, అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ వైస్ చైర్మన్‌గా ఏసోబు

### నియామక పత్రం అందించిన వెంకట్రామిరెడ్డి



**మాచర్ల, జూలై 13 ప్రభాతవార్త:** మాచర్ల పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక జరిగింది. ఈ ఎన్నికను వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల యూత్ జోనల్ ఇన్‌చార్జి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి పర్యవేక్షించారు. వైస్ చైర్మన్ పదవికి 18వ వార్డు కౌన్సిలర్ మాచర్ల చిన ఏసోబు పేరును 27వ వార్డుకు చెందిన మదార్‌సాహెబ్ ప్రతిపాదించారు. 17వ వార్డు కౌన్సిలర్ పోలూరి నరసింహారావు ఈ పేరును బలపరిచారు. కౌన్సిలర్లు అంగీకారంతో ఏసోబు ఎన్నిక ఏకగ్రీవమైంది. అనంతరం వెంకట్రామిరెడ్డి, ఏసోబును దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఏసోబు వైసీపీ కార్యాలయానికి చేరుకొని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో అద్దెయ్య, మున్సిపల్ చైర్మన్ తురకా కిషోర్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## నేడు కంటి వైద్య శిబిరం

**మాచర్ల, జూలై 13 ప్రభాతవార్త:** పట్టణంలోని శ్రీవాసవీ వృద్ధాశ్రమంలో శుక్రవారం నంద్యాలకు చెందిన శాంతిరామ్ మెడికల్ కళాశాల, జనరల్ హాస్పిటల్ ఆధ్వర్యాన ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నారు. కంటి సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు ఒరుగంటి చెన్నకేశవరావు, పందిరి నరసింహారావు, ముప్పవరపు నాగార్జున కోరారు. కంటి పరీక్షల అనంతరం శస్త్ర చికిత్సలకు తోడ్పాటు అందిస్తారన్నారు.

## ఎంఈవోగా కాంతారావు బాధ్యతలు స్వీకరణ



**కారంపూడి, జూలై 13 ప్రభాతవార్త:** కారంపూడి ఎంఈవోగా కాంతారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. మాచర్ల మండలం విజయపురిసౌత్‌లోని ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తూ ఉద్యోగోన్నతిపై కాంతారావు ఇక్కడకు వచ్చారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి ఎంఈవోగా వేముల నాగయ్య ఇక్కడ బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే కారంపూడి 1 ఎంఈవోగా రవికుమార్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం వీరు ఉపాధ్యాయులతో పలు విషయాలపై చర్చించారు. వీరిని మండల విద్యావనరుల కేంద్రంలో అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటకోటయ్య, బిక్షమయ్య, యాకసిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిపోతున్న కలపను స్వాధీనం చేసుకున్న అటవీ శాఖాధికారులు

### సూత్రధారిగా అటవీ శాఖాధికారి



**కారంపూడి, జూలై 13 ప్రభాతవార్త:** ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడు అన్న చందాన అటవీ శాఖలో పనిచేసే ఉద్యోగి అక్రమ కలపకు అడ్డాగా ఉన్నారు. మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలోని గురజాల రోడ్లో వివిధ ప్రాంతాల నుంచి కలపను తీసుకొచ్చి అక్కడి నుంచి లారీల ద్వారా ఎలాంటి బిల్లులు, అధికారుల అనుమతి లేకుండా తరలిస్తున్న వైనం గురువారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి ఫారెస్ట్ ఉద్యోగి కోటేశ్వరరావుతో గత కొన్ని సంవత్సరాలుగా అక్రమ వ్యాపారం చేస్తున్నారు. లక్షల రూపాలయ సంపదను తరలింపు జరగడంతో కారంపూడికి చెందిన అటవీశాఖ సిబ్బంది అమీర్‌జాని, లక్ష్మానాయక్, వీఆర్వో కోటేశ్వరరావు ప్రాంతానికి చేరుకొని లక్షల రూపాయల సంపదకు అడ్డుకట్ట వేశారు. ఒప్పిచర్ల అటవీ ప్రాంతం దుర్గి మండల పరిధిలో ఉండడంతో ఆ ప్రాంత సెక్షన్ ఆఫీసర్ వెంకయ్య అక్రమంగా తరలిస్తున్న కలప లారీని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేస్తున్నట్లు విలేకరులకు తెలిపారు. కలప అక్రమంగా తరలించడం చట్టరీత్యా నేరమన్నారు. అటవీ, రెవెన్యూ అధికారుల అనుమతితోనే కలపను తరలించాలే తప్ప సొంత నిర్ణయాలతో తరలిస్తే ఉపేక్షించేది లేదని అటవీ శాఖాధికారులు తెలిపారు.

## అభివృద్ధి దిశగా వైకాపా ప్రభుత్వం

### : ఎమ్మెల్యే పీఆర్కే



**కారంపూడి, జూలై 13 ప్రభాతవార్త:** అభివృద్ధి దిశగా వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పేటసన్నిగండ్ల పోతురాజుగుట్టలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. మాజీ సర్పంచ్ సాహితిప్రియ, ఉన్నం గిరిల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే పీఆర్కే ఈ కార్యక్రమం చేపట్టారు. 150 రోజులు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గడిచిన సందర్భంగా ఎమ్మెల్యే పీఆర్కే కేక్‌ను కట్ చేశారు. ప్రభుత్వం నుంచి లబ్ధిపొందిన లబ్ధిదారులకు ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. వైసీపీ ప్రభుత్వం హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందన్నారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే పీఆర్కేకు వైసీపీ నేతలు ఘన స్వాగతం పలికారు. మహిళలు హారతులిచ్చి తిలకం దిద్దారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జవ్వాజి నాగేంద్రం, ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, వైసీపీ మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, గాడిపర్తి పూర్ణయ్య, మాచర్ల ఏడుకొండలు, చీతిరాల వెంకట కోటేశ్వరరావు, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, ఎంపీడీవో శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్ యాదవ్, ఈవోపీఆర్డీ సత్య ప్రసాద్, కార్యదర్శి కసిన్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## క్లాస్‌రూంలో విద్యార్థిని మృతి

**మాచర్ల క్రైం, జూలై 13 ప్రభాతవార్త:** పదో తరగతి చదువుతున్న ఓ విద్యార్థిని క్లాస్‌రూంలోనే మృతిచెందిన సంఘటన మాచర్ల పట్టణంలో జరిగింది. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో ఆలేటి సలోమి (15) పదో తరగతి చదువుతోంది. మండలంలోని జమ్మలమడక గ్రామానికి చెందిన మరియదాసు, రమణ దంపతుల కుమార్తె అయిన సలోమి రోజూ మాదిరిగానే పాఠశాలకు చేరుకుంది. మధ్యాహ్నం భోజనం చేస్తుండగా అస్వస్థకు గురై ఒక్కసారిగా తరగతి గదిలోనే కుప్పకూలిపోయింది. తోటి విద్యార్థినులు ఎంత పిలిచినా సలోమి ఉలుకు పలుకు లేకుండా పడి ఉండడంతో వారు ఉపాధ్యాయులకు సమాచారం అందించారు. వారు సలోమిని పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా, అప్పటికే మృతిచెందిందని వైద్యులు తెలిపారు. దీనిపై ఎటువంటి కేసు నమోదు కాలేదు.


# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## వాలంటీర్ల సేవలు అమూల్యమైనవి

### : ఎమ్మెల్యే గోపిరెడ్డి



**రొంపిచర్ల, జూలై 13 ప్రభాతవార్త :** సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను నేరుగా ఇళ్ళ వద్దకు వెళ్ళి ప్రజలకు అందించే వాలంటీర్ల సేవలు ఎంతో అమూల్యమైనవని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని బుచ్చిపాపన్నపాలెం గ్రామంలో జగనన్న సురక్ష సభా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామంలో సంక్షేమ పథకాల ద్వారా రూ.14.48 కోట్లు లబ్ధిదారులకు అందజేశామన్నారు. గ్రామాభివృద్ధి కొరకు రూ.6.17 కోట్లతో సి.సి.రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు, నూతన సచివాలయం, రైతు భరోసా కేంద్రం నిర్మించడం జరిగిందన్నారు. జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా దరఖాస్తు చేసుకున్న కొద్ది రోజుల్లోనే అర్జీలను పరిశీలించి తక్షణమే ధృవీకరణ పత్రాలను అందజేస్తున్నామని ఆయన వివరించారు. గతంలో ఏవైనా సర్టిఫికెట్లు, కొత్త రేషన్‌కార్డులు, పెన్షన్లు కావాలంటే జన్మభూమి కమిటీలు, దళారుల చుట్టూ ప్రదక్షిణాలు చేయాల్సి వచ్చేదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పిల్లి ఓబుల్‌రెడ్డి, నాయకులు పచ్చవ రవీంద్ర, రామకృష్ణ, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

## పాఠశాలల యాజమాన్యం, బస్సు డ్రైవర్లతో డీఎస్పీ సమావేశం



**నరసరావుపేట, జూలై 13 ప్రభాతవార్త :** పాఠశాలల యాజమాన్యం, బస్సు డ్రైవర్లతో డీఎస్పీ కె.వి.మహేష్ గురువారం సమావేశమయ్యారు. స్థానిక డీఎస్పీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశానికి డీఎస్పీ కె.వి.మహేష్‌తో పాటు సి.ఐ.లు భక్తవత్సలరెడ్డి, కె.అశోక్‌కుమార్, ఎస్.ఐ.లు బాలనాగిరెడ్డి, ట్రాఫిక్ సి.ఐ. రాంబాబు తదితరులు పాల్గొని మాట్లాడారు. పట్టణ, రూరల్ పరిధిలో బస్సులు నడుపుతున్న పాఠశాలల యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలల యాజమాన్యాలతో ప్రత్యేక సమావేశాన్ని రోడ్డు ప్రమాదాల నివారణకు ఏర్పాటు చేశామన్నారు. తప్పనిసరిగా ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. చిన్నారులను ఇంటి నుండి స్కూల్‌కి, స్కూల్ నుండి ఇంటికి తీసుకెళ్ళే క్రమంలో అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం తగదన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా అందుకు పూర్తి బాధ్యతను పాఠశాలల యాజమాన్యాలు భరించాల్సి ఉంటుందన్నారు. పాఠశాలలతో పాటు జూనియర్, డిగ్రీ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశాలల యాజమాన్యాలు నిబంధనలను పాటించాలన్నారు. ప్రత్యేకంగా నరసరావుపేట కేంద్రంగా ఉన్న విద్యాసంస్థలకు చిలకలూరిపేట, వినుకొండ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ళ తదితర ప్రాంతాల నుండి విద్యార్థులను క్షేమంగా తీసుకువచ్చేందుకు పోలీస్ యంత్రాంగం సూచించే సలహాలు తప్పనిసరిగా పాటించాలని డీఎస్పీ కె.వి.మహేష్ తెలియజేశారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

### మునిసిపల్ చైర్మన్ కిషోర్



**మాచర్ల, జూలై 13 ప్రభాతవార్త:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ తురకా కిషోర్ అన్నారు. పట్టణంలోని పదో వార్డు సచివాలయంలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా అధికారులు ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను తెలుసుకొని తక్షణమే వాటిని పరిష్కరిస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదన్నారు. నూరుశాతం అర్హులకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అందాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. అలాగే వెల్దుర్తి మండలంలోని శిరిగిరిపాడు గ్రామంలో కూడా అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో పోలూరి నరసింహారావు, ఎర్రాకుల సిద్ధమ్మ, అంజిబాబు, మున్సిపల్ కమిషనర్ రమణబాబు పాల్గొన్నారు.

## నేడు మిని జాబ్‌మేళా

**దుర్గి, జులై 13, ప్రభాతవార్త :** నవోదయం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నర్సరావుపేటలో మిని జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ప్రోగ్రాం నోడల్ అధికారి కె.సంజీవరావు తెలిపారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయంలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ స్పందన హాలులో ఉదయం 10 గంటల నుంచి జాబ్‌మేళా జరుగుతుందన్నారు. ఈ మేళాలో రెండు ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని, 10వతరగతి, ఇంటర్, డిగ్రీ, ఐటిఐ, డిప్లొమో, ఫార్మసి, పీజి చదివిన 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయస్సు గల నిరుద్యోగ యువతి, యువకులు అర్హులన్నారు. అర్హతను బట్టి వేతనం రూ.10వేల నుంచి రూ.16వేల వరకు ఉంటుందని అర్హులైన నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## సత్యసాయి మందిరంలో నారాయణసేవ



దుర్గి, జులై 13, ప్రభాతవార్త :

దుర్గి శ్రీసత్యసాయి కళ్యాణ మండపంలో గురువారం నారాయణసేవ(అన్నదానం) జరిగింది. దుర్గికి చెందిన పపూ ్వరి చంద్రమౌళి సహకారంతో 100 మందికి అన్నదానం చేశారు. దానాల్లో కల్లా అన్నదానం మహా గొప్పదని మందిరం నిర్వహక కమటి అధ్యక్షులు పలుచూరి సుబ్బారావు అన్నారు. ప్రతి గురువారం సత్యసాయి మందిరంలో అన్నదానం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో చీదెళ్ళ రత్తయ ్య, సత్యసాయి మందిరం కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రూ.10 లక్షలు పలికిన ఐస్‌క్రీమ్ వేలం పాట



**దుర్గి, జులై 13, ప్రభాతవార్త :**

అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మిఅమ్మవారి దేవాలయ ప్రాంగణంలో ఐస్‌లు, ఐస్‌క్రీములు అమ్ముకునే లైసెన్సు హక్కునకు గురువారం జరిగిన బహిరంగ వేలంలో రూ.10,07000 పలికినట్లు ఆలయ ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. సంవత్సరం కాలంపాటు ఆలయ ప్రాంగణంలో ఐస్‌లు, ఐస్‌క్రీములు అమ్ముకునే హక్కునకు దుర్గికి చెందిన లక్ష్మీనరసింహ ప్రొవిజన్ ఫ్రూట్‌కు చెందిన కోటా రామారావు అత్యధికంగా పాడి లైసెన్సు హక్కును పాడి దక్కించుకున్నారు. పేటసన్నిగండ్ల గ్రూప్స్ టెంపుల్స్ కార్యనిర్వహణాధికారి సైదమ్మభాయి పర్యవేక్షణలో బహిరంగవేలం పాట జరిగింది.

## గుండ్లపల్లి, నర్సింగపాడు గ్రామాలలో గ్రామీణ విత్తనోత్పత్తి పథకం



**నకరికల్లు , జూలై 13 ప్రభాతవార్త :** మండలంలోని గుండ్లపల్లి, నర్సింగపాడు గ్రామాలలో గురువారం గ్రామీణ విత్తనోత్పత్తి పథకంలో భాగంగా 50 శాతం రాయితీపై బిపిటి విత్తనాలను రైతులకు అందించారు. రైతుకు 30 కేజీల చొప్పున మొత్తం 25 మందికి విత్తనాలను అందించారు. జిల్లా వనరుల కేంద్రం డిడిఏ శివకుమారి, వ్యవసాయ అధికారి ప్రవీణ్, డాట్ సెంటర్ సమన్వయకర్త వరప్రసాద్, నకరికల్లు ఏఓ దేవదాసు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. విత్తనశుద్ధి రైతులకు ప్రయోగాత్మకంగా చేసి చూపారు. కంది పంట విస్తీర్ణం పెంచేందుకు రైతులకు వంద శాతం రాయితీపై వంది విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు ప్రసన్నకుమార్, సంధ్యారాణి, మహ్మద్ పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బాలుర అంతర్ జిల్లాల పోటీలు

**నరసరావుపేట, జూలై 13 ప్రభాతవార్త :**

పట్టణంలోని ఏసిఏ ఎస్‌కెఆర్‌బిఆర్ క్రికెట్ గ్రౌండ్ నందు గురువారం ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలుర అంతర్ జిల్లాల క్రికెట్ పోటీలు జరిగాయి. ఆంధ్రా సెంట్రల్ జోన్ మూడు రోజుల టెస్ట్ క్రికెట్ పోటీల వివరాలను గ్రౌండ్ అడ్మినిస్ట్రేటర్ ఎస్.సీతాపతిరావు, ఆంధ్రా క్రికెట్ కౌన్సిల్ అపెక్స్ సభ్యులు కె.వి.పురుషోత్తమరావులు తెలియజేశారు. కృష్ణా - ప్రకాశం జిల్లాల జట్ల మధ్య పోటీ జరిగింది. రెండవ రోజు కృష్ణాజిల్లా జట్టు 347 పరుగులు చేసింది. ప్రకాశం జిల్లా జట్టు 118 పరుగులకు ఆలౌట్ అయ్యింది. ఆ జట్టులో సాత్విక్ 40 పరుగులు చేశారు. ఆట ముగిసే సమయానికి ప్రకాశం జిల్లా జట్టు 229 పరుగులు వెనుకబడి ఉంది.

## చంద్రబాబుకు అండగా మైనార్టీలు



**నరసరావుపేట, జూలై 13 ప్రభాతవార్త :** ముస్లింలందరూ తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచి రానున్న ఎన్నికల్లో చం ద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకోవాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలో తెలుగుదేశంపార్టీ మైనార్టీల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాష్ట్ర మైనార్టీ టిడిపి అధ్యక్షులు ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ ముస్లింలను వైకాపా ప్రభుత్వం మోసం చేసిందన్నారు. పల్నాడు జిల్లాలో ఏడు నియోజకవర్గాలలో మైనార్టీలు టిడిపిని గెలిపించాలన్నారు. జిల్లా అధ్యక్షులు జి.వి.ఆంజనేయులు మాట్లాడుతూ మైనార్టీలు నమ్మి ఓటు వేస్తే వారిని మోసం చేశారని, వారిపై దాడులు చేస్తున్నారన్నారు. అదే విధంగా ముస్లింలకు ఇస్తున్న సంక్షేమ పథకాలను ఆపివేశారన్నారు. సభలో పాల్గొన్న శాసనమండలి మాజీ ఛైర్మన్ షరీఫ్, మాజీమంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు, అమీర్ ఆలీ లు ముస్లిం నాయకులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రభుత్వం నవరత్నాల పేరుతో ప్రజలను మోసం చేస్తుందన్నారు. అధికారం శాశ్వితం కాదని గుర్తు పెట్టుకోవాలన్నారు. లోకేష్ పాదయాత్ర చూసి అధికారపార్టీ భయ పడుతుందన్నారు. టిడిపి హయాంలోనే ముస్లింల సంక్షేమం, అభివృద్ధి జరిగిందన్నారు. పల్నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో మైనార్టీలపై దాడులు పెరిగాయన్నారు. బిజెపి పక్కన చేరి మైనార్టీలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగుల్‌మీరా, సుభాన్, నల్లపాటి రాము, గోనుగుంట్ల కోటేశ్వరరావు, డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావు, గొట్టిపాటి జనార్ధన్‌బాబు, బాబావలి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ పోటీలలో ఎస్ఎస్ఎన్ విద్యార్థి ప్రతిభ

**నరసరావుపేట టౌన్, జూలై 13 ప్రభాతవార్త :** ఎస్ఎస్ఎన్ కళాశాల విద్యార్థి వై.మధుకిషోర్ రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల స్విమ్మింగ్ పోటీలలో బంగారు, కాంస్య పతకాలను సాధించారు. 50 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో బంగారు పతకం, వంద మీటర్ల పోటీలో కాంస్య పతకాన్ని కిషోర్ సాధించారని తెలియజేశారు. పతకాలు సాధించిన ఆయనను కళాశాల పాలకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు కపలవాయి విజయ్‌కుమార్, నాగసరపు సుబ్బరాయగుప్తా, ప్రిన్సిపాల్ మల్లయ్య, వ్యాయామ అధ్యాపకులు వై.మధుసూదనరావు అభినందించారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఛలో విజయవాడ

**నరసరావుపేట టౌన్, జూలై 13 ప్రభాతవార్త :**

భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో ఛలో విజయవాడ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అసెంబ్లీ కన్వీనర్ రంగిశెట్టి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీ నాయకులు వల్లెపు కృపారావు, ఇత్తడి కిరణ్, కామినేని హనుమంతరావు, వెంకటేశ్వరరావు, అంజనారెడ్డి, సత్యనారాయణ, సురేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా క్రమశిక్షణ, జనాకర్షణ కలిగిన దగ్గుబాటి పురంధరేశ్వరిని కేంద్ర నాయకత ్వం ఎంపిక చేయడం సంతోషమన్నారు. బలహీన వర్గాలకు బిజెపి ఆశా జ్యోతిగా ఉందన్నారు. పురంధరేశ్వరి నాయకత్వంలో 2024 ఎన్నికల్లో బిజెపి మెజార్టీ సీట్లను కైవసం చేసుకుంటుందన్నారు. ప్రజలందరూ బిజెపి పార్టీకి మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా రంగిశెట్టి రామకృష్ణ పిలుపునిచ్చారు.

## ఇస్సపాలెం ఆలయ హుండీ ఆదాయం రూ.7 లక్షల 97 వేలు



**నరసరావుపేట, జూలై 13 ప్రభాతవార్త :** మండలంలోని ఇస్సపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానానికి రూ.7,97,033లు ఆదాయం లభించింది. గురువారం వివరాలను ఆలయ ఈఓ టి.సుధాకరరెడ్డి తెలియజేశారు. ఆవరణలోని హుండీలను తెరిచి 75 రోజులకు లెక్కింపులను నిర్వహించారు. హుండీల ద్వారా రూ.7,37,207లు, అన్నదానం ద్వారా రూ.59,826లు ఆదాయం లభించింది. హుండీ లెక్కి ంపులను దేవాదాయశాఖ అధికారులు ఆర్.వెంకటేశ్వరరావు, బండి శ్రీనివాసరావు, వాకా శ్రీనివాసరెడ్డి, ఏలూరి అశోక్‌బాబు, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

### : ఎమ్మెల్యే గోపిరెడ్డి



**నరసరావుపేట, జూలై 13 ప్రభాతవార్త :**

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని జగనన్న సురక్ష కార్యక్రమంతో ఇంటి వద్దకే వచ్చి మరీ ఆయా పథకాలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం స్థానిక 20,21 వార్డులకు సంబంధించి జగనన్న సురక్ష సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో రూ.7.47 కోట్ల సంక్షేమ పథకాలను లబ్దిదారులకు అందజేయడం జరిగిందన్నారు. రూ.64 లక్షలతో సి.సి.రోడ్లు, డ్రైన్లు, కల్వర్టులు నిర్మించామని తెలియజేశారు. ఇప్పటికే 99 శాతం అర్హత ఉన్న ప్రతి లబ్దిదారునికి మంచి చేశామన్నారు. ఏవైనా చిన్నచిన్న కారణాలతో, సాంకేతిక సమస్యలతో ప్రభుత్వ పథకాలు అందకుంటే ఆ లోపాన్ని సైతం సరి చేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం జరుగుతుందన్నారు. ఆదాయ, కుల, జనన, మరణ తదితర 11 రకాల సర్టిఫికెట్లను రూపాయి ఖర్చు లేకుండా లబ్దిదారులకు అందజేస్తున్నామని తెలిపారు. అదే విధంగా వార్డులో లబ్దిదారులు ఎంత మంది ఉన్నారు, వారికి ఏఏ పథకాల ద్వారా ఎంతెంత నగదు అందజేశామో తెలియజేశారు. ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామ్మోహన్, ఎంఈ దాసరి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు ఇ.ఎం.స్వామి, కాకుమాను సదాశివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో పాదాల జాగ్రత్తలు



వర్షాకాలంలో పాదాలు ఎక్కువగా నీటిలో నానుతూ ఉంటాయి. ఈ క్రమంలో అవి ఇన్ఫెక్షన్లకు గురయ్యే అవకాశాలు ఎక్కువ. అయితే కొన్ని జాగ్రత్తలు పాటిస్తే. ఈ కాలంలో సైతం పాదాల అందాన్ని పదిలంగా కాపాడుకోవచ్చు.

**పాదరక్షలు ఇలా..** వర్షాకాలంలో వేసుకొనే పాదరక్షల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. కొన్ని సందర్భాల్లో వీటివల్ల పాదాలకు ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా ఈ కాలంలో వీలైనంత వరకు బూట్లను ధరించకుండా ఉండాలి. ఎందుకంటే వర్షం కురుస్తున్న సమయంలో టూవీలర్ పైన వెళుతున్నప్పుడు లేదా రోడ్డుపై నడుస్తున్నప్పుడు వీటిలోకి నీరు చేరే అవకాశం ఉంది. ఈ నీటిలో పాదాలు ఎక్కువ సమయం ఉండిపోవడం వల్ల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశాలుంటాయి. అందుకే పాదాలను పూర్తిగా కప్పి ఉంచే పాదరక్షలకు దూరంగా ఉండాలి. వాటికి బదులు పాదాలకు గాలి తగిలేలా ఉండే ఫుట్‌వేర్ ఎంచుకోవడం మంచిది.



**శుభ్రత కూడా ముఖ్యమే..** మనం ఎన్ని చిట్కాలు పాటించినా పాదాల శుభ్రత విషయంలో జాగ్రత్తగా లేకపోతే ఇన్ఫెక్షన్లకు గురవ్వాల్సి వస్తుంది. అందుకే వర్షాకాలంలో బయట నుంచి తిరిగి రాగానే పాదాలను లిక్విడ్ వాష్‌తో శుభ్రం చేసుకోవాలి. లేదంటే సబ్బును ఉపయోగించి గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత పాదాలను బాగా పొడిగా తుడుచుకొని వేళ్ల మధ్యలో యాంటీ ఫంగల్ పౌడర్ చల్లుకోవాలి. అలాగే కాలిగోళ్లు ఎప్పటికప్పుడు కత్తిరించుకోవాలి. లేదంటే వాటిలో మురికి చేరి దురదలు, ఇతర చర్మ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. అలాగే పాదాలు పొడిగా ఉన్నాయని నిర్ధరించుకున్న తర్వాతే సాక్స్ తొడుక్కోవాలి.



**స్క్రబ్ తప్పనిసరి....** వర్షాకాలంలో పాదాలను రోజూ స్క్రబ్ చేసుకోవడం మంచిది. దీనివల్ల పాదాలు పగలకుండా ఉంటాయి. ఇందుకోసం గోరువెచ్చని నీటిలో కొద్దిగా షాంపూ లేదా లిక్విడ్ సోప్ కలుపుకోవాలి. దీనిలో పాదాలను పది నిమిషాల పాటు ఉంచాలి. ఆ తర్వాత ఫుట్ స్క్రబ్‌తో శుభ్రం చేసుకోవాలి. అలాగే రోజూ ప్యుమిస్ స్టోన్‌ని ఉపయోగించి పాదాలను శుభ్రం చేసుకోవాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ రాసుకోవాలి. దీనివల్ల మృతకణాలు తొలగిపోవడమే కాకుండా పాదాలకు రక్తప్రసరణ కూడా బాగా జరుగుతుంది. అయితే దీనికోసం నాణ్యమైన ఉత్పత్తులను వాడటం మంచిది.

**గాయాలు లేకుండా....** పాదాలకు గాయాలు ఉన్నట్లయితే వాటి ద్వారా బ్యాక్టీరియా, రోగాలను కలిగించే ఇతర క్రిములు మన శరీరంలోకి సులభంగా ప్రవేశిస్తాయి. వర్షాకాలంలో ఈ బెడద మరీ ఎక్కువ. అందుకే పాదాలకు గాయాలవకుండా చూసుకోవాలి. ఒకవేళ గాయాలున్నట్లయితే తగిన జాగ్రత్తలు పాటించడం అవసరం. రాత్రి నిద్రపోయే ముందు పాదాలకు కచ్చితంగా యాంటీసెప్టిక్ క్రీం రాసుకోవాలి.

**ఇవి వద్దు..** సాధారణంగా చాలామంది పాదాల అందాన్ని పెంచుకోవడానికి పెడిక్యూర్ చేయించుకుంటూ ఉంటారు. అయితే వర్షాకాలంలో ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. కాబట్టి పెడిక్యూర్ చేయించుకోకపోవడమే మంచిది. కొన్ని బ్యూటీ పార్లర్స్‌లో అందరికీ ఒకే వస్తువులను ఉపయోగిస్తూ ఉంటారు. దీనివల్ల ఒకరి నుంచి మరొకరికి ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఎక్కువగా ఉంటుంది. అందుకే తప్పనిసరిగా పెడిక్యూర్ చేయిచంఉకోవాలనుకున్న సందర్భంలో నీటిలో మరగబెట్టి శుభ్రం చేసిన వస్తువులు ఉపయోగించేలా చూసుకోవాలి. ఈ సమయంలో ప్రత్యేకించి ఫిష్ పెడిక్యూర్‌కి వీలైనంత దూరంగా ఉండాలి. చేపలు ఉంచిన నీటిని ఎప్పటికప్పుడు మార్చకపోతే అనేక రకాల ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఈ జాగ్రత్తలు పాటిస్తే వర్షాకాలంలో పాదాలు ఇన్ఫెక్షన్ల బారిన పడకుండా కాపాడుకోవచ్చు. ❑

# కర్కశ ప్రభుత్వాన్ని ఎదిరించి..

**కఠినమైన ఆంక్షలు తన కలల్ని నిలువునా కాల్చేస్తున్నా ఆమె బెదరలేదు. ప్రభుత్వ నిబంధనలకి భయపడకుండా ఇంట్లోనే ఉంటూ.. ఐఐటి మద్రాస్ నుంచి కెమికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసింది 26 ఏళ్ల బెహిస్తా ఖైరుద్దీన్.. అఫ్గానిస్థాన్‌లాంటి కర్కశ ప్రభుత్వాన్ని ఎదిరించి ఈ ఘనత సాధించిన అమ్మాయిగా చరిత్ర సృష్టించిందామె..**



అమ్మ.. అక్కయ్యలు ఇంట్లో అందరూ చదువుకున్న వాళ్లు. తను మాత్రం ఎందుకు చదువుకోకూడదు? అనుకుంది బెహిస్తా. కానీ ఆ కల నిజం కావడం అంత తేలిక్కాదని తెలియడానికి ఎక్కువ సమయం పట్టలేదు. తల్లి వైద్యురాలు, తండ్రి గ్రాడ్యుయేట్. ఇద్దరూ స్వచ్ఛంద సంస్థల్లో పనిచేస్తున్నారు. ఆమెకు నలుగురు అక్కా చెల్లెళ్లు, ఇద్దరు అన్నదమ్ములు. తను ఐదో సంతానం. అఫ్గానిస్థాన్‌లోని జౌజ్జన్ యూనివర్సిటీ నుంచి బిటెక్ చేసింది. భారత్‌లో ఎంటెక్ కెమికల్ ఇంజినీరింగ్ చేయాలన్నది కల ఇందుకోసం కాబూల్ వెళ్లి అక్కడ టోఫెల్‌లో శిక్షణ తీసుకుంది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ (ఐసిసిఆర్) స్కాలర్‌షిప్ కూడా వచ్చింది. దాంతో భారతదేశంలోని ఏ యూనివర్సిటీ నుంచైనా మాస్టర్స్ డిగ్రీ చేయొచ్చు. ఆలస్యం చేయకుండా కోటి కలలతో ఇండియాకు సిద్ధమయ్యింది.

**తాలిబన్ల గుప్పిట చిక్కి....** ఐఐటి మద్రాస్‌లో తరగతులు మొదలయ్యాయి. మరోపక్క.. తాలిబన్ బలగాలు అఫ్గానిస్థాన్‌లోని ఒక్కో ప్రావిన్స్‌ను ఆక్రమిస్తూ మొత్తం దేశాన్ని నియంత్రణలోకి తెచ్చుకున్నాయి. వేలాది మంది ప్రజలు దేశాన్ని వదిలి వెళ్లిపోవాలని ఎన్నో రకాలుగా ప్రయత్నిస్తున్నారు. దాంతో అంతర్జాతీయ విమానాల్ని రద్దు చేసిందా దేశం. వీసాలూ చెల్లకుండాపోయాయి. ఐసిసిఆర్ స్కాలర్‌షిప్ కూడా రద్దైంది అని తెలిసి బెహిస్తాకి గుండె ఆగినట్టైంది. తనలా భారత్ వెల్లాలనుకున్న మరో 650మంది విద్యార్థుల పరిస్థితీ ఇదే దారులన్నీ మూసుకుపోయాయి. చివరి ప్రయత్నంగా ఐఐటి మద్రాస్‌లో విదేశీ విద్యార్థుల వ్యవహారాలు చూసే గ్లోబల్ మేనేజ్‌మెంట్ కార్యాలయానికి ఫోన్ చేసి తన దుస్థితిని వివరించింది. తన పరిస్థితి విని చలించిపోయిన ఐఐటి మద్రాస్ ఆమె స్కాలర్‌షిప్‌ను తిరిగి ఇప్పించడంతో పాటు అక్కడి నుంచే ఆన్‌లైన్‌లో కోర్సు చేసే అవకాశాన్ని ఇచ్చింది.

**అవెన్‌లో కెమికల్స్ వేడిచేసి..** మద్రాస్ ఐఐటి కనికరించినా అఫ్గాన్‌లో ఆన్‌లైన్ సేవలు సక్రమంగా ఉండేవి కావు. దాంతో పాఠాలు అర్థమయ్యేవి కావు. అదే విషయం చెబితే ప్రొఫెసర్లు తమ తరగతులు వీడియా రికార్డింగ్‌లను పంపించేవారు. ఇలా రెండు సెమిస్టర్లు పూర్తయ్యాయి. మూడో సెమ్ నాటికి మరో చేదు వార్త. యూనివర్సిటీ విద్యకు యువతుల్ని నిరాకరిస్తూ తాలిబన్ ప్రభుత్వం ప్రకటన చేసింది. ఆడపిల్లలపై నిబంధనల్ని కఠినతరం చేసింది. దాంతో ఎన్జీవోల్లో పనిచేసే అక్కలూ ఉద్యోగాలు వదులుకోవాల్సి వచ్చింది. బెహిస్తా మాత్రం చదువుని కొనసాగించినా ప్రాక్టికల్స్ విషయంలో ఏం చేయాలో అర్థం కాని పరిస్థితి. తానేమో 'ఎమల్షన్ ప్యూయల్స్'ను ప్రాజెక్టుగా తీసుకుంది. ఆ ప్రయోగాలన్నీ ల్యాబుల్లో చేయాలి. ఇంట్లో చేయాలంటే కనీస పరికరాలు అవసరమని ప్రొఫెసర్లు చెప్పారు. దాంతో తన ఇంటినే ల్యాబొరేటరీగా మార్చుకుంది. రసాయనాల్ని వేడి చేయడానికి తెలిసిన వాళ్ల అవెన్ తెచ్చుకుంది. పదార్థాల బరువు తూచడానికి నగల దుకాణం నుంచి యంత్రాన్ని అరువు తెచ్చుకుంది. ఇలా నానా కష్టాలుపడుతూ చివరి సెమ్‌లో 10కి 8.83 సిజిపిఎ గ్రేడ్ సాధించింది.

ఈ నెలలో తన కోర్సు పూర్తికానుంది. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల్లోనూ చదువుపట్ల నిబద్ధత కనబరుస్తూ ఆన్‌లైన్‌లో కోర్సు పూర్తి చేసినందుకు ఐఐటి మద్రాస్ యజమాన్యం బెహిస్తాను పొగడ్తలతో ముంచెత్తింది.

ఐఐటి మద్రాస్‌లోనే మా అక్క పిహెచ్‌డి చేసేది. కొవిడ్ సమయంలో మా దేశానికి వచ్చి తిరిగి వెళ్లలేకపోయింది. అలా తన పిహెచ్‌డి ఆగింది. ఇప్పుడు నాకు చాలా సంస్థల ఆఫర్లు వస్తున్నాయి. నేను భారత్‌లో ఉండుంటే మంచి ఉద్యోగం వచ్చేది. కానీ మా దేశంలోనే పనిచేసి విద్యావ్యవస్థలో మార్పులు తేవాలనుకుంటూన్నా' అంటోంది బెహిస్తా ఖైరుద్దీన్. ❑

# విద్య ఇంటి నుంచి మొదలవుతుంది

**చదువంటే సాధారణంగా నాలుగు గోడల మధ్య టీచర్లు** చెప్పే పాఠాలే అనుకుంటే పొరబడినట్లే వాస్తవానికి నిజమైన విద్య మన ఇంటి నుంచి మొదలవుతుంది. పసి వయసు నుంచే పిల్లలు తమ చుట్టూ ఉన్న ప్రపంచాన్ని గమనిస్తూ ఉంటారు. ఉదాహరణకు తల్లి శిశువుతో చేసే సంభాషణలు, చూపించే రంగులు, భిన్న శబ్దాలు ఇవన్నీ వారిలో కాగ్నిటివ్ నైపుణ్యాలు పెరగటానికి దోహదపడతాయి. బాల్యంలోనే తల్లిదండ్రుల నుంచి నేర్చుకునే ఈ నైపుణ్యాలు పిల్లలు నలుగురితో కలవడం, భావోద్వేగాలను అదుపులో ఉంచుకునే శక్తిని అందిస్తాయి. ఇవి పెద్దయిన తర్వాత వారు తీసుకునే నిర్ణయాలు తద్వారా వారి భవిష్యత్ మీద సానుకూల ప్రభావం చూపుతాయి. పిల్లల చదువుల్లో తమ పాత్ర ఎలా ఉండాలి అంటూ కొత్తగా తల్లిదండ్రులైన వారికి ఎన్నో అనుమానాలుంటాయి. అటువంటి వారికి నిపుణులు ఏం సూచనలు ఇస్తున్నారో తెలుసుకుందాం!



**పిల్లలకు ఆదర్శంగా....** చిన్నారులకు మంచి విద్యనందించడంలో కుటుంబమే కీలక పాత్ర పోషిస్తుంది. మంచి వాతావరణంలో పెరిగిన పిల్లలు సరైన ఆలోచనా దృక్పథంతో ఉంటారు. పిల్లలు ఎలాంటి వారి దగ్గర పెరుగుతారో వారినే ఆదర్శంగా తీసుకుంటారని అధ్యయనాలు చెబుతున్నాయి.

2. ఆటపాటల్లో పాలుపంచుకోవాలి. పుస్తకాలు చదవటం, పజిల్స్ చేయటం, ఆటపాటల్లో వాళ్లతో పాల్గొనాలి. ఇలా చేయటం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరగటమే కాక తల్లిదండ్రులకు పిల్లలకు మధ్య అనుబంధం బలపడుతుంది. అంతేకాక నేర్చుకునే నైపుణ్యం, సమస్యల్ని పరిష్కరించే తెలివితేటలూ అలవడతాయి.

**ప్రతిసారీ విమర్శలొద్దు...** పదే పదే విమర్శించడం వల్ల పిల్లలు ఆత్మన్యూనతకు గురయ్యే ప్రమాదం ఉంది. మన విమర్శ పిల్లల్లో ధైర్యాన్ని నింపేలా ఉండాలి. తప్పొప్పుల్ని ఎంచడం కంటే వాటిని పరిష్కరించుకునే మార్గాలను తెలియజేయడం ఉత్తమం.

**స్వేచ్ఛనివ్వాలి..** మా పిల్లలు పెద్దయ్యాక ఫలానా వృత్తినే ఎంచుకోవాలంటూ పసిప్రాయం నుంచే వారిపై ఒత్తిడి చేయటం మొదలుపెడతారు. దానివల్ల పిల్లల్లో నేర్చుకునే నైపుణ్యం తగ్గిపోయి చదువు మీదే విరక్తి కలుగుతుంది. వాళ్ల సామర్థ్యాలకు అనుగుణంగా లక్ష్యాన్ని ఎంచుకున్నప్పుడే మెరుగైన ఫలితాలు సాధించగలుగుతాయి. ప్రోత్సాహం ఇవ్వాలి. పిల్లలు సాధించిన ఏ చిన్న విజయమైనా సరే అది పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించడం అవ్వొచ్చు లేదా కొత్త స్నేహితులు ఏర్పడ్డప్పుడు కావొచ్చు మనం అభినందించాలి. పిల్లలకు అదే పెద్ద విజయం అవుతుంది. వాళ్లు సాధించిన విజయం చిన్నదైనా అది వారి ఎదుగుదలకు సంకేతమే. ❑

# ఫేషియల్ చేయించుకుంటే..

**వేడుకలేమైనా ఉన్నాయంటే అందంగా కనిపించాల్సిందే దుస్తులు, నగల కంటే ముందు ముఖం మెరిసిపోవాలి. ఇంకేం.. మనసు ఫేషియల్ వైపు మళ్లుతుంది. లోతైన శుభ్రతతో పాటు చర్మాన్ని మెరిపించే దీని విషయంలో పొరపాట్లు చేయట్లేదు కదా !**



❖ ఇంట్లో అయినా పార్లర్‌లో చేయించుకున్నా. గాఢత తక్కువున్న క్లెన్సర్‌తో ముందు ముఖాన్ని తప్పక శుభ్రం చేసేకోండి. అది మలినాలను తొలగిస్తూనే చర్మం తేమను కోల్పోకుండా చూసేదైతే మంచిది.

❖ ఫేషియల్ పూర్తయింది. చాలు అని ఊరుకోవద్దు. స్క్రబ్ వంటివి చర్మంలో రక్త ప్రసరణమెరుగ్గా జరిగేలా చూస్తాయన్నది వాస్తవమే కానీ. కొన్ని సార్లు తేమనీ పోగొడతాయి. కాబట్టి, మాయిశ్చరైజర్ తప్పక రాయాలి. అలాగే ఫేషియల్ చేయించుకున్నాక చర్మం కాస్త సున్నితంగా మారుతుంది. అలాంటప్పుడు ఎండలోకి వెళితే యూవి కిరణాలు చర్మానికి హాని చేయగలవు. కాబట్టి, కనీసం ఎస్‌పిఎఫ్ 30 ఉన్న సన్‌స్క్రీన్ తప్పక రాయాలి. వీలైతే ఫేషియల్ సాయంత్రం వేళ చేయించుకోవడం ఉత్తమం.

❖ వేడి, చెమట ఎక్కువగా వచ్చే పనులకీ దూరంగా ఉండాలి. కాబట్టి, వ్యాయామం, పొయ్యి దగ్గర పనిచేసి వేడి నీటి స్నానాలను పక్కన పెట్టేయండి. లేదంటే సున్నితత్వం కారణం ర్యాష్‌లు వంటివి వచ్చే అవకాశం ఉటుంది. 'అరెరే.. మర్చిపోయానే' అని ఫేషియల్ పూర్తయ్యాక వ్యాక్సింగ్, త్రెడింగ్ వంటివి చేయించుకున్నా ప్రమాదమే. వీలుంటే ముందే చేయించుకోండి. లేదూ అప్పటికి ఊరుకోవాల్సిందే.

❖ పిగ్మెంటేషన్, నిర్జీవమైన చర్మం.. కారణమేదైతేనేం కెమికల్ పీల్స్ ఎంచుకుంటోన్న వారెందరో. అయితే ఫేషియల్ చేయించుకున్న వారం రోజుల్లోపు దీని జోలికి వెళ్లొద్దు. ప్రయోజనాల కంటే సమస్యలే ఎక్కువ.

❖ ముందు రోజు ఫేషియల్ చేయించుకొని మరుసటి రోజు మేకప్ వేయించుకుంటారు చాలా మంది. అదీ అంత మంచిది కాదట. చర్మరంధ్రాల్లోకి రసాయనాలు చేరి, అలర్జీలు, యాక్నేకి దారి తీస్తాయి. వీలైనంత వరకూ లైట్ మేకప్‌కే ప్రాధాన్యమివ్వాలి. ❑

## చెలిచిట్కా



లెదర్ బ్యాగులను అరటి తొక్కలతో రుద్ది పొడివస్త్రంతో తుడిస్తే వాటిమీద చేరుకున్న దుమ్ము తొలగిపోయి కొత్తవాటిలా కనిపిస్తాయి. ❑

# కళ్లకీ కావాలి వ్యాయామం !

**కంప్యూటర్ ముందు** పనిచేసే వారికే అనుకుంటాం కానీ.. మిగతావాళ్లకీ ఇప్పుడు కళ్ల సమస్యలు సాధారణమే! కాలక్షేపం, పిల్లల ప్రాజెక్టులు, కొత్త వంటలు పేరుతో తెరకు అతుక్కుపోతుండటమే అందుకు కారణం కాబట్టే.. కళ్లకీ ఈ వ్యాయామాలు అవసరమంటున్నారు నిపుణులు.



❖ కుర్చీ గోడ వైపు వేసి దానిలో నిటారుగా కూర్చోవాలి. తలను కదల్చకుండా సూటిగా చూడాలి. ఉచ్ఛ్వాస నిశ్వాసాలపై దృష్టి పెట్టాలి. కొన్ని సెకన్లు అలాగే చూశాక కొద్దిసేపు కళ్లు మూసుకొని తెరవాలి.

❖ కుర్చీలో కూర్చొని శరీరాన్నీ, తలనీ నిటారుగా ఉంచాలి. శ్వాస లోపలికి తీసుకునేప్పుడు చూపుని పై వైపునకు, వదిలేప్పుడు కింది వైపునకూ తిప్పుతుండాలి. తల మాత్రం కదలకూడదు. ఇలా నిమిషంపాటు చేయాలి.

❖ తలను నిటారుగా ఉంచి ఊపును కుడివైపునకు మళ్లించి కొన్ని సెకన్లు ఆగండి. ఈసారి అలాగే ఎడమవైపునకు, పైకి, కిందకి చేయాలి. చివరగా రెండు కళ్లతో ముక్కు కొనపైనే దృష్టి ఉంచాలి.

❖. నెలమీద కాళ్లు ముడుచుకొని కూర్చోవాలి. కుడిచేతి బొటనవేలును కళ్లకు ఎదురుగా ఉంచి కొద్దిసేపు అలాగే చూడాలి. నెమ్మదిగా ఆ వేలును ముక్కుకు అనేంత దగ్గరగా తేవాలి. ఈ క్రమంలో దృష్టిమాత్రం వేలిని వదలకూడదు. తర్వాత నెమ్మదిగా దూరంగా జరపాలి. వీటన్నింటినీ ఒకదాని తర్వాత ఒకటి రోజుకు మూడుసార్లు చేయాలి. వీటితో కంటిచూపు మెరుగవడంతో పాటు ఏకాగ్రతా పెరుగుతుంది. కంటి సంబంధిత సమస్యలు దూరంగా ఉంటాయి. ఏకధాటిగా సిస్టమ్ ముందు పనిచేయడం వల్ల వాటిపై పడే ఒత్తిడి వంటివి దూరమై విశ్రాంతి దొరుకుతుంది. మనసుకీ ప్రశాంతత. ❑

# ఆ సఖ్యత కావాలంటే..

**ఇంట్లో కంటే ఆఫీసులోనే ఎక్కువ సమయం గడిపేసే రోజులివి. సహజంగానే కాస్తంత ఎక్కువ భావోద్వేగాలతో సతమతమయ్యే మహిళలు. సహోద్యోగులతో సఖ్యతగా ఉండాలంటే ఈ సూత్రాలు పాటిస్తే మేలంటారు నిపుణులు.**

**నవ్వితేనే..** పని వాతావరణం స్నేహపూర్వకంగా ఉంటేనే ఎటువంటి విసుగూ లేకుండా రోజు హాయిగా గడిచిపోతుంది. అలాకాకుండా చిన్న చిన్న కారణాలకే అవతలి వారిని తప్పించుకుని తిరగడం, వారి మీద చికాకు పడటం, అసహనాన్ని ప్రదర్శిస్తుండటం వంటివి చేస్తే.. స్వేచ్ఛగా పలకరించుకునే వాతావరణాన్ని కోల్పోతాం. కార్యాలయానికి రాగానే .పల కరింపుగా ఓ చిరునవ్వు చాలు. సఖ్యత పెరగడానికి అన్నది గుర్తుంచుకోండి.



**తగ్గి చూడండి..** సహచరుల వ్యక్తిత్వం ఏదైనా సరే.. మీరు మీలానే ఉండండి. పనిలో పోటీ.. కొన్నిసార్లు అసూయ, ద్వేషాలకు కారణం అవుతుంది. అంత మాత్రాన వారు మీకేమీ శత్రువులు కాదు. ఏదైనా ఆ పని వరకే అని అర్థం చేసుకుంటే ఇబ్బందులు ఉండవు. మీ మధ్య మనస్పర్థలు వస్తే తొలగించుకోవడానికి మొదటి అడుగు మీరే వేయండి.

**తోడుగా...** ఒకరితో మాట్లాడక పోయినా.. స్నేహపూర్వకంగా మెలగక పోయినా వచ్చే నష్టం తక్కువే. కానీ ఇతరులకు గౌరవం ఇవ్వకుంటే మాత్రం చాలా నష్టపోవాల్సి ఉంటుంది. అందుకే అందరితో మర్యాదగా మెలగండి. ఎవరైనా పలకరించినప్పుడు సరిగ్గా స్పందించండి ఇవన్నీ ఆరోగ్యకరమైన పని వాతావరణాన్ని కల్పించేవే అంతే కాదు ఇవన్నీ మీ పట్ల గౌరవభావాన్నీ పెంచుతాయి. ❑

# అమ్మవారికి నిమ్మకాయ, గుమ్మడికాయ..

**లక్ష్మీదేవికి, సరస్వతీ** దేవికి నిమ్మకాయ దండాలు వేసే ఆచారం కనిపించదు. కానీ శక్తి ఆలయాల్లో, గ్రామదేవతల ఆలయాల్లో ఈ ఆచారం కనిపిస్తుంది. శక్తి స్వరూపిణి అయినా అమ్మవారు రక్షణ బాధ్యత కలిగినది. నిత్యం శత్రుసంహారాన్ని లయత్వాన్ని నిర్వహిస్తుంటుంది. లయకారుని శక్తి కదా అమ్మవారు. కాలస్వరూపమై, దుష్టశక్తుల పాలిటి సింహస్వప్నం అయిన దేవికి తామస గుణం ఉంటుంది. దేవి సత్య స్వరూపమే అయినా సంహార క్రియ నిర్వహించేప్పుడు తామస ప్రవృత్తిని అమ్మ ప్రదర్శిస్తుంది. ఆ దేవీ స్వరూపాలై గ్రామాలకి రక్షణగా కాపలాకాసే గ్రామ దేవతలు కూడా, రాత్రిపూట నగర సంచారం/గ్రామ సంచారం చేస్తూ, దుష్ట శిక్షణ చేస్తారు. అటువంటి వీరత్వాన్ని ప్రతిబింబించేవే ఈ నిమ్మకాయల దండలు.



**శిరస్సుకి ప్రతిగానే ఈ కూష్మాండం....**

కూష్మాండో బలిరూపేణ మమ
భాగ్యాదవస్థితాః ప్రణమామి
తతస్సర్వ రూపిణం

బలి రూపిణం వీరత్వాన్ని ప్రదర్శించాల్సిన దేవికి మాంసాహారం నిషిద్ధం కాదుగా! రాజులు మాంసాహారాన్ని, బ్రాహ్మణులు సాత్విక ప్రవర్తనతో మెలిగేందుకు శాఖాహారాన్ని తీసుకుంటారు. మరి అమ్మ స్వయంగా శక్తి కాబట్టి ఆమె 'బలిప్రియ' ఆ బలిగా మనం శిరస్సుని సమర్పించాలి. శిరస్సుకి ప్రతీక కుష్మాండం (గుమ్మడికాయ) అందుకే మనం దేవికి బలిగా గుమ్మడికాయని సమర్పిస్తూ ఓ బలిదానమా! నా భాగ్యమువలన కూష్మాండ రూపంలో ఉన్నావు. అమ్మవారికి సంతోషాన్ని కలుగజేసి, నా ఆపదలను నశింపజేయి అని ప్రార్థిస్తూ గుమ్మడికాయని అమ్మవారికి బలిగా సమర్పించాలని శాస్త్రం సూచిస్తూ ఉంది. అదేవిధంగా నిమ్మకాయ దండలని సమర్పించడము కూడా ! రౌద్ర, తామస స్వరూపిణి అయిన దేవి, ఆమెకి ఇష్టమైన నిమ్మ కాయల దండనీ, పులుపుగా ఉండే పులిహోర వంటి నైవేద్యాన్ని స్వీకరించి, శాంతిస్తారని చెబుతారు. అందువలనే అమ్మవారికి నిమ్మకాయల దండలు వేస్తారు. ❑

ఆధ్యాత్మికం

# బిజెపి కార్యకర్తలపై లాఠీలు, టియర్ గ్యాస్.. ఒకరి మృతి



**పాట్నా, జులై 13:** నితీశ్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా బిజెపి చేపట్టిన ఆందోళన బీహార్ రాజధానిలో ఉద్రిక్తతకు దారితీసింది. అసెంబ్లీ ముట్టడికి బయల్దేరిన బిజెపి కార్యకర్తలపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. అయితే పరిస్థితి అదుపు కాకపోవడంతో, టియర్ గ్యాస్, వాటర్ కెనన్‌లకూ పని చెప్పారు. ఈ క్రమంలో ఓ కార్యకర్త మృతి చెందినట్లు తెలిసింది. టీచర్ రిక్రూట్‌మెంట్ కుంభకోణం ఆరోపణలతో పాటుగా పలు అంశాలపై నితీశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిజెపి కార్యకర్తలు గురువారం గాంధీ మైదాన్ వద్ద నిరసన ప్రదర్శనకు దిగారు. ఈ క్రమంలో అసెంబ్లీ ముట్టడికి బయల్దేరగా పోలీసులు వాళ్లను అడ్డుకున్నారు. ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటు చేసుకోగా, పోలీసులు లాఠీఛార్జికి దిగారు. టియర్ గ్యాస్ ప్రయోగించడంతో పాటు వాటర్ కెనన్‌లు ఉపయోగించి వాళ్లను చెదరగొట్టారు. అయితే లాఠీచార్జిలో గాయపడిన ఓ కార్యకర్త మృతి చెందినట్లు తెలుస్తోంది. దీంతో పాట్నాలో పరిస్థితి ఉద్రిక్తకరంగా మారింది. నితీశ్ ప్రభుత్వంపై బిజెపి అవినీతి ఆరోపణలతో విరుచుకుపడుతోంది. ల్యాండ్ ఫర్ జాబ్స్ స్కాంలోజులై 3వ తేదీన సిబిఐ ఛార్జిషీట్ దాఖలు చేయగా, అందులో బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వి యాదవ్ పేరును కూడా చేర్చింది. దీంతో తేజస్వి రాజీనామా డిమాండ్ చేస్తూ, ఆందోళన ద్వారా ప్రభుత్వంపై ఒత్తిడి చేయాలని బిజెపి ప్రయత్నిస్తోంది.

# రష్యా రక్షణ మంత్రిని విమర్శించాడని కమాండర్ తొలగింపు!

**మాస్కో, జులై 13:** రష్యాలో వాగ్నర్ గ్రూప్ తిరుగుబాటుకు ప్రధాన కారణాల్లో ఒకరైన రక్షణ మంత్రి సెర్గీ షోయిగుపై తీవ్రమైన వ్యతిరేకత ఉంది. షోయిగు ద్రోహంపై సీనియర్ జనరల్ ఇవాన్ పొపోవ్ కొన్నాళ్ల క్రితం విమర్శలు గుప్పించగా, తాజాగా అతడిని పదవి నుంచి తొలగించారు. షోయిగు నాయకత్వంలోని రక్షణ శాఖ సైనికులకు ఆయుధాలు, మందుగుండు ఇవ్వడం లేదనడమే అతడు చేసిన తప్పు. దీంతో ఇవా న్‌ను తొలగిస్తూ షోయిగు ఆదేశాలు జారీ చేసింది. ఇవాన్ రష్యా సైన్యంలోని 58వ కం బైన్డ్ ఆర్మ్స్ కమాండ్‌కు కమాండర్‌గా వ్యవ హరించారు. ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొన్న అత్యంత సీనియర్ కమాండర్లలో ఇవాన్ ఒకరు. ఆయన బృందం అణుకేంద్రం ఉన్న జపొరిజియాలో పోరాడింది. ఈ సమయంలో ఉక్రెయిన్ భీకరగా శతఘ్ని దాడులు చేసింది. అప్పట్లో ప్రతిదాడులకు ఇవాన్ బృందం వద్ద మందుగుండు కొరవడింది. దీంతో పాటు ప్రత్యర్థి శతఘ్నులపై నిఘా వేసేందుకు వీలైన కేంద్రాలు కూడా లేదు. దీంతో అతడి బృందంలో భారీ సంఖ్యలో సైనికులు మృతిచెందారు. ఈ విషయాలను అతడు రష్యాలో అత్యున్నత సైనిక నాయకత్వం వద్ద ముక్కుసూటిగా ప్రస్తావించాడు. దీంతో క్రెమ్లిన్‌ను విమర్శించాడంటూ, రక్షణ మంత్రి సెర్గీ షోయిగు అతడిని తొలగిస్తూ ఆదేశాలు జారీచేశారు. ఇవాన్ దళాలు బెర్డియాన్స్క్ కేంద్రంగా ఉక్రెయిన్ యుద్ధంలో పాల్గొన్నాయి. రష్యా సైన్యంలో అంతర్గతంగా నెలకొన్న అసంతృప్తిని ఈ ఘటనలు తెలియచేస్తున్నాయని ఒక సంస్థ పేర్కొంది. సైనిక చీఫ్ వాలెరీ గెరాసిమోవ్ 58 కంబైన్డ్ ఆర్మీని తుడిచిపెట్టాడని ఇవాన్ ఆరోపించినట్లు పేర్కొంది. ఆ దళం జపొరిజియాలో రష్యా స్థావరాలను కాపాడడంలో కీలక పాత్ర పోషించింది.
వాగ్నర్ గ్రూప్‌లో అనధికారిక విఐపి సభ్యుడిగా పేరున్న రష్యాకు చెందిన అత్యంత సీనియర్ జనరల్ సెర్గీ సురొవికిన్ జాడ చాలా రోజులుగా గల్లంతైంది. గత నెల వాగ్నర్ తిరుగుబాటు తర్వాత ఆయన అదృశ్యమై పోయారు. రష్యా నిఘా సంస్థలు అతడిని బంధించి ప్రశ్నిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. తిరుగుబాటు గురించి ఇతడికి ముందే తెలుసని ఊహాగానాలు వినిపిస్తున్నాయి. తిరుగుబాటు సమ యంలో సురొవికిన్ ఓ విడియో సందేశంలో వాగ్నర్ దళాలు శాం తించాలని కోరాడు. గతేడాది అక్టోబర్ వరకు అతడు ఉక్రెయిన్ యుద్ధానికి యురొఇకిన్ ఇన్‌ఛార్జిగా వ్యవహరించాడు. వాగ్నర్ దళానికి చెందిన కిరాయి సైనికులు తమ ఆయుధాలను సైన్యానికి అప్పగించే ప్రక్రియను పూర్తిచేసినట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

# ఉమ్మడి పౌరస్మృతిని స్వాగతిస్తా.. మాజీ జస్టిస్ దీపక్‌గుప్తా

**న్యూఢిల్లీ, జులై 13:** పురాతన ఆచారాలను సాంప్రదాయాలను రూపుమాపాల్సిన అవసరం ఎంతో ఉందని, ఈక్రమంలోనే ఉమ్మడిపౌరశిక్షాస్మృతి ఎంతో మేలుచేస్తుందని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి దీపక్ గుప్తా అన్నారు. ఇప్పటికే అనేక ప్రాచీన కాలంనాటి చట్టాలున్నాయని, యుసిసి అమలుకు తెచ్చేముందు సమగ్ర కార్యాచరణలో అమలుచేయాలని ఆయన సూచించారు. తనవరకూ తాను ఉమ్మడిపౌరస్మృతికి మద్దతిస్తానని ఆయన చెప్పారు. ఏ మతం అయినప్పటికీ అందరికీ చట్టం సమానమేనని యుసిసి అందరికీ అన్వయింపచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. అయితే ఇప్పటివరకూ ఎలాంటిముసాయిదా విడుదలచేయకుండా ఉమ్మడి పౌరశిక్షాస్మృతిపై అభిప్రాయాలు సేకరించడం ఇదెక్కడి సాంప్రదాయమని ఆయన పేర్కొన్నారు. తాను పూర్తిగా ఉమ్మడి పౌరశిక్షాస్మృతిని అమలుచేయాలనే కోరుకుంటున్నట్లు తెలిపారు.
అయితే అన్ని వర్గాలనుంచి సమగ్ర అభిప్రాయసేకరణజరిపి చట్టబద్ధమైన ఆమోదనీయమైన మార్గంలో అమలుకు రావాల్సి ఉంటుందన్నారు. కొన్ని మతాల ప్రకారం కొందరికి ముస్లిం చట్టాలు మంచివని భావిస్తారని, మరొకిందరు హిందూ చట్టాలు మంచివని భావిస్తారని ఆయన పేర్కొన్నారు. 2024 ఎన్నికలకు ముందు ఈ బిల్లువస్తోందని, రామమందిరం నిర్మిస్తున్నారని, చూస్తుంటే వచ్చే ఎన్నికలవరకూ ఇది కొనసాగేటట్లు ఉందన్నారు. వాస్తవానికి 2018లో లాకమిషన్ తన నివేదికలో యుసిసిని తిరస్కరించింది. చట్టాల్లో కొన్ని మంచిచెడూ రెండూ ఉన్నాయని, లింగ సమానత్వం వంటి వాటిని ఉదహరించింది. ముస్లిం చట్టఆల్లో మెహర్ అనేది ఇప్పటిక ఉందని ఇదొక మంచి సాంప్రదాయమన్నారు. హిందూ చట్టాల్లో వైవాహిక హక్కులు పునరుద్ధరించారని, ఇది ఎంతమాత్రం ఆచరణీయం కాదన్నారు. ఇప్పటికే హిందూ అవిభాజ్య కుటుంబచట్టం ఉందని, అదిపనిచేస్తుందన్నారు. అయితే యుసిసిని రాత్రికిరాత్రే అమలుచేయలేమని, ముగ్గురుతో కమిటీ ఏర్పాటుచేసి ఉత్తరాఖండ్‌లో అమలుచేసేస్తామనడం మంచి సాంప్రదాయం కానేకాదన్నారు. తొమ్మిదుఏళ్లపాటు వారు అధికారంలో ఉన్నారు. పదో సంవత్సరంలో హటాత్తుగా వారికి ఈ ఆలోచన వచ్చింది. వారి ఉద్దేశ్యాలు వేరుగా ఉండవచ్చు కానీ తాను మాత్రం ఉమ్మడిపౌరస్మృతికి సానుకూలమేనని దీపక్ గుప్తా వెల్లడించారు. అయితే అమలుకు ముందు అన్ని మతాల సాంప్రదాయాలు, హక్కులు, చట్టాలను పరిగణనలోనికి తీసుకోవాల్సిఉంటుందని జస్టిస్ గుప్తా చెప్పారు.

# ముగ్గురు నిషేధిత ఉగ్రసంస్థల ప్రతినిధులపై ఎన్ఐఎ ఛార్జిషీట్

**ఇంఫాల్, జులై 13:** మణిపూర్‌లో కీలకమైన మైటీ తెగ నేత లీపున్‌చీఫ్‌ప్రమోత్ సింగ్‌పై పోలీసులు కేసులు నమోదుచేసారు. రెండుగ్రూపుల మధ్య హింసను ప్రేరేపించారని, నేరపూరిత కుట్రలు చేసారని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. కుకీ విద్యార్థి సంఘం ఇచ్చిన ఫిర్యాదుమేరకు కాంగ్‌పోక్పి ప్రాంతం లోని సదర్ హిల్స్ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేసారు. ఈనెల ఎనిమిదవ తేదీనే కాంగ్‌పోక్పి పోలీ సు ఎఫ్ఐఆర్ నమోదయింది. అలాగే జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ ముగ్గురు నాయకులపై దోపిడీ కేసులునమోదుచేసింది. వీరిలో ఒక మైన్మార్ జాతీయుడు కూడా ఉన్నాడు. ఉగ్రవాద సంస్థలకోసం ఈ ప్రతినిధులు నిధులు సేకరిస్తున్నట్లు ఎన్ఐఎ విచారణలో తేలింది. చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం పరిధిలో ఈ కేసునమోదయింది. నిషేధిత సంస్థలయిన పీపుల్స్ రివల్యూషనరీ ఆర్మీ, కాంగ్లెపాక్ కమ్యూనిస్టు పార్టీ, పీపుల్స్ రివల్యూషనరీ పార్టీ ఆఫ్ కాంగ్లేపాక్, యునైటెడ్ నేషనల్ లిబరేషన్‌ఫ్రంట్ సంస్థలపై ఈకేసులునమోదుచేసారు.ఎన్ఐఎ ప్రత్యేకకేసుల కోర్టులో ఛార్జిషీటును దాఖలుచేసారు. ఈ మూడు సంస్థల్లో 38 ఏళ్ల దీపక్‌శర్మ అలియాస్ cన్‌మాంగ్(మైన్మార్), సూరజ్ జైస్వాల్, మణిపూర్‌కు చెందిన షైఖామ్ బ్రూస్ మీటేయిలు కూడా ఉన్నారు. వీరందరిని 1967 చట్టవ్యతిరేక కార్యకలాపాల చట్టం కింద అరెస్టులుచేసినట్లు తెలిపారు. అలాగే విదేశీయుల చట్టం పరిధిలో కూడా వీరిపై కేసులు నమోదయ్యాయి. ఈ మూడు సంస్థల భవిష్యత్తు కార్యాచరణకోసం నిధులు సేకరిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.

# ఉక్రెయిన్‌కు నాటో అండ

## జాయింట్ కౌన్సిల్ ఏర్పాటు

**విల్నియస్ (లిథువేనియా), జులై13:** సభ్యత్వం ఇవ్వకున్నా ఉక్రెయిన్‌పై నాటో కూటమి వరాల వాన కురిపించింది. రష్యాతో పోరాడుతున్న ఉక్రెయిన్ రోణ అవసరాలు తీరుస్తామని, అవసరమైన ఆయుధాలందిస్తామని నాటోలోని జి7 దేశాలు ప్రకటించాయి. ఈ మేరకు ఉక్రెయిన్‌తో జి7 దేశాలు విడివిడిగా ఒప్పందాలు చేసుకుంటాయి. దీంతోపాటు నాటో, ఉక్రెయిన్ కౌన్సిల్‌ను ఏర్పాటు చేశారు. లిథువేనియాలో జరిగిన రెండు రోజుల నాటో కూటమి శిఖరాగ్ర భేటీ ముగిసింది. అనంతరం విడుదల చేసిన సంయుక్త ప్రకటనలో ఉక్రెయిన్‌కు అన్ని విధాలుగా అండగా ఉంటామని ఆదేశాన్ని బలోపేతం చేస్తామని నాటో దేశాలు వెల్లడించాయి. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సైతం హర్షం వ్యక్తం చేశారు. మా దేశానికి మా ప్రజలకు పిల్లలకు వారి భవితకు సంతోషకరమైన వార్తతో వెళు తున్నా. నాటోలో సభ్యత్వానికి ఇది పునా ది వేస్తుందని ఆశిస్తున్నా. నాటో మాకెంత అవసరమో నాటోకు మేమూ అంతే అవసరం అని ఆయన వ్యాఖ్యా నించారు. భవిష్యత్తులోనూ ఉక్రెయిన్‌కు తమ మద్దతు కొనసాగు తుందని ఆ దేశ రక్షణ వ్యవస్థను సుదృఢం చేస్తామని అమెరికా అధ్యక్షుడు బైడెన్ హామీ ఇచ్చారు. ఉక్రెయిన్, నాటో కౌన్సిల్‌లో భాగంగా 31 నాటో దేశాలు ఉక్రెయిన్‌తో విడివిడిగా అవసరమైనప్పుడల్లా సమావేశమవుతాయి. ఈ రోజు మేం సమానులుగా భేటీ అయ్యాం. త్వరలోనే మిత్రులుగా కలుస్తామని ఆశిస్తున్నా అని నాటో సెక్రటరీ జనరల్ స్టోల్టెన్‌బర్గ్ వ్యాఖ్యానించారు. జెలెన్‌స్కీతో కలసి ఆయన మీడియా ముందుకు వచ్చారు. మరోవైపు ఉక్రెయిన్‌కు జి7 సాయంపై రష్యా మండిపడింది. ఇది అత్యంత అవివేక నిర్ణయం ప్రమాదకరం అని రష్యా అధికార ప్రతినిధి దిమిత్రి పెస్కోవ్ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ అధ్యక్షుడు పదే పదే ఆయుధాల కోసం డిమాండ్ చేయడాన్ని బ్రిటన్ రక్షణమంత్రి బెన్ వాలెస్ తప్పుబట్టారు. అడగ్గానే డెలివరీ చేసేందుకు మేమేమైనా అమెజానా అని ప్రశ్నించారు.

# ప్రపంచంలో సగం జనాభా రుణసంక్షోభంలోనే!

## ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటొనీ గ్యుటెరస్

**న్యూయార్క్, జులై 13:** భారత్ అధ్యక్షతన జరుగుతున్న జి20 సదస్సు ద్వారా అంతర్జాతీయ ఆర్థికవ్యవస్థలో సంస్కరణలు తీసుకువచ్చే అవకాశం లభిస్తోందని, ప్రపంచదేశాల్లో అత్యధికభాగం రుణసంక్షోభంతో సతమతం అవుతున్నాయని ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోని గ్యుటర్రెస్ ఆందోళన వ్యక్తంచేసారు. సమితి విడుదలచేసిన ఒక ప్రపంచ రుణభారం అన్న నివేదికనుగ్యుటర్రెస్ ఆవిష్కరించిన అనంతరం మాట్లాడారు. మానవాళిలో సగానికిపైగా ప్రజలు అంటే 3.3బిలియన్ల మంది ఇప్పటికీ రుణాలపై వడ్డీ చెల్లింపుల కోసం సతమతం అవుతున్నారని, విద్య, ఆరోగ్యం వ్యయాలకంటే ఈ ఖర్చులే అధికంగడా ఉన్నాయన్నారు. ప్రపంచంలో సగానికిపైగా దేశాల్లో అభివృద్ధిపరంగా ఉపద్రవమే ఎదుర్కొంటున్నాయని, ప్రధానంగా రుణసంక్షోభం కీలకంగా మారిందని అన్నారు. ఈ అరక్షిత రుణాలన్నీ నిరుపేద దేశాల్లోనే ఎక్కువ ఉన్నాయని ఈపరిస్థితి అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థకు చిక్కులు తెస్తుందని పేర్కొన్నారు. ఇదొక ఉపద్రవం లాంటిదేనని ఆయన హెచ్చరించారు. మార్కెట్లు నష్టాలపాలు కావడంలేదని, ప్రజలు మాత్రం రుణభారంతో సతమతం అవుతున్నారన్నారు. ప్రపంచంలోని పేద దేశాలన్నీ ఆయా ప్రాంతాల్లోని ప్రజల రుణభారం తీర్చడానికే సేవలందించేందుకు తపనపడుతున్నాయని, వారి సంక్షోభం తీర్చాలా లేక ప్రజలకు సేవ చేయాలా అన్న మీమాంసలో పడుతున్నాయని సెక్రటరీ జనరల్ అన్నారు. ఆర్థికరంగంలో లోతైన సంస్కరణలు రాత్రికి రాత్రే రాలేవని,అనేక చర్యలు తీసుకున్న తర్వాత మాత్రమే సాధ్యం అవుతుందని గ్యుటరెస్ అన్నారు. దీర్ఘకాలిక రుణ చెల్లింపుల వ్యవస్థనను ప్రక్షాళన చేయాలని, చెల్లింపులను సస్పెండ్‌చేయడం, మధ్య ఆదాయం, స్వల్ప ఆదాయవనరులున్న దేశాల్లో కొన్ని నిర్బంధ కార్యాచరణలు అమలుచేయాల్సిన అవసరం ఎంతో ఉందని అన్నారు.

# రాఫెల్ విమానాల కొనుగోలు ప్రతిపాదనలకు డిఎసి ఆమోదం

**న్యూఢిల్లీ, జులై 13:** రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫ్రాన్స్‌కు బయలుదేరారు. ఈ సందర్భంగా ఫ్రాన్స్‌తో పాటు ఒప్పందాలు కుదుర్చుకున్నట్లు తెలిసింది. ముఖ్యంగా 26 రఫేల్ ఎం రకం యుద్ధ విమానాలు, మూడు స్కార్పీన్ శ్రేణి జలాంతర్గాములను కొనుగోలుకు భారత్ సిద్ధమైంది. ఇందుకు సంబంధించిన రక్షణశాఖ ప్రతిపాదనలకు డిఫెన్స్ అక్విజిషన్ కౌన్సిల్ (డిఎసి) తాజాగా ఆమోదం తెలిపింది. దీంతో ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ, ఆ దేశంతో ఒప్పందం కుదుర్చుకుంటే 22 సింగిల్ సీటర్ రఫేల్ మెరైన్ విమానాలు, నాలుగు రెండు సీట్ల శిక్షణ విమానాలు భారత నౌకాదళానికి అందనున్నాయి. వీటి కొనుగోలుకు సుమారు రూ.90వేల కోట్లు అవుతున్నట్లు అంచనా వేస్తున్నప్పటికీ, ఒప్పందం పూర్తైన తర్వాతే కచ్చితమైన విలువ తెలియనుంది.
వీటితో పాటు ఫ్రాన్స్‌కు చెందిన శాఫ్రాన్ కంపెనీ, భారత్‌కు చెందిన ఒక సంస్థతో కలిసి సంయుక్తంగా విమాన ఇంజిన్‌ను అభివృద్ధిచేసే అంశంపైనా ఒప్పందం కుదుర్చుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. తాజా ఒప్పందం పూర్తయితే 22 సింగిల్ సీటర్ రఫేల్-ఎం జెట్‌లు, నాలుగు శిక్షణ విమానాలు భారత నౌకాదళానికి అందనున్నాయి. వీటిని స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన విమానవాహక నౌక ఐఎన్ఎస్ విక్రాంత్‌పై మోహరిస్తారు. వాయుసేన కోసం భారత్ ఇప్పటికే 36 రఫేల్ జెట్‌లను ఫ్రాన్స్ నుంచి కొనుగోలు చేయగా, ఆ దేశ సహకారంతో భారత్‌లో ఇప్పటికే ఆరు స్కార్పీన్ జలాంతర్గాములను నిర్మించారు.

**Ref.D/171//2023, dated 12-07-2023**

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

## ఫారమ్ నెం. VI (A)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

### ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం, కాచారం గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ +41.5 ఆఫ్ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం భూమి కావలయునని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించి నందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలనుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంబందించిన యావన్మందికి యెరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టుకు సంబంధించిన పర్యావరణ ప్రభావ మదింపు క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జె 12011/74/2005-A1, తేది.25.10.2005 ప్రకారం జారీచేయబడినది.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్ట్ ఆఫీసర్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, K.R. పురం పశ్చిమగోదావరిజిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస పునరుపాధి కల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వాహకుని నియమించుచూ ప్రభుత్వ(భూసేకరణ), డిపార్టుమెంటు తేది.18.06.2016 నందు ప్రకటించబడును. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించెదరు. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం వారు / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, యూనిట్-2, ఏలూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుములముగా అధికారం ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన, కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకోవచ్చును.

### షెడ్యూల్

గ్రామం : కాచారం మండలం : వేలేరుపాడు

| వరుస సం. | రి.సర్వే నెం. | రైతు పేరు, తండ్రి/భర్త పేరు | భూమి | విస్తీర్ణం (Sq.ft) | డోర్ నెం. | అందుగల కట్టడము | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | పూనెం నాగులు తండ్రి ముత్యాలు | పుంజ | — | 2-89 | తాటాకు ఇల్లు పై కప్పువెదురు మట్టి గోడలు , బాత్ రూమ్, వంట పాక, పశువుల పాక, గరిసె | జామ -1, మామిడి -1, కుంకుడు -1, తాటి -8 |
| 2 | గ్రామ కంఠం | పూనెం కన్నయ్యతండ్రి ముత్యాలు | పుంజ | — | 2-89 | తాటాకు ఇల్లు | తాటి -5 |
| 3 | గ్రామ కంఠం | పూనెం చంద్రయ్యతండ్రి ముత్యాలు | పుంజ | — | 2-51 | పెంకిటిల్లు, బాత్ రూమ్ | నిమ్మ-1, సీతాఫలం -4, చింత -4 |
| 4 | గ్రామ కంఠం | పూనెం ముత్యయ్యతండ్రి రాజులు | పుంజ | — | 3-3 | పెంకుటిల్లు, వంట పాక | మామిడి -1, జీడిని -1, వేప -1, బొప్పాయి -1 |
| 5 | గ్రామ కంఠం | పూనెం బుచ్చయ్యతండ్రి కన్నయ్య | పుంజ | — | 3-2 | పెంకుటిల్లు వంటపాక, ధాన్యపు గరిసె, పశువుల పాక | మామిడి -2, పనస -2, చింత -1 |
| 6 | గ్రామ కంఠం | మోసం బుచ్చమ్మభర్త ముత్యాలు | పుంజ | — | 3-17 | పెంకిటిల్లు | నిమ్మ-1, ఎర్ర చందనం -6, జామ-3, కొబ్బరి-1, జీలుగు-1 |
| 7 | గ్రామ కంఠం | మోసం వెంకటేశ్వర్లు తండ్రి ముత్యాలు | పుంజ | — | 3-81 | తాటాకు ఇల్లు, వంట గది , బాత్ రూమ్ | నిమ్మ2, వేప-2, చింత-1, మామిడి-4, జామ-3, సీతా ఫలం-4 |
| 8 | గ్రామ కంఠం | ముయబోయిన అపర్ణావ్వ తండ్రి రాజులు | పుంజ | — | 3-12 | తాటాకు ఇల్లు | — |
| 9 | గ్రామ కంఠం | ముయబోయిన రాజులు తండ్రి బుచ్చయ్య | పుంజ | — | 3-13 | తాటాకు ఇల్లు, వంట గది , పశువుల పాక | మామిడి-1, జీలుగు -1 |
| 10 | గ్రామ కంఠం | పూనెం చిన్నకాంతమ్మభర్త కన్నయ్య | పుంజ | — | 3-116 | తాటాకు ఇల్లు | నిమ్మ-4, కొబ్బరి -1, చింత -1, జామ -2, మునగ 1, అరటి -4, బొప్పాయి -1, జనేఫైటు -2, ఉసిరి -1, మామిడి -3 |
| 11 | గ్రామ కంఠం | వెట్టి జయమ్మభర్త భద్రయ్య | పుంజ | — | 3-14 | పెంకుటిల్లు, బాత్ రూమ్, వంట గది | మామిడి -2, కొబ్బరి -3, చింత -1 |
| 12 | గ్రామ కంఠం | కారం సీత రామయ్యతండ్రి తమ్మయ్య | పుంజ | — | 3-106 | తాటాకు ఇల్లు, బాత్ రూమ్ | మామిడి -2, చింత -1, కొబ్బరి -1, సీతాఫలం -1, జామ -1 |
| 13 | గ్రామ కంఠం | పూనెం ముత్యాలు తండ్రి బాబీ | పుంజ | — | 3-22 | పెంకిటిల్లు , వంట గది , పశువుల పాక , బాత్ రూమ్ | మామిడి-1, నిమ్మ1, జామ-1 |
| 14 | గ్రామ కంఠం | పూనెం శ్రీనివాసరావు తండ్రి రాముడు | పుంజ | — | 3-96 | తాటాకు ఇల్లు, వంటపాక | — |
| 15 | గ్రామ కంఠం | పూనెం సీతయ్యతండ్రి రాముడు | పుంజ | — | 3-115 | తాటాకు ఇల్లు | మామిడి -3, జామ -1 |
| 16 | గ్రామ కంఠం | పూనెం దుర్గమ్మతండ్రి రాముడు | పుంజ | — | 3-117 | తాటాకు ఇల్లు, బాత్ రూమ్ | చింత చెట్లు -2 |
| 17 | గ్రామ కంఠం | గుర్ పులి రాజు తండ్రి రామూర్తి | పుంజ | — | 3-67 | ఐరెన్ షీట్ షెడ్, వంట పాక, బాత్ రూమ్ | కొబ్బరి -1 |
| 18 | గ్రామ కంఠం | సోయం రాముడు తండ్రి ముత్యాలు | పుంజ | — | 3-72 | తాటాకు ఇల్లు పై కప్పువెదురు మట్టి గోడలతో, బాత్ రూమ్, వంట పాక, షాపు | ఎర్ర చందనం-3, సీతాఫలం -3, మామిడి -2, కొబ్బరి -2 |
| 19 | గ్రామ కంఠం | వెట్ట చిట్టి బాబు రెడ్డి తండ్రి చిన్నరెడ్డి | పుంజ | — | 3-79 | తాటాకు ఇల్లు | చీమ చెట్లు -1, మామిడి -1 |
| 20 | గ్రామ కంఠం | కారం తమ్మయ్యతండ్రి బజారు | పుంజ | — | 2-43 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్, వంట పాక | అరటి -10, మునగ -1 |
| 21 | గ్రామ కంఠం | వెట్ట సత్యనారాయణ రెడ్డి తండ్రి చినారెడ్డి | పుంజ | — | 3-118 | తాటాకు ఇల్లు, బాత్ రూమ్ | సీతాఫలం -12, కొబ్బరి -1, బాదం -1, జామ -2, మామిడి -1 |
| 22 | గ్రామ కంఠం | కారం రాజులు తండ్రి పెంటయ్య | పుంజ | — | 3-5 | పెంకుటిల్లు, సీ సీ ఫ్లోరింగ్, బాత్ రూమ్, మేకల పాక, పశువుల పాక | జామ-2, సీతాఫలం -1 |
| 23 | గ్రామ కంఠం | వెట్టి భద్రమ్మభర్త కన్నయ్య | పుంజ | — | 2-89 | పెంకిటిల్లు , బాత్ రూమ్ | మామిడి-4, ఎర్ర చందనం-2, నేరేడు-1, తాడి-2 |
| 24 | గ్రామ కంఠం | వెట్టి ముత్తమ్మభర్త కన్నయ్య | పుంజ | — | 2-99 | తాటాకు ఇల్లు | — |
| 25 | గ్రామ కంఠం | సోడే రాముడు తండ్రి చిన్నయ్య | పుంజ | — | 2-97 | పెంకిటిల్లు , వంట గది , పశువుల పాక | మామిడి-1, సీతా ఫలం-1, జామ-1, జీలుగు-1, తాడి-5, నారింజ-1 |
| 26 | గ్రామ కంఠం | పూనెం జోగయ్యతండ్రి మల్లయ్య | పుంజ | — | 3-16 | తాటాకు ఇల్లు , బాత్ రూమ్, వంట గది , పశువుల పాక | — |
| 27 | గ్రామ కంఠం | వెట్ట వేణు రెడ్డి తండ్రి రామి రెడ్డి | పుంజ | — | 3-06 | పెంకిటిల్లు , వంట గది , మేకల పాక , గేదెలా పాక | సీతా ఫలం -5, నిమ్మ3, వేప-1, చింత -2, అరటి-10, మామిడి -2 |
| 28 | గ్రామ కంఠం | మోసం బజారు తండ్రి నాగులు | పుంజ | — | 3-32 | తాటాకు ఇల్లు , వంట గది , బాత్ రూమ్ | నిమ్మ2, మామిడి-4, చింత-3, ఆరి -1, సీతా ఫలం-1 |
| 29 | గ్రామ కంఠం | సోయం బుచ్చయ్యతండ్రి వెంకన్న | పుంజ | — | 3-93 | తాటాకు ఇల్లు | మామిడి-3, జామ-1 |
| 30 | గ్రామ కంఠం | సోయం విజయ బాబు తండ్రి బుచ్చయ్య | పుంజ | — | 3-93 | తాటాకు ఇల్లు | తాడి-3 |
| 31 | గ్రామ కంఠం | కారం లక్ష్మయ్యతండ్రి బజారు | పుంజ | — | 3-21 | తాటాకు ఇల్లు , పశువుల పాక , బాత్ రూమ్ | అరటి-1, మామిడి-3, చింత-2, ఎర్ర చందనం -6, నిమ్మ1 |
| 32 | గ్రామ కంఠం | మోసం సీతయ్యతండ్రి నాగులు | పుంజ | — | 2-77 | తాటాకు ఇల్లు , బాత్ రూమ్ | మామిడి-2, జామ-2 |
| 33 | గ్రామ కంఠం | కారం కృష్ణ తండ్రి కన్నయ్య | పుంజ | — | 2-61 | పెంకిటిల్లు | మామిడి-1, నిమ్మ1, జామ-2 |
| 34 | గ్రామ కంఠం | కారం వెంకన్నతండ్రి పెంటయ్య | పుంజ | — | 3-7 | తాటాకు ఇల్లు , వంట గది , పశువుల పాక | మామిడి-2, జామ-2, చింత-1, ఎర్ర చందనం -3, నిమ్మ2, సీతా ఫలం-1, తాడి-5 |
| 35 | గ్రామ కంఠం | కారం జోగారావు తండ్రి కన్నయ్య | పుంజ | — | 2-64 | పెంకిటిల్లు | మామిడి-1 |
| 36 | గ్రామ కంఠం | కారం రామమ్మభర్త కన్నయ్య | పుంజ | — | 2-9 | పెంకిటిల్లు | — |
| 37 | గ్రామ కంఠం | కారం పెంటయ్యతండ్రి ఎర్రయ్య | పుంజ | — | 2-90 | పెంకిటిల్లు | సీతా ఫలం-1, మామిడి-4, జామ-3 |
| 38 | గ్రామ కంఠం | కారం రాముడు తండ్రి పెంటయ్య | పుంజ | — | 2-19 | తాటాకు ఇల్లు, బాత్ రూమ్, మేకల పాక, పశువుల పాక, వడ్ల గరిసె, | కొబ్బరి -1, జామ -1, మామిడి -1 |
| 39 | గ్రామ కంఠం | సోడే బాబు రావు తండ్రి కన్నయ్య | పుంజ | — | 3-85 | పెంకిటిల్లు , వంట గది , బాత్ రూమ్ , పశువుల పాక | — |
| 40 | గ్రామ కంఠం | సోడే ముత్యాలు తండ్రి రాముడు | పుంజ | — | 3-25 | తాటాకు ఇల్లు | తాటి -8, నిమ్మ1, జామ -1 |
| 41 | గ్రామ కంఠం | సోడే లక్ష్మయ్యతండ్రి రాముడు | పుంజ | — | 3-83 | పెంకుటిల్లు | — |
| 42 | గ్రామ కంఠం | సోడే ముత్తమ్మభర్త జోగయ్య | పుంజ | — | 3-83 | పెంకుటిల్లు, వంట పాక, పశువుల పాక | కొబ్బరి -1, మామిడి -1 |
| 43 | గ్రామ కంఠం | సోడే రామాయమ్మభర్త పుల్లయ్య | పుంజ | — | 2-87 | పెంకుటిల్లు సిమెంట్ ఇటుకల గోడలతో, సీ సీ ఫ్లోరింగ్, ఏసి షీట్ షెడ్, బాత్ రూమ్, పశువుల పాక | మామిడి -3, జామ -2 |
| 44 | గ్రామ కంఠం | వెట్ట శ్రీ రామ రెడ్డి తండ్రి లచ్చి రెడ్డి | పుంజ | — | 3-87 | డాబ ఇల్లు, బాత్ రూమ్ | నిమ్మ-1 |
| 45 | గ్రామ కంఠం | వెట్ట అబ్బాయి రెడ్డి తండ్రి రాజారెడ్డి | పుంజ | — | 3-158 | పెంకుటిల్లు, వంట పాక, పశువుల పాక | మామిడి -1 |
| 46 | గ్రామ కంఠం | వెట్ట కాంతమ్మభర్త లచ్చిరెడ్డి | పుంజ | — | 3-61 | డాబా ఇల్లు | — |
| 47 | గ్రామ కంఠం | సోడే చెల్లమ్మతండ్రి ముత్యాలు | పుంజ | — | 3-091 | తాటాకు ఇల్లు, బాత్ రూమ్, కోళ్ళ పాక | తాటి -1 |
| 48 | గ్రామ కంఠం | వెట్ట బాల కృష్ణ రెడ్డి తండ్రి అబ్బాయి రెడ్డి | పుంజ | — | 2-25 | డాబ ఇల్లు, బాత్ రూమ్, వంట పాక, కోళపాక | జామ -4, మామిడి -2, సీతాఫలం -1 |
| 49 | గ్రామ కంఠం | సోడే బాబురావు తండ్రి ముత్యాలు | పుంజ | — | 2-74 | పెంకుటిల్లు, బాత్ రూమ్, వంట పాక | జామ -3, మామిడి -1, జామాయిల్ -2, బొప్పాయి -1 |
| 50 | గ్రామ కంఠం | సోడే రాంబాబు తండ్రి బజారు | పుంజ | — | 2-62 | తాటాకు ఇల్లు, పశువుల పాక | మామిడి -1, సపోట -2, జామ -2, నిమ్మ-1 |
| 51 | గ్రామ కంఠం | సోడే బజారు తండ్రి పుల్లయ్య | పుంజ | — | 2-61 | పెంకిటిల్లు, పశువుల పాక | మామిడి-2, సపోటా-1, నిమ్మ1, జామ-2 |
| 52 | గ్రామ కంఠం | పూనెం లక్ష్మణ రావు తండ్రి రాజులు | పుంజ | — | 2-51 | తాటాకు ఇల్లు , పశువుల పాక | నిమ్మ1, మామిడి-1 |
| 53 | గ్రామ కంఠం | పూనెం లక్ష్మణరావు తండ్రి మల్లయ్య | పుంజ | — | 3-105/a | తాటాకు ఇల్లు | — |
| 54 | గ్రామ కంఠం | సోయం చంద్రమ్మభర్త బాబీ | పుంజ | — | 3-20 | పెంకిటిల్లు , వంట గది , బాత్ రూమ్ | మామిడి-1, నిమ్మ1, జామ-2 |
| 55 | గ్రామ కంఠం | పూనెం మల్లయ్యతండ్రి ముత్యాలు | పుంజ | — | 3-23 | తాటాకు ఇల్లు పై కప్పువెదురు మట్టి గోడలు, బాత్ రూమ్, వంట పాక, పశువుల పాక | జామ -1 |
| 56 | గ్రామ కంఠం | పూనెం జోగయ్యతండ్రి లక్ష్మయ్య | పుంజ | — | 2-58 | పెంకిటిల్లు , వంట గది ,పశువుల పాక | మామిడి-1, జామ-1 |
| 57 | గ్రామ కంఠం | జోడి ముత్తమ్మభర్త కన్నయ్య | పుంజ | — | 2-58 | తాటాకు ఇల్లు | సీతా ఫలం-1, జామ-1 |
| 58 | గ్రామ కంఠం | సోయం పెంటమ్మభర్త నాగులు | పుంజ | — | 3-38 | తాటాకు ఇల్లు , వంట గది | మామిడి -2 |
| 59 | గ్రామ కంఠం | కుంజ రాజులు తండ్రి ఊరయ్య | పుంజ | — | 2-78 | పెంకిటిల్లు , వంట గది | మామిడి-1, చింత-1, జామ-1 |
| 60 | గ్రామ కంఠం | కుంజ లక్ష్మమ్మభర్త ఊరయ్య | పుంజ | — | 2-79 | తాటాకు ఇల్లు | — |
| 61 | గ్రామ కంఠం | ముయబోయిన పిచ్చమ్మభర్త వెంకయ్య | పుంజ | — | 2-56 | తాటాకు ఇల్లు , బాత్ రూమ్ | టేకు-1, నిమ్మ1, కొబ్బరి-1, తాడి-1 |
| 62 | గ్రామ కంఠం | పూనెం కామరాజు తండ్రి నాగులు | పుంజ | — | 2-14/1 | తాటాకు ఇల్లు , వంట గది , బాత్ రూమ్ , పశువుల పాక | జడ్డి -1, బొప్పాయి -1 |
| 63 | గ్రామ కంఠం | పూనెం రమణయ్యతండ్రి పెంటయ్య | పుంజ | — | 2-37 | తాటాకు ఇల్లు పై కప్పు వెదురు మరియు మట్టి గోడలు తో | — |
| 64 | గ్రామ కంఠం | ముయబోయిన రమేష్ తండ్రి చెంచయ్య | పుంజ | — | 2-55 | తాటాకు ఇల్లు , బాత్ రూమ్ | జామ-1, నిమ్మ1 |
| 65 | గ్రామ కంఠం | ముయబోయిన చెంచయ్యతండ్రి లక్ష్మయ్య | పుంజ | — | 2-54 | తాటాకు ఇల్లు | జామ -1, మామిడి -1 |
| 66 | గ్రామ కంఠం | వెట్ట వెంకన్నబాబు రెడ్డి తండ్రి చిన్నరెడ్డి | పుంజ | — | 2-66/1 | తాటాకు ఇల్లు , పశువుల పాక , మేకల పాక | — |
| 67 | గ్రామ కంఠం | వెట్ట లక్ష్మణ రెడ్డి తండ్రి చినరెడ్డి | పుంజ | — | 2-65 | తాటాకు ఇల్లు | — |
| 68 | గ్రామ కంఠం | పూనెం దుర్గారావు తండ్రి మల్లయ్య | పుంజ | — | 2-42/1 | తాటాకు ఇల్లు , బాత్ రూమ్ | — |
| 69 | గ్రామ కంఠం | పూనెం సుబ్బమ్మభర్త మల్లయ్య | పుంజ | — | 2-53 | తాటాకు ఇల్లు | జామ-1, మామిడి-1 |
| 70 | గ్రామ కంఠం | పూనెం నాగేశ్వర రావు తండ్రి పుల్లయ్య | పుంజ | — | 2-91 | ఏసి షీట్ షెడ్ హౌస్, బాత్ రూమ్ | ఖర్జూర -1 |
| 71 | గ్రామ కంఠం | పూనెం రంగమ్మభర్త పిచ్చయ్య | పుంజ | — | 3-99 | తాటాకు ఇల్లు, బాత్ రూమ్ | మామిడి -1, జామ -1 |
| 72 | గ్రామ కంఠం | పూనెం ప్రసాద్ తండ్రి సీతయ్య | పుంజ | — | 3-98 | తాటాకు ఇల్లు, బాత్ రూమ్ | జామ -3, మామిడి -1, నిమ్మ1 |
| 73 | గ్రామ కంఠం | సోడే మంగమ్మభర్త నాగేశ్వర రావు | పుంజ | — | 2-47 | పెంకుటిల్లు, బాత్ రూమ్, వంటపాక, పశువుల పాక | నిమ్మ-1, తాటి -10, కొబ్బరి -1, సీతాఫలం -2 |
| 74 | గ్రామ కంఠం | పూనెం రాజులు తండ్రి జోగయ్య | పుంజ | — | 2-40 | తాటాకు ఇల్లు పై కప్పు వెదురు మట్టి గోడలతో, సిసి ఫ్లోరింగ్, బాత్ రూమ్, వంట పాక, పశువుల పాక | సీతాఫలం -3, చింత -1, నిమ్మ 1, మామిడి -2, ఎర్ర చందనం -3 |
| 75 | గ్రామ కంఠం | పూనెం ఆదెమ్మభర్త పెంటయ్య | పుంజ | — | 3-65 | పెంకుటిల్లు పై కప్పుసిమెంట్ గోడలతో, సి సి ఫ్లోరింగ్, బాత్ రూమ్, వంట పాక | మామిడి -2, నిమ్మ-4, జామ -1 |
| 76 | గ్రామ కంఠం | సోయం జోగయ్యతండ్రి తమ్మయ్య | పుంజ | — | 2-54 | తాటాకు ఇల్లు | మామిడి -3, జామ -1 |
| 77 | గ్రామ కంఠం | సోయం కామరాజు తండ్రి జోగయ్య | పుంజ | — | 3-48 | పెంకుటిల్లు | మామిడి -1, చింత -1, జామ -1, పనస -1 |
| 78 | గ్రామ కంఠం | సోయం రామమ్మభర్త దూలయ్య | పుంజ | — | 2-28 | తాటాకు ఇల్లు, వెదురు మరియు మట్టి గోడలు, బాత్ రూమ్ | మామిడి -1, జామ -1, నిమ్మ1 |
| 79 | గ్రామ కంఠం | పూనెం ముత్తమ్మభర్త పెంటయ్య | పుంజ | — | 2-28 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు | నిమ్మ-1 |
| 80 | గ్రామ కంఠం | సోయం కన్నమ్మభర్త రాముడు | పుంజ | — | 3-90 | తాటాకు ఇల్లు, వెదురు మరియు మట్టి గోడలు | — |
| 81 | గ్రామ కంఠం | పొడియం రమణయ్యతండ్రి సీతారాములు | పుంజ | — | 3-92 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్, వంట పాక, పశువుల పాక | జామ -2, మామిడి -1 |
| 82 | గ్రామ కంఠం | ముయబోయిన కృష్ణ తండ్రి బుచ్చయ్య | పుంజ | — | 2-67 | పెంకుటిల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్, కోళపాక, వంట పాక, పశువుల పాక | మామిడి -1, నిమ్మ-1, కొబ్బరి -1, సీతాఫలం -1 |
| 83 | గ్రామ కంఠం | పూనెం నాగులు తండ్రి వీరయ్య | పుంజ | — | 3-14 | తాటాకు ఇల్లు, వెదురు మరియు మట్టి గోడలు | మామిడి -2 |
| 84 | గ్రామ కంఠం | పూనెం దుర్గారావు తండ్రి నాగులు | పుంజ | — | 3-39 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్, పశువుల పాక | నిమ్మ-2, జామాయిల్ -2, మామిడి -1, చింత -1 |
| 85 | గ్రామ కంఠం | ముయబోయిన బాబురావు తండ్రి బుచ్చయ్య | పుంజ | — | 2-24 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్, పశువుల పాక | మామిడి -2, కొబ్బరి -1, జీలుగ -1 |
| 86 | గ్రామ కంఠం | పూనెం లక్ష్మయ్యతండ్రి జోగయ్య | పుంజ | — | 2-22 | తాటాకు ఇల్లు, వెదురు మరియు మట్టి గోడలు, బాత్ రూమ్ , పశువుల పాక | చింత -4, మామిడి -1, నిమ్మ2, సీతాఫలం -1 |
| 87 | గ్రామ కంఠం | పూనెం వెంకయ్యతండ్రి రాముడు | పుంజ | — | 3-68 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్, వంట పాక | మామిడి -2, జామ -1, నిమ్మ-1, బొప్పాయి -2 |
| 88 | గ్రామ కంఠం | ముయబోయిన నాగేశ్వర రావు తండ్రి వెంకయ్య | పుంజ | — | 2-23 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్, వంట పాక | సీతాఫలం -2, మామిడి-3, నిమ్మ -2, చింత -2, జామ -2, కుంకుడు -1, ఎర్ర చందనం - |
| 89 | గ్రామ కంఠం | పూనెం రాముడు తండ్రి వీరయ్య | పుంజ | — | 3-17 | తాటాకు ఇల్లు, వెదురు మరియు మట్టి గోడలు | నిమ్మ-1, కొబ్బరి -1, జామ -1, మామిడి -1 |
| 90 | గ్రామ కంఠం | పూనెం ముత్తమ్మభర్త లక్ష్మయ్య | పుంజ | — | 2-20 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్ | మామిడి -2, జామ -1, నిమ్మ-1 |
| 91 | గ్రామ కంఠం | పూనెం ముత్యయ్యతండ్రి వీరయ్య | పుంజ | — | 2-16 | తాటాకు ఇల్లు | — |
| 92 | గ్రామ కంఠం | సోడెం సీతారామయ్యతండ్రి ముత్యాలు | పుంజ | — | 2-30 | పెంకుటిల్లు, బాత్ రూమ్, వంటపాక, పశువుల పాక | మామిడి -1, నిమ్మ-1, బొప్పాయి -1 |
| 93 | గ్రామ కంఠం | దరుల లక్ష్మయ్యతండ్రి రాముడు | పుంజ | — | 2-15 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్, వంట పాక, ఎడ్ల పాక | మామిడి -2, చింత -2 |
| 94 | గ్రామ కంఠం | పూనెం నాగమ్మభర్త తమ్మయ్య | పుంజ | — | 2-7 | తాటాకు ఇల్లు | కొబ్బరి -1, చింత -1, జామ -1, సీతాఫలం -6, నిమ్మ-2 |
| 95 | గ్రామ కంఠం | పూనెం సీతారామయ్యతండ్రి తమ్మయ్య | పుంజ | — | 2-7/1 | తాటాకు ఇల్లు | చింత -1 |
| 96 | గ్రామ కంఠం | దరుల సీతయ్యతండ్రి రాముడు | పుంజ | — | 2-2 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, ఏసి షీట్ షెడ్, టైలరింగ్ షాప్, బాత్ రూమ్ | మామిడి -2, నిమ్మ-1 |
| 97 | గ్రామ కంఠం | దిరుల చెల్లమ్మభర్త రాముడు | పుంజ | — | 2-2 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, కోళపాక, పశువుల పాక | — |
| 98 | గ్రామ కంఠం | వెట్ట సరస్వతి తండ్రి లచ్చిరెడ్డి | పుంజ | — | 3-59 | తాటాకు ఇల్లు | — |
| 99 | గ్రామ కంఠం | వెట్ట పోసమ్మతండ్రి రామిరెడ్డి | పుంజ | — | 2-59 | పెంకుటిల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్, పశువుల పాక | కొబ్బరి -1, నిమ్మ-3, మామిడి -4 |
| 100 | గ్రామ కంఠం | ముయబోయిన లక్ష్మయ్యతండ్రి మల్లప్ప | పుంజ | — | 2-12 | పెంకుటిల్లు పై కప్పువెదురు మరియు మట్టి గోడలతో, బాత్ రూమ్, మేకల పాక, ఎడ్ల పాక | ఒక్క1, చింత -1, మామిడి -3, జామ -1, నిమ్మ-1, కుంకుడు -1, కరివేపాకు -1 |
| 101 | గ్రామ కంఠం | పూనెం జోగయ్యతండ్రి కన్నప్ప | పుంజ | — | 2-13 | తాటాకు ఇల్లు, వెదురు మరియు మట్టి గోడలు, బాత్ రూమ్, పశువుల పాక, వంట పాక | మామిడి -3, చింత -1, నిమ్మ-1, జామ -1 |
| 102 | గ్రామ కంఠం | పూనెం పుల్లయ్యతండ్రి కన్నయ్య | పుంజ | — | 2-5 | పెంకుటిల్లు పై కప్పువెదురు మరియు మట్టి గోడలు, శాప్ హౌస్, వంట పాక | చింత -3, మామిడి -4, నిమ్మ-1 |
| 103 | గ్రామ కంఠం | ముయబోయిన జోగరావు తండ్రి వెంకయ్య | పుంజ | — | 2-33 | తాటాకు ఇల్లు, వెదురు మట్టి గోడలు, బాత్ రూమ్, పశువుల పాక | చింత -2, నిమ్మ-1, సీతాఫలం -1, మామిడి -1 |
| 104 | గ్రామ కంఠం | ముయబోయిన వెంకయ్యతండ్రి మల్లప్ప | పుంజ | — | 3-101 | పెంకుటిల్లు పై కప్పువెదురు మట్టి గోడలతో, తాటాకుల ఇల్లు, బాత్ రూమ్, వంట పాక | చింత -1, మామిడి -1, నిమ్మ-1 |
| 105 | గ్రామ కంఠం | వెట్ట పార్వతి తండ్రి ముక్కిరెడ్డి | పుంజ | — | 2-6 | తాటాకు ఇల్లు పై కప్పుసిమెంట్ ఇటుకల తో గోడలు, సి సి ఫ్లోరింగ్, బాత్ రూమ్, వంటపాక, యడ్ల పాక | మామిడి -1, కుంకుడు -1, చింత -1, అరటి -8 |
| 106 | గ్రామ కంఠం | బీరబోయిన శేఖర్ తండ్రి ముత్యాలు | పుంజ | — | 2-8/01 | తాటాకు ఇల్లు, వెదురు మరియు మట్టి గోడలు, బాత్ రూమ్, పశువుల పాక, వంట పాక | జామ -1, మామిడి -1, నిమ్మ-1 |
| 107 | గ్రామ కంఠం | బీరబోయిన ముత్యాలు తండ్రి రాజులు | పుంజ | — | 2-8 | పెంకుటిల్లు, వెదురు మరియు మట్టి గోడలతో, వంట పాక, బాత్ రూమ్, పశువుల పాక | అరటి -15, జామ -1, మామిడి -3, సీతాఫలం -4, నిమ్మ-1 |
| 108 | గ్రామ కంఠం | ముయబోయిన లక్ష్మయ్యతండ్రి వెంకయ్య | పుంజ | — | 3-107/a | తాటాకు ఇల్లు, వెదురు మరియు మట్టి గోడలు, బాత్ రూమ్, పశువుల పాక, గరిసె | నిమ్మ-1, అశోక -1,జామ -1, మామిడి -2 |
| 109 | గ్రామ కంఠం | ముయబోయిన ముత్తమ్మభర్త మల్లప్ప | పుంజ | — | 3-106/a | తాటాకు ఇల్లు | — |
| 110 | గ్రామ కంఠం | ముయబోయిన రామమూర్తి తండ్రి బుచ్చయ్య | పుంజ | — | 3-121 | తాటాకు ఇల్లు, బాత్ రూమ్ | — |
| 111 | గ్రామ కంఠం | పూనెం ముత్యాలు తండ్రి కన్నప్ప | పుంజ | — | 2/19 | తాటాకు ఇల్లు | అరటి -1, మామిడి -3, జన్ప-1, రాంఫలం -1, చింత -1 |

సం/- ఎస్.సరళా వందనం, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (LA)
పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్, రాజమహేంద్రవరం

# ఎల్లుండి నుంచి అమ్మ డెయిరీ పాలను సేకరిస్తుంది

- పాడి రైతులను ప్రోత్సహించేందుకే రుణాలిప్పిస్తున్నాం
- 98 శాతం మందికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి
- రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, జులై 13 ప్రభాతవార్త బ్యూరో** పాడి రైతులకు అమ్మ డెయిరీ అండగా ఉంటుందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం రాప్తాడు మండలం ఎం.బండమీదపల్లిలో సచివాలయాన్ని జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలోపాల్గొన్నారు. ఈ సందర్భంగా దరఖాస్తు


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే, జడ్పి చైర్మన్

చేసుకున్న పలువురికి 191 సర్టిఫికెట్లను అందజేశారు. అనంతరం సచివాలయం-2 పరిధిలో జగన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అర్హులైన వారిలో 98 శాతం మందికి సంక్షేమ పథకాలు అందుతున్నాయి. ఎక్కడో ఒకటో రెండు శాతం రాని వారికి కూడా స్పిట్ ఆప్షన్ ఇస్తూ వారు కూడా అర్హత పొందేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలకు మంచి చేసే విషయంలో పోటీ పడాలి. పపరిటాల సునీత ఉన్నప్పుడు అమ్మఒడి వచ్చిందా..? పరిటాల సునీత ఉన్నప్పుడు ఇళ్లు వచ్చాయా..? ఈ రోజు ఆలమూరు వద్ద 6వేల ఇళ్లు కడుతున్నాం.. వివిధ సర్టిఫికెట్ల కసం దరఖాస్తు చేసుకునేందుకు గతంలో ఈసేవా కేంద్రాల చుట్టూ తిరిగేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. జగనన ్న సురక్ష కార్యక్రమంలో భాగంగా సచివాలయాల ఉద్యోగులు, వాలెంటీర్లు ఇంటింటికీ వచ్చి అవసరమైన సర్టిఫికెట్ల కోసం వారే దరఖాస్తు చేస్తున్నారు. ఇదో మంచి కార్యక్రమం అన్నారు. ఈ సందర్భంగా ఆత్మకూరు మండలంలోని పాడి రైతులు, ఇతర ప్రజలకు రుణాలిప్పించేందుకు ఏర్పాటు చేసిన రుణమేళా గ్రాండ్ సక్సెస్ అయింది. ఏడిసిసి బ్యాంకు, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, కెనరాబ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు సహకారంతో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆవులకొనుగోలుకు బ్యాంకుల సహకారంతో రుణ్యాలివ్వడానికి ముందుకు వచ్చారన్నారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ మంజూరు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పాడి ఉన్న వారందరూ గేదెల పెంపకాన్ని ప్రోత్స హించాలని ఎమ్మెల్యే కోరారు. ఇంకా కొన్ని ఆవులు కొనుగోలు చేయండి, దగ్గరలోనే అమ్మ డెయిరీని ఏర్పాటు చేసుకున్నాం. ఇతర డెయిరీల కంటే కూడా లీటరుపై అదనంగా ఒకరూపాయి ఇవ్వబోతున్నామన్నారు. రెండు రోజుల్లో పాల సేకరణ కూడా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి బ్యాంకు చైర్మన్ లిఃత, మాజీ చైర్మన్‌పామిడి వీరాంజినేయులు, డిఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, ఏడిసిసి బ్యాంకు, స్టేట్ బ్యాంకు, కెనరాబ్యాంకు, ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు ప్రతినిధులు పరిశ్రమల శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఓపెన్ బుక్ పద్ధతిలో పరీక్షా విధానం!

>>సిఎం జగన్ స్పష్టం చేసారు. తాడేపల్లి కార్యాలయంలో విద్యాశాఖ అధికారులు, విశ్వవిద్యాలయాల ఉప సంచాలకులతో ఉన్నత విద్యలో సంస్కరణలపై ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నత విద్యపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. బోధన, నైపుణ్యాభివృద్ధి, ఎమర్జింగ్ టెక్నాలజీస్ అనుసంధానంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మనం ఉన్నత విద్యారంగంలో మార్పులను తీసుకుని రావడం వలన విద్యార్థి మారుతున్న శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా సంసిద్ధుడవుతారన్నారు. ఏఐ, వర్చువల్ రియాల్టీ, అగ్‌మెంటేషన్ రియాల్టీలపై మనం దృష్టి పెట్టాలన్నారు. ఈ విద్యార్థులు నూతన ఆలోచనా విధానాలకు అనుగుణంగా, నూతన ఆవిష్కరణలు చేసే విధంగా వారి విద్యాబోధన, విధానాలుండాలన్నారు. ఆయా రంగాల్లో సృజనాత్మక ఆలోచన విధానాలతో నూతన ఆవిష్కరణలను సృష్టించే దిశలో విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. ఇది అత్యంత అవసరమన్నారు. ఇప్పటికే మన విద్యార్థులపై అంతర్జాతీయ స్థాయిలో దృష్టి ఉందన్నారు. మనం పాఠశాలల స్థాయి నుంచే ప్రపంచస్థాయిలో విద్యను అందిస్తున్నామన్నారు. అంతర్జాతీయ పరీక్షా విధానంలోనే అనుహ్యాంగా మార్పులు ఉంటాయన్నారు. అంతర్జాతీయ స్థాయి పరీక్షా విధానాలను మనం మన విద్యావ్యవస్థలో తీసుకుని రావాలన్నారు. ఇప్పుడు ప్రపంచ విద్యారంగంలో పోటీని సృష్టించే దిశలో మన విద్యావిధానంలో మార్పు రావాలన్నారు. విశ్వవిద్యాలయాల వైస్ చాన్స లర్లు తమ యూనివర్శిటీకే పరిమితం కాకుండా ఇతర వర్శిటీలతో తరచు అనుసంధానం కావాలన్నారు. సాంకేతిక విద్యలో వస్తున్న మార్పులు ఎప్పటికప్పుడు గమనించాలన్నారు. కొత్త కోర్సులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు., కోర్సు ల విషయంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వర్చువల్‌గా విద్యను అందించే విధంగా ప్రయత్నం చేయాలన్నారు. కృత్రిమ మేధోవిధానంపై మనం తీసుకుంటున్న విధానాలు ఇతరులకు ఆదర్శంగా ఉండాలన్నారు. మనం పరీక్షా విధానంలో తీసుకునే మార్పుల్లో కచ్చితంగా ఓపెన్ బుక్ విధానంలో పరీక్షలు అంశాన్ని పరిగణనలోకి తీసుకోవాలన్నారు. జాతీయ విద్యావిధానంలో కావాల్సిన కోర్సు ల, లెర్ని ్నంగ్ ఆప్షన్లపై చర్చించాలన్నారు. గ్లోబల్‌గా ఎడ్యుకేషన్ మాప్‌లో ఏపీ ఉండాలంటే ఎలాంటి చర్యలు తీసుకోవాలో చర్చించాలన్నారు. వ్యవసాయ రంగంలో అభివృద్ధి జరగాలని, అందుకు విధానంలో మార్పులు కావాలన్నారు. విద్యావ్యవస్థలో వ్యవసాయరంగంలో లోయర్, హయ్యర్ ఎడ్యుకేషన్‌లో టెక్నాలజీని వినియోగించి మార్పులు తీసుకుని రావాలన్నారు, అంతర్జాతీయ స్థాయిలో విద్యాసంస్థలతో ఎంవోయూలు పెంచుకోవాలని సీఎం జగన్ ఆదేశించారు. అంతర్జాతీయ స్థాయిలో మెరుగైన విద్యావిధానం తీసుకుని రావాలని సీఎం జగన్ కోరారు. వైద్య విద్యలో కృత్రిమ మేధో సంపత్తి ద్వారా మెరుగైన ఫలితాలు ఉంటాయన్నారు. వైద్య విధానంలో తీసుకుని వచ్చే మార్పులు రోగులకు ఆధునాతన పద్ధతుల్లో మెరుగైన వైద్యం అందించేలా వైద్యవిద్యార్థులకు విద్యాబోధన అందించాలని సిఎం జగన్ ఆదేశించారు, మన విద్యార్థులు క్రియేటర్లుగా ఉండాలన్నారు. అంతే తప్పించి ఫాలోవర్లుగా ఉండకూడదన్నారు. ఉన్నత విద్యలో నాలెడ్జె క్రియేటర్లుగా ఉండాలని సిఎం జగన్ సూచించారు. రానున్న రోజుల్లో పరీక్షా విధానంలో సమూలరీతిలో మార్పులు తీసుకుని వచ్చే అవకాశం ఉందన్నారు. ఉన్నత విద్యా వ్యవస్థలో మన ఆలోచనా విధానంలో ఎటువంటి మార్పులుండాలనే అంశంపై ఆయా విశ్వవిద్యాలయాల ఉప సంచాలకులతో సీఎం జగన్ ముఖాముఖిగా అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. జాతీయ స్థాయిలో మన విశ్వవిద్యాలయాలు టాప్ టెన్‌లో ఉండే విధంగా ఎటువంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై వారి నుంచి సూచనలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో ఇప్పటి విశ్వవిద్యాలయాల పరిస్థితులపై ఆలోచన చేయాలన్నారు. మనం ఎలా ఉన్నత విద్యా ప్రమాణాలు సాధించాలనే విషయంపై అవగాహన అవసరమన్నారు. ఉన్నత విదా ్యలయాలను విద్యార్థి బయటకు రాగానే ఉపాధి లభించేదిశలో మనం చర్యలు తీసుకుంటున్నామన్నారు. వీటంటిన్నింటిని కార్యచరణలో సఫలం చేయాలన్నారు. మనం అందుకే ప్రపంచ స్థాయి ప్రమాణాలతో విద్యను పూర్వ ప్రాథమిక విద్యా స్థాయి నుంచి అందిస్తున్న అంశాన్ని గమనించాలన్నారు. ప్రతి ప్రణాళికయుతంగా ఉండాలన్నారు. విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ విద్యావిధానంలో మన ప్రభుత్వం సిఎం జగన్ నేతృత్వంలో తీసుకుని వస్తున్న మార్పులను ఇతర రాష్ట్రాలు ఆసక్తిగా చూస్తున్నాయన్నారు. పేద వర్గాలకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారు జాతీయ అంతర్జాతీయ రంగాల్లో ఉన్న పోటీని తట్టుకునే దిశలో తీర్చిదిద్దాలన్నదే సీఎం జగన్ లక్ష్యమన్నారు. సీఎం జగన్ ఆదేశాలు, ఆలోచనలకు అనుగుణంగా పాఠశాలలు ప్రభుత్వ విద్యాసంస్థల్లో తీసుకు వచ్చిన మార్పులు అనుహ్య ఫలితాలను సాధించాయన్నారు. ఇంటర్ విద్యలోను ప్రభుత్వ సంస్థలు మంచి ఫలితాలను చూసామన్నారు. ఈ ఫలితాలను ఉన్నత విద్యస్థాయిలో సాధించాలన్నారు. ఉన్నత విద్యారంగంలో భోదన, బోధనేతర సిబ్బందిని పూర్తి స్థాయిలో భర్తీ చేస్తున్నామన్నారు. విద్యామండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి, ఆంధ్రా విశ్వవిద్యాలయం వైఎస్ చాన్స లర్లు ప్రసాదరెడ్డి, ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం విసి విష్ణువర్దన్‌రెడ్డి, పద్మావతి విశ్వవిద్యాలయం విసి ఆచార్య భారతీ, వైఎస్సా ర్ వైద్యఆరోగ్య విశ్వవిద్యాలయం విసి బాబ్జి, జెఎన్టీయూ విశ్వవిద్యాలయం వీసీ ప్రసాదరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

: మంత్రి సురేష్

**ఒంగోలు, జూలై13, ప్రభాతవార్త ప్రతినిధి:** పట్టణాభివృద్ధి పనులపై ప్రత్యే శ్రద్ధతో ప్రభుత్వం నిధులు ఖర్చుచేస్తోందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖమంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. ఎపి అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో




జరుగుతున్న పనులపై విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో గురువారం మంత్రిసమీక్ష నిర్వహించారు.. చేపట్టిన పనుల పురోగతి , పెండింగ్ పనులపై ఆయన ఈసందర్భంగా సమీక్షించారు.. పనుల వివరాలు, నిధుల ఖర్చు, పనులు పూర్తి చేసే కాల వ్యవధిని అధికారులు వివరించారు.. ఈసందర్భంగా మంత్రి సురేష్ మాట్లాడుతూ, పట్టణాభివృద్ధి, సుందరీకరణ, నీటి శుద్ధి తదితర కార్యక్రమాను వేగంగా పూర్తిచేయాలని అన్నారు. విశాఖలో వేస్ట్ వాటర్ రీసైక్లింగ్, సరఫరా పనులు తదితర పనులపై దృష్టి సారించాలని అన్నారు. వీఎంఆర్డీఏ పరిధిలో రూ.80 కోట్లతో చేపట్టిన కమర్షియల్ కాంప్లెక్స్, మల్టీలెవల్ కార్ పార్కింగ్ పనుల్లో ఇప్పటికే 49శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు చెప్పగా, మిగిలిన పనులు పూర్తిచేయాలన్నారు.. పులివెందుల మోడల్ టౌన్‌గా రూపొందించటంలో భాగంగా జరుగుతున్న పనులను మంత్రి సురేష్ సమీక్షించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన టిడ్కో ఇళ్లపై కూడ ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. విద్యుదీకరణ పనులతోపాటు సోలార్ ప్లాంట్ల ఏర్పాటుపై సమీక్షించిన మంత్రి ఎర్రగొండపాలెం నియోజకవర్గ పరిధిలోని పాలుట్ల గిరిజన గూడెంలో సోలార్ ప్లాంట్‌లు ఏర్పాటు, వాటి పరిరక్షణ, గిరిజన గూడెంలకు వెలుగులు ఇచ్చేందుకు కావాల్సిన చర్యలు చేపట్టాలని ప్రత్యేకంగా కోరారు. ఈ సమీక్షా సమావేశంలో సిఇఒ నారాయణరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం అందించడంలో ఆధ్యాత్మిక వేత్త శ్రీఎం ఆదర్శనీయం కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి

**మదనపల్లె, జులై 13 ప్రభాతవార్త :** నిరుపేద కుటుంబాలకు విద్య, వైద్యం అందించడంలో సత్సంగ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఆధ్యాత్మికవేత్త శ్రీఎం ఆదర్శనీయమని కేంద్ర రోడ్డు రవాణాశాఖామంత్రి నితిన్‌గడ్కరి అన్నారు. గురువారం మదనపల్లెలోని సత్సంగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన 50పడకల మల్టిస్పెషాలిటి స్వస్థ్య ఆసుపత్రిని శ్రీఎం, రాజంపేట ఎంపి మిథు న్‌రెడ్డితో కలసి కేంద్రమంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి శ్రీఎం సేవలను కొనియాడారు. కోవిడ్-19 సమయంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని మదనపల్లెలో ఓ మల్టి స్పెషాలిటి ఆసుపత్రిని నిర్మించాలని సంకల్పించారన్నారు. ఈ ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందుతాయని తెలియజేశారు. 2021లో అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవిద్ ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయగా తాను ప్రస్తుతం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల్లో ఎంతో మంది మరణిస్తున్నారని ప్రమాదాలు సంబవించినపుడు వారిని తొందరగా ఆసుపత్రిలో చేర్పిస్తే ప్రాణాలను రక్షించుకోవచ్చునన్నారు. మదనపల్లె పరిసర ప్రాంతాల్లో ఏవైనా ప్రమాదాలు జరిగితే స్వస్థ్య ఆసుపత్రి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు.
మావవతా విలువలు, ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ అనే మూడు అంశాలు మన సమాజానికి మూడు మూల స్థంభాలను వీటిని దృష్టిలో పెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆత్మనిర్బర్ భారత్ అనే నినాదాన్ని ఇచ్చారన్నారు. రోడ్డు నిర్మాణాల్లో ఎన్నో చెట్లు నరికివేయాల్సి వస్తుందని వీటికి ప్రత్యామ్నాయంగా చెట్లును నిర్మిస్తున్నామన్నారు.

# దేశమంతా మంగళగిరి వైపు చూసేలా అభివృద్ధి చేస్తా

- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**మంగళగిరి, జూలై 13, ప్రభాతవార్త :** మంగళగిరి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే దేశమంతా మంగళగిరి నియోజకవర్గం వైపు చూసేలా ప్రగతిపథంలో నడిపిస్తానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ భరోసా ఇచ్చారు. ఉండవల్లి నివాసంలో గురువారం నారా లోకేష్ సమక్షంలో మంగళగిరి నియోజకవర్గానికి చెందిన వైసీపీ నేతలు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ తానుస్వల్ప తేడాతో ఓడిపోయినా నాలుగేళ్ళుగా నియోజకవర్గంలో ప్రజల కోసం 23సంక్షేమ పథకాలు-అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నానని తెలిపారు. ఆరోగ్యరథం, పెళ్ళికానుక, తోపుడుబండ్లు, జలధార, కుట్టుమిషన్లు, వెల్డింగ్ మిషన్లు, పండుగ కానుకలు, చేనేతలు-స్వర్ణకారుల సంక్షేమానికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టిన ఘనత తనదేనన్నారు. మన రాష్ట్రంలో 175నియోజకవర్గాల్లో ఏ ఒక్క ఎమ్మెల్యే అయినా, ఓడిపోయిన వారైనా నేను చేసినట్లు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేశారేమో కనుక్కోండని ప్రజలకు సూచించారు. మీరు రెండుసార్లు గెలిపించిన ఎమ్మెల్యే వల్ల మీ జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా? నేను చేసిన సంక్షేమంలో కనీసం 10శాతం అయినా చేశాడా అని ప్రశ్నించగా లేదంటూ జనాలు జవాబిచ్చారు. తనని గెలిపిస్తే పేదరికం లేని, ఆదర్శ నియోజకవర్గంగా మంగళగిరిని తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. నేను పాదయాత్రలో ఉన్నా మనసంతా మంగళగిరిపైనే ఉంటుందన్నారు. ప్రతీరోజు మంగళగిరి నియోజకవర్గం, ప్రజల బాగోగుల గురించి తెలుసుకుంటూనే ఉంటానన్నారు. ఎవరైనా కష్టంలో ఉన్నానని, సమస్య ఉందని మేసెజ్ పంపినా కూడా స్పందిస్తాననిభరోసాఇచ్చారు. వైకాపాపాలనలోఅభివృద్ధి లేదని, ధరలు పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తంచేసారు.

# 16న అవగాహన...లో ఆరోగ్యసభ

**గుంటూరు కల్చరల్, జూలై 13, ప్రభాతవార్త :** అవగాహన సంస్థ ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఆరోగ్యసభల్లో భాగంగా ఈవారం బ్రెయిన్ స్ట్రోక్, తదితర నరాల సంబంధిత వ్యాధులపై సభ ఏర్పాటుచేయబడింది సంస ్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు.. జూలై 16 ఆదివారం ఉదయం 11గంటలకు అవగాహన సంస్థ కార్యాలయంలో జరిగే ఆరోగ్యసభకు ప్రముఖ నూ ్యరోఫిజీషియన్ డాక్టర్ ఎస్.కుమార్‌వేలు ప్రధానవక్తగా పాల్గొంటారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అవగాహన సంస్థ విజ్ఞప్తిచేస్తుంది.


Ref.D/173//2023, dated 12-07-2023

స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) వారి కార్యాలయం
పోలవరం ఇరిగేషన్ ప్రొజెక్ట్, రాజమహేంద్రవరం

ఫారమ్ నెం. VI (A)

(2013 వ సంవత్సరం 30 వ చట్టం భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలో న్యాయరమైన నష్టపరిహారం పొందే హక్కు పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) మరియు ఆంధ్రప్రదేశ్ నియమావళి 2014లో రూల్ 19, సబ్ రూల్ (1) ననుసరించి)

ప్రాథమిక ప్రకటన

ఈ దిగువ షెడ్యూల్ లో చూపబడిన పశ్చిమగోదావరి జిల్లా వేలేరుపాడు మండలం, తుర్పుమెట్ట గ్రామము నందలి ప్రజా ప్రయోజనమునకై అనగా కాంటూర్ + 41.5 ఆఫ్ పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు ముంపునకు గురయ్యే నిమిత్తం భూమి కావలయునని స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము భావించి నందున, 2013వ సంవత్సరము, 30వ చట్టం వలన భూసేకరణ, పునరావాసం, పునఃస్థాపనలలో న్యాయపరమైన నష్టపరిహారం పొందే హక్కు, పారదర్శకత చట్టంలో సెక్షన్ 11(1) నిబంధనలనుసరించి ఈ విషయము గురించి ఇందుకు సంబంధించిన యావన్మందికి యెరుక నిమిత్తం ఇందుమూలముగా నోటీసు జారీచేయబడినది.

పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, కు సంబంధించిన పర్యావరణ ప్రభావ మదింపు క్లియరెన్స్ భారత ప్రభుత్వం వారి అటవీ మరియు పర్యావరణ మంత్రిత్వశాఖ వారి లేఖ నెం.జె 12011/74/2005-A1, తేది.25.10.2005 ప్రకారం జారీచేయబడినది.

చట్టంలోని విభాగం 43(1) క్రింద ప్రాజెక్ట్ ఆఫీసర్, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, K.R. పురం పశ్చిమగోదావరిజిల్లా వారిని బాధిత కుటుంబాలకు పునరావాస పునరుపాధి కల్పన కల్పించు నిమిత్తం కార్యనిర్వహకుని నియమించుచూ ప్రభుత్వ(భూసేకరణ), డిపార్టుమెంటు తేది.18.06.2016 నందు ప్రకటించబడును. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు చట్టంలోని విభాగము 12 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించెదరు. స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం వారు / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూ.సే), పోలవరం ఇరిగేషన్ ప్రొజెక్టు, యూనిట్-2, ఏలూరు వారికి, వారి సిబ్బందికి, పనివారికి ఇందుములముగా అధికారం ఇవ్వబడినది. పై చట్టంలోని సెక్షన్ 11(4) ననుసరించి, ఈ ప్రాథమిక ప్రకటన వెలువడిన తేదీ నుంచి ప్రత్యేక కలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉపకలెక్టర్ (భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు, కుడి ప్రధాన, కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ముందస్తు అనుమతి లేనిదే ఏ వ్యక్తి ప్రకటనలో తెలిపిన భూమిని ఏ విధమైన అమ్మకం/కొనుగోలు (క్రయ విక్రయములు) లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియచేయడమైనది.

పై చట్టంలో సెక్షన్ 15 ననుసరించి భూసేకరణ పై ఏమైనా అభ్యంతరములు/ ఆక్షేపణలు ఉన్నయెడల సంబంధించిన వ్యక్తి/వ్యక్తులు ఈ ప్రకటనలు ప్రచురించబడిన తేదీ నుండి 60 (అరువది) దినములలోగా ప్రత్యేక కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, రాజమహేంద్రవరం/ ప్రత్యేక ఉప కలెక్టర్(భూసేకరణ), పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్టు, కుడి ప్రధాన కాలువ, యూనిట్-2, ఏలూరు వారి ఎదుట అభ్యర్ధనలు దాఖలు చేసుకోవచ్చును.

షెడ్యూల్

గ్రామం : తూర్పు మెట్ట — మండలం : వేలేరుపాడు

| వరుస సంఖ్య | రీ.సర్వేనెం. | రైతు పేరు, తండ్రి/ భర్త పేరు | భూమి తరగతి | విస్తీర్ణం (Sq.ft) | డోర్ నెం. | అందుగల కట్టడములు | అందుగల చెట్ల వివరములు |
|---|---|---|---|---|---|---|---|
| 1 | గ్రామ కంఠం | చిచడి సీతమ్మభర్త లక్ష్మయ్య | పుంజ | — | 2-5 | తాటాకు ఇల్లు | సీతాఫలం -2 |
| 2 | గ్రామ కంఠం | చిచడి దుర్గయ్య తండ్రి లక్ష్మయ్య | పుంజ | — | 4-69 | వంట పాక | — |
| 3 | గ్రామ కంఠం | కుంజ గంగులు తండ్రి బొండు | పుంజ | — | 4-67 | తాటాకు ఇల్లు | సీతాఫలం -2, కుంకుడు -1 |
| 4 | గ్రామ కంఠం | కుంజ బొజ్జి తండ్రి బొండు | పుంజ | — | 4-66 | ఏసి షీట్ విత్ బాంబో వాల్స్ పశువుల పాక, దానపు నిల్వగది, వంట పాక | చింత -1 |
| 5 | గ్రామ కంఠం | కొలూరి వెంకమ్మ తండ్రి కన్నయ్య | పుంజ | — | 4-65 | తాఫ్ విత్ బాంబో వాల్స్ | చింత -1 |
| 6 | | కొలూరి సురేష్ తండ్రి కన్నయ్య | పుంజ | — | 4-65 | ఏసి షీట్ , సి సి ఫ్లోరింగ్, సిమెంట్ వాల్స్ | సీతాఫలం -15, వేప -1 |
| 7 | గ్రామ కంఠం | కొలూరి రాజు తండ్రి కన్నయ్య | పుంజ | — | 4-70 | తాఫ్ విత్ బాంబో వాల్స్ సి సి ఫ్లోర్ | కుంకుడు -1 |
| 8 | గ్రామ కంఠం | కుంజ వెంకయ్య తండ్రి బొండు | పుంజ | — | 2-8 | తాటాకు ఇల్లు వెదురుతో గోడలు, మేకల పాక | బాదం-1, నెమలి -1 |
| 9 | గ్రామ కంఠం | కుంజ వీరాసామి తండ్రి వెంకయ్య | పుంజ | — | 2-8 | తాటాకు ఇల్లు సిమెంట్ గోడలతో | సీతాఫలం -1 |
| 10 | గ్రామ కంఠం | చిచడి లక్ష్మణ రావు తండ్రి దుర్గయ్య | పుంజ | — | 4-72 | తాఫ్ విత్ బాంబో వాల్స్ మరియు మట్టిగోడలు, వంట పాక | చింత -1, మునగ -1, జామ -1 |
| 11 | గ్రామ కంఠం | కొలూరి వెంకటేష్ తండ్రి రామయ్య | పుంజ | — | 4-73 | తాటాకుల ఇల్లు మట్టి గోడలతో | — |
| 12 | గ్రామ కంఠం | కొలూరి చిట్టిబాబు తండ్రి వెంకటేష్ | పుంజ | — | 4-73 | తాటాకుల ఇల్లు మట్టి గోడలతో | — |
| 13 | గ్రామ కంఠం | కొలూరి శేఖర్ తండ్రి వెంకటేష్ | పుంజ | — | 4-48 | తాటాకుల ఇల్లు మట్టి గోడలతో | తాటి -1, బాదం -1 |
| 14 | గ్రామ కంఠం | సరియం జన్నయ్య తండ్రి మల్లయ్య | పుంజ | — | 4-75 | తాటాకుల ఇల్లు మట్టి గోడలతో | నిమ్మ-1 |
| 15 | గ్రామ కంఠం | సరియం మహేష్ తండ్రి జన్నయ్య | పుంజ | — | 4-76 | తాటాకుల ఇల్లు మట్టి గోడలతో | చింత -1 |
| 16 | గ్రామ కంఠం | కరాటం వెంకయ్య తండ్రి గంగులు | పుంజ | — | 4-59 | తాటాకుల ఇల్లు మట్టి గోడలతో, సి సి ఫ్లోరింగ్ సిమెంట్ గోడలు, వంట పాక, పశువుల పాక | తాటి -1 |
| 17 | గ్రామ కంఠం | కరాటం సురేష్ తండ్రి వెంకయ్య | పుంజ | — | 4-60 | తాటాకు ఇల్లు మట్టి గోడలతో | — |
| 18 | గ్రామ కంఠం | కొలూరి తిరుపతి రావు తండ్రి కన్నయ్య | పుంజ | — | 4-61 | తాటాకుల ఇల్లు మట్టి గోడలతో | — |
| 19 | గ్రామ కంఠం | కుంజ మల్లయ్య తండ్రి బొండు | పుంజ | — | 2-23/1 | తాటాకు ఇల్లు, పశువుల పాక | — |
| 20 | గ్రామ కంఠం | కొలూరి రామారావు తండ్రి కన్నయ్య | పుంజ | — | 2-40/2 | ఏసి షీట్, బాంబోవాల్స్‌సి సి ఫ్లోరింగ్, ఫుడ్ స్టోరేజ్, వంట పాక, మేకల పాక, పశువుల పాక | చింత -1 |
| 21 | గ్రామ కంఠం | కొలూరి ముత్తమ్మ తండ్రి కన్నయ్య | పుంజ | — | 4-58 | తాటాకు ఇల్లు | సీతాఫలం -1 |
| 22 | గ్రామ కంఠం | కొలూరి గంగులు తండ్రి గరటయ్య | పుంజ | — | 4-79 | తాటాకుల ఇల్లు మట్టి గోడలతో, పశువుల పాక | గానుగ -1, చింత -1 |
| 23 | గ్రామ కంఠం | కొలూరి ముత్యాలు తండ్రి గంగులు | పుంజ | — | 4-79 | తాటాకుల ఇల్లు మట్టి గోడలతో, సి సి ఫ్లోరింగ్ | — |
| 24 | గ్రామ కంఠం | చిచడి వెంకమ్మభర్త జెన్నయ్య | పుంజ | — | 4-78 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | — |
| 25 | గ్రామ కంఠం | చిచడి బాబురావు తండ్రి బ్రహ్మయ్య | పుంజ | — | 4-77 | తాటాకు ఇల్లు | చింత -1 |
| 26 | గ్రామ కంఠం | చిచడి చందు తండ్రి సూరాబాపు | పుంజ | — | 2-17/1 | తాటాకుల ఇల్లు మట్టి గోడలతో | — |
| 27 | గ్రామ కంఠం | చిచడి సూరాబాపు తండ్రి వీర భద్రుడు | పుంజ | — | 2-17/1 | తాటాకుల ఇల్లు మట్టి గోడలతో | తాటి -1, సీతాఫలం -1, ఆరే -1, నెమలి -1 |
| 28 | గ్రామ కంఠం | కుంజ బాబురావు తండ్రి బొండు | పుంజ | — | 4-55 | తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్ | చింత -1, జామ -1, బొప్పాయి |
| 29 | గ్రామ కంఠం | కుంజ వెంకమ్మభర్త బొండు | పుంజ | — | 4-54 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | — |
| 30 | గ్రామ కంఠం | కొలూరి హేమంత్ తండ్రి కన్నయ్య | పుంజ | — | 4-44 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్ | నెమలి -1, సపోట -1 |
| 31 | గ్రామ కంఠం | కొలూరి కృష్ణ తండ్రి కన్నయ్య | పుంజ | — | 4-57 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | వేప -1, సీతాఫలం -1, బాదం -1, నిమ్మ-1 |
| 32 | గ్రామ కంఠం | కొలూరి శ్రీను తండ్రి కన్నయ్య | పుంజ | — | 2-27 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక | చింత -1, సీతాఫలం -1, జామ -1, నెమలి -2, బొప్పాయి -1 |
| 33 | గ్రామ కంఠం | కొలూరి కన్నయ్య తండ్రి బొజ్జి | పుంజ | — | 4-50 | తాటాకు ఇల్లు, మేకల పాక | — |
| 34 | గ్రామ కంఠం | కొలూరి వెంకేష్ తండ్రి కన్నయ్య | పుంజ | — | 4-50 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | — |
| 35 | గ్రామ కంఠం | కొలూరి నాగమణి భర్త రవి బాబు | పుంజ | — | 4-34 | తాటాకు ఇల్లు, ఏసి షీట్ విత్ మడ్ వాల్స్‌సి సి ఫ్లోరింగ్ | సీతాఫలం -1, జామ -1 |
| 36 | గ్రామ కంఠం | సరియం సింగయ్య తండ్రి ముత్యాలు | పుంజ | — | 4-25 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, ఫుడ్ స్టోరేజ్ | — |
| 37 | గ్రామ కంఠం | సరియం దుర్గమ్మభర్త వెంకటేష్ | పుంజ | — | 4-33 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | తాటి -1, జామ -1, నిమ్మ-1 |
| 38 | గ్రామ కంఠం | చిచడి ప్రసాద్ తండ్రి చిన్నవెంకయ్య | పుంజ | — | 4-26 | తాటాకు ఇల్లు, వెదురు గోడలు | నిమ్మ-1 |
| 39 | గ్రామ కంఠం | చిచడి వెంకయ్య తండ్రి లక్ష్మయ్య | పుంజ | — | 4-32 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకల పాక, వంటపాక | బొప్పాయి -1 |
| 40 | గ్రామ కంఠం | కంగల శివ తండ్రి ముత్యాలు | పుంజ | — | 4-116 | తాటాకు ఇల్లు, వెదురు గోడలు | టేకు -1, జామ -1, సీతాఫలం -1 |
| 41 | గ్రామ కంఠం | చిచడి రాజు తండ్రి చిన్నయ్య | పుంజ | — | 4-28 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక, ఏసి షీట్ | చింత -1, మేడి -1 |
| 42 | గ్రామ కంఠం | చిచడి నాగేశ్వర రావు తండ్రి చిన్నయ్య | పుంజ | — | 4-31 | తాటాకు ఇల్లు, వెదురు గోడలు | సీతాఫలం -1, జామ -1 |
| 43 | గ్రామ కంఠం | చిచడి శ్రీకాంత్ తండ్రి నాగేశ్వర రావు | పుంజ | — | 4-30 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | — |
| 44 | గ్రామ కంఠం | చిచడి నారాయణ తండ్రి లక్ష్మయ్య | పుంజ | — | 4-12 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక | మొదిగ-1, వేప -1, చింత -1, నిమ్మ-1, జామ -1 |
| 45 | గ్రామ కంఠం | సోడే కన్నయ్యతండ్రి బొజ్జి | పుంజ | — | 4-13 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక | సీతాఫలం -1, తాడి -1 |
| 46 | గ్రామ కంఠం | సోడే బొజ్జి తండ్రి కన్నయ్య | పుంజ | — | 4-11 | తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, సిమెంట్ వాల్స్ | సీతాఫలం -3 |
| 47 | గ్రామ కంఠం | కుంజ నాగమ్మభర్త వెంకయ్య | పుంజ | — | 4-10 | తాటాకు ఇల్లు, వెదురు గోడలు, సి సి ఫ్లోరింగ్, వంటపాక, మేకలపాక | — |
| 48 | గ్రామ కంఠం | సోడే ముత్యాలు | పుంజ | — | 4-2 | తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, మట్టి గోడలు, దానపు నిల్వ గిధంగి, వంట పాక, మేకల పాక | వేప -1, గానుగ -1, టేకు -1 |
| 49 | గ్రామ కంఠం | సోడే వెంకట్రావు తండ్రి కృష్ణ మూర్తి | పుంజ | — | 4-9 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకలపాక, పశువుల పాక | టేకు -1, తాటి -1 |
| 50 | గ్రామ కంఠం | చిచడి దేశయ్యతండ్రి వీరయ్య | పుంజ | — | 4-4 | తాటాకు ఇల్లు | — |
| 51 | గ్రామ కంఠం | కొలూరి పెద బుజ్జి తండ్రి లక్ష్మయ్య | పుంజ | — | 4-18 | ఆర్ సి సి మరియు ఏసి షీట్, సిమెంట్ వాల్స్‌సి సి ఫ్లోరింగ్ | కొబ్బరి -2 |
| 52 | గ్రామ కంఠం | కొలూరి సీత రాములు తండ్రి లక్ష్మయ్య | పుంజ | — | 4-17 | ఆర్ సి సి మరియు ఏసి షీట్, సి సి ఫ్లోరింగ్ సిమెంట్ వాల్స్‌పశువుల పాక, బాత్ రూమ్, ఏసి | నిమ్మ-1 |
| 53 | గ్రామ కంఠం | కొలూరి పాపారావు తండ్రి సీతారాములు | పుంజ | — | 4-17 | తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, మట్టి గోడలు | — |
| 54 | గ్రామ కంఠం | కొలూరి సత్తిరాజు తండ్రి పెద్ద బొజ్జి | పుంజ | — | 4-19 | తాటాకు ఇల్లు, ఇరాన్ షీట్, సి సి ఫ్లోరింగ్, మట్టి గోడలు, వంట పాక, బాత్ | నేరేడు -1 |
| 55 | గ్రామ కంఠం | కొలూరి రమేష్ తండ్రి సీతారాములు | పుంజ | — | 4-15 | ఏసి షీట్, సిమెంట్ వాల్స్ సి సి ఫ్లోరింగ్, వంట పాక | మామిడి -1, సీతాఫలం-1 |
| 56 | గ్రామ కంఠం | కొలూరి లక్ష్మణ రావు తండ్రి సీతారాములు | పుంజ | — | 4-14 | తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్ | వేప -1 |
| 57 | గ్రామ కంఠం | సోడే కన్నమ్మభర్త కృష్ణ మూర్తి | పుంజ | — | 4-8 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకల పాక, పశువుల పాక, దానపు నిల్వ గిధంగి | సీతాఫలం -5, వేప -1 |
| 58 | గ్రామ కంఠం | చిచడి రాజు తండ్రి లక్ష్మయ్య | పుంజ | — | 4-5 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, వంట పాక | నిమ్మ-1, బొమ్మిడి -1, వేప -1, తాటి -2 |
| 59 | గ్రామ కంఠం | చిచడి సత్యనారాయణ తండ్రి లక్ష్మయ్య | పుంజ | — | 2-38 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | సీతాఫలం -4, మేడి -1 |
| 60 | గ్రామ కంఠం | చిచడి కన్నమ్మభర్త లక్ష్మయ్య | పుంజ | — | 2-27 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, పశువుల పాక | ఉడిగ -2, నెమలి -1 |
| 61 | గ్రామ కంఠం | చిచడి జోగయ్యతండ్రి లక్ష్మయ్య | పుంజ | — | 7-89/1 | తాటాకు ఇల్లు, వెదురు గోడలు | — |
| 62 | గ్రామ కంఠం | చిచడి వీరయ్యతండ్రి పండయ్య | పుంజ | — | 2-36 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | వెలగ -1, దానిమ్మ-1 |
| 63 | గ్రామ కంఠం | చిచడి కన్నయ్య భార్య కన్నమ్మ | పుంజ | — | 2-28 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక, పశువుల పాక, మేకల పాక | మామిడి -1, బాదం -1 |
| 64 | గ్రామ కంఠం | చిచడి కృష్ణ తండ్రి కన్నయ్య | పుంజ | — | 2-28 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | — |
| 65 | గ్రామ కంఠం | కుంజ మారయ్య తండ్రి జోగయ్య | పుంజ | — | 4-20 | తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్, వంట పాక, మేకల పాక, పశువుల పాక | మామిడి -1, వేప -1 |
| 66 | గ్రామ కంఠం | కొలూరి సీతమ్మభర్త చిన్నబొజ్జి | పుంజ | — | 4-21 | తాటాకు ఇల్లు, మట్టిగోడలు, పశువుల పాక | సీతాఫలం -2, జామ-1 |
| 67 | గ్రామ కంఠం | చిచడి కామరాజు తండ్రి వీరయ్య | పుంజ | — | 2-35/1 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక | చింత -1 |
| 68 | గ్రామ కంఠం | కొర్రి రాజులు తండ్రి కన్నయ్య | పుంజ | — | 2-34 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, పశువుల పాక | చింత -1, సీతాఫలం -1, మేడి -1 |
| 69 | గ్రామ కంఠం | కొర్రి మహా లక్ష్మీభర్త కన్నయ్య | పుంజ | — | 2-34 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | — |
| 70 | గ్రామ కంఠం | చిచడి సీతారాములు తండ్రి వెంకయ్య | పుంజ | — | 4-24 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు , పశువుల పాక, పాక | నిమ్మ-1 |
| 71 | గ్రామ కంఠం | చిచడి సింగారమ్మభర్త వెంకయ్య | పుంజ | — | 4-35 | తాటాకు ఇల్లు | — |
| 72 | గ్రామ కంఠం | కొలూరి రామమ్మ కూతురు బ్రహ్మయ్య | పుంజ | — | 2-31 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | — |
| 73 | గ్రామ కంఠం | రవ్వ సుబ్బయ్య తండ్రి ముక్కయ్య | పుంజ | — | 2-30 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు, మేకల పాక, పశువుల పాక | చింత -1, సీతాఫలం -1 |
| 74 | గ్రామ కంఠం | రవ్వసురేంద్ర తండ్రి సుబ్బయ్య | పుంజ | — | 4-36 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | — |
| 75 | గ్రామ కంఠం | కొలూరి రాజేష్ తండ్రి రామయ్య | పుంజ | — | 4-39 | తాటాకు ఇల్లు, సిమెంట్ గోడలు, సి సి ఫ్లోరింగ్, పశువుల పాక, మేకల పాక, వంట పాక | గానుగ -1, నెమలి -1, చింత -1, మేడి -1, సీతాఫలం -3, నిమ్మ-1 |
| 76 | గ్రామ కంఠం | రవ్వసత్తి రాజు తండ్రి సుబ్బయ్య | పుంజ | — | 2-32 | తాటాకు ఇల్లు, మట్టి గోడలు | నిమ్మ-3, సీతాఫలం - 4 |
| 77 | గ్రామ కంఠం | రవ్వముత్యాలు తండ్రి సుబ్బయ్య | పుంజ | — | 4-37 | తాటాకు ఇల్లు, ధాన్యపు నిల్వ గిధంగి, పశువుల పాక, మేకల పాక | — |
| 78 | గ్రామ కంఠం | కుంజ ముత్యాలు తండ్రి వెంకయ్య | పుంజ | — | 4-43 | తాటాకు ఇల్లు, సి సి ఫ్లోరింగ్, మేకల పాక | సీతాఫలం -2 |

సం/- ఎస్.సరళా వందనం, ఐ.ఏ.యస్.
స్పెషల్ కలెక్టర్ (భూసేకరణ) (LA)
పోలవరం ఇరిగేషన్ ప్రోజెక్ట్, రాజమహేంద్రవరం

# నాని 30వ చిత్రం టైటిల్ 'హాయ్ నాన్న'

నేచురల్ స్టార్ నాని డిఫరెంట్ జోన్‌లోఉన్నారు.. ప్రతిసారీ తన సినిమాల ఎంపికతో సర్‌ప్రైజ్ చేస్తున్నారు.. ప్రస్తుతం చేస్తున్న పాన్‌ఇండియా చిత్రానికి కోర్‌పాయింట్‌గా తండ్రీ కూతురు భావోద్వేగాలతో కూడిన ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను ఎంచుకున్నారు.. నానికి జోడీగా మృణాల్ ఠాకూర్ నటిస్తున్న ఈచిత్రంతో శౌర్యువ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ముందుగా చెప్పినట్టు తాజాగా గురువారం మేకర్స్ సినిమా టైటిల్, ఫస్ట్‌లుక్, గ్లింప్స్‌ను విడుదల చేశారు. ఈచిత్రానికి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో హాయ్ నాన్న అనే టైటిల్ పెట్టారు. హిందీలో హాయ్ పాపా.. అనే టైటిల్‌ను లాక్ చేశారు. ఫస్ట్‌లుక్ పోస్టర్ చాలా ఆకట్టుకుంటోంది.. నాని భుజాలపై కూర్చున్న పాప, వెనుక నిలబడిన మృణాల్‌కి ఫ్లయింగ్ కిస్ ఇస్తుంది.. నాని,



మృణాల్ ఇద్దరూ చేతిలో మొబైల్‌ఫోన్లు పట్టుకుని కన్పిస్తున్నారు.. నాని బిజీబిజీగా కన్పిస్తుండగా, మృణాల్ తన ముఖంపై అందమైన చిరునవ్వుతో ముద్దును క్యాచ్ చేస్తూ కన్పిస్తోంది. నాని లిటిల్ ప్రిన్సెస్‌లుక్స్ చాలా అందంగా ఉంది.. క్యాజువల్ డ్రెస్సింగ్‌లో గిరజాల జుట్టు, లేత గడ్డంతో క్లాసీ లుక్ నాని కన్పించారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ఈచిత్రాన్ని భారీఎత్తున నిర్మిస్తున్నారు. కోటి పరుచూరి సిఒఒగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఈ ఏడాది డిసెంబర్ 21న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# మా బేబికి విపరీతమైన బజ్

ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ నటించిన తాజా చిత్రం బేబీ. మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ఎస్‌కెఎన్ నిర్మించారు.. సాయి రాజేష్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రం ఈనెల 14న విడుదల కానుం ది ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. హీరో ఆనంద్ దేవరకొండ మాట్లాడుతూ, ప్రీమియర్స్ ఓపెన్ చేయగానే ఫుల్ అయ్యాయని అన్నారు. కొత్త వాళ్లు కలిసి ఈసినిమాను చేశామన్నారు కానీ మా సినిమాకు



విపరీతమైన బజ్ వచ్చిందన్నారు. కంటెంట్ బాగుంది కాబట్టి ఇలాంటి క్రేజ్ వచ్చిందన్నారు. పక్కిం టి అబ్బాయిలా కన్పించే చిత్రాలు, కంటెంట్ సినిమాలే ఎందుకు చేస్తావ్ . మాస్ చేయొచ్చుగా అని అందరూ అడుగుతుంటారని, ప్రేమలో నిజాయితీగా ఉండటమే నా దృష్టిలో మాస్ అన్నారు. ఓ మెట్టు దిగి సారీ చెప్పటం కూడా మాస్ అన్నారు. ఆ కోణంలో బేబీ మంచి మాస్ మూవీఅన్నారు. యూత్ అందరికీ కనెక్ట్ అవుతుంద న్నారు. ప్రేమంటే ఏంటి? అని చెప్పే క్రమంలో దర్శకుడు సాయి రాజేష్ అన్న ఈకథను రాసుకున్నారని అన్నారు. ఆయన కోణంలోనే ప్రేమను చూపించబో తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్, వైష్ణవి చైతన్య, విరాజ్ అశ్విన్ తదితరులు మాట్లాడారు.

# డాక్టర్ శివరాజ్‌కుమార్ 'ఘోస్ట్' టీజర్



కరుణడ చక్రవర్తి డాక్టర్ శివరాజ్‌కుమార్ తన తాజా చిత్రం హై ఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ ఘోస్ట్‌తో పాన్‌ఇండియా బరిలో దిగనున్నారు.. కన్నడ బీర్బల్ వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలు రూపొందించి తనకుంటూ ప్రత్యేకస్థానం సంపాదించుకున్న దర్శకుడు శ్రీని ఈచిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ రాజకీయనేత, నిర్మాత సందేశ్ నాగరాజ్ తన సందేశ్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈచిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తు న్నారు.. ఈచిత్రానికి సంబంధించి ఇప్పటి వరకు విడుదలైన ప్రతి ప్రచార చిత్రం అంచనాలు పెంచేసింది. . మేకర్స్ ఈచిత్రం నుంచి బిగ్ డాడీ టీజర్‌ను డాక్టర్ శివరాజ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా తాజాగా విడుదల చేశారు. శివరాజ్‌కుమార్ తన టెర్రిఫిక్ స్క్రీన్, ప్రెజెన్స్‌తో సూపర్ స్వాగ్‌తో ఆకట్టుకున్నారు. అర్జున్ జన్య అందించిన పవర్‌ఫుల్ బ్యాగ్రౌండ్ స్కోర్, యాక్షన్ ఫిల్మ్‌కు తగ్గట్టుగా లైటింగ్ మూడ్‌ను అందించిన సినిమాటోగ్రాఫర్ మహేష్ సింహా పని తనం ఆకట్టుకుంది. నిర్మాత సందేశ్ నాగరాజ్ అత్యంత భారీ వ్యయంతో ఈచిత్రాన్ని టాప్‌లెవల్‌లో నిర్మిస్తున్నారు. అనుపమ్‌ఖేర్,జయరామ్, ప్రశాంత్ నారాయణ్, అర్చన జాయిన్, సత్యప్రకాష్, దత్తన్న ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు కన్నడ, తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో ఈచిత్రం దసరాకు ప్రేక్షకుల ముందుకు రానుంది.


# 'స్లమ్‌డాగ్ హజ్బెండ్' గీతం



సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం ' స్లమ్ డాగ్ హజ్బెండ్' చిన్న సినిమాగా మొదలైన ఈచిత్రాన్ని రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్ లాంటి పెద్ద సంస్థ రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్ నిర్మిస్తున్న ఈచిత్రానికి డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ శిష్యుడు డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. కంప్లీట్ కామికల్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈచిత్రంలో బ్రహ్మాజీ, సప్తగిరి, కీలక పాత్రల్లో నటిస్తున్నా రు. ఈమూవీని జూలై21న రిలీజ్ చేయబోతున్నారు. సినిమా ప్రమోషన్లలో భాగంఒగా ఈమూవీ నుంచి అదిరిపోయే పాటను మేకర్స్ రిలీజ్ చేయశారు. యూఆర్‌మై డిపీ అంటూ సాగే ఈ పాటను నేషనల్ క్రష్ రష్మిక మంద`న్న రిలీజ్ చేశారు.. ఈ పాటను శ్రోతలను ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. సురేష్ గంగుల రాసిన ఈపాట, భీమ్స్ ఇచ్చిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. సాయిమాధవ్, స్వాతిరెడ్డి ఆలపించారు. ఈ పాటలో సంజయ్‌రావు స్టైలింగ్, ఆయన వేసిన స్టెప్పులు , ప్రణవి మానుకొండ లుక్స్ బాగున్నాయి.. చూస్తుంటే ఈ లిరికల్ వీడియోలో యూట్యూబ్‌లో కచ్చితంగా ట్రెండ్ అయ్యేట్టుగా ఉందని అంటు న్నారు.




# శ్రీసింహా కోడూరి 'ఉస్తాద్' గీతం




యంగ్ హీరో శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్'.. ఆగస్టు 12న గ్రాండ్ రిలీజ్ కానుంది.. వారాహి చలనచిత్రం, క్రిష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ల పై ఈచిత్రాన్ని మణిదీప్ దర్శకత్వం వహిం చారు.. రజనీ కొర్రపాటి, రాకేష్‌రెడ్డి గడ్డం, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు.. తాజాగా చిత్రం నుంచి 'ఆకాశం అదిరే..' అనే వీడియో సాంగ్‌ను రిలీజ్ చేశారు. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఈ పాటను విడుదల చేశారు. సాంగ్ ఎనర్జిటిక్‌గా ఉంది.. ఎవరైతే బైక్స్‌న ఇష్టపడతారో వారందరికీ ఈ సాంగ్ నచ్చుతుందని అంటున్నారు. ఉస్తాద్ అనే తన బైక్‌న ఇష్టపడి హీరో గురించి ఈ పాటలో చూపించారు. అతను బైక్ రైడ్ ఎలా నేర్చుకున్నాడు? అతని జీవితంలో ఉస్తాద్ అనే బైక్ ఎలాంటి పాత్ర పోషించిందనే విషయాలను చక్కగా ఎలివేట్ చేశారు. లక్ష్మీ ప్రియాంక రాసిన ఈ పాటను కాలభైరవ, ఆదిత్య శ్రీరామ్ పాడారు.. ఇందులో శ్రీసింహా కోడూరి మూడు డిఫరెంట్ షేడ్స్‌లో కన్పించనున్నారు బలగం ఫేం కావ్యా కళ్యాణ్ రామ్ హీరోయిన్‌గా నటించింది. డిఫరెంట్ మూవీ , పరిమిత బడ్జెట్‌తో రూపొందుతున్న సినిమాలకు అద్భుతమైన స్పందన వస్తున్న నేపథ్యంలో ఉస్తాద్ నిర్మాతలు అదే నమ్మకంతో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇంకా ఈచిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్, అను హాసన్, రవీంద్ర విజయ్, వెంకటేష్ మహా, రవి శివ తేజ, సాయికిరణ్ ఏడిద కీలకపాత్రల్లో నటించారు..

# 'గాండీవధారి అర్జున' టీజర్

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్..కెరీర్ ప్రారంభం నుంచి వైవిధ్యమైన సినిమాలు చేస్తూ తనదైన గుర్తింపు సంపాదించుకున్న హీరో.. తనదైన శైలిలో మరోసారి మరో డిఫరెంట్ మూవీతో మన ముందుకు రాబోతున్నారు.. ఈసినిమాయే గాండీవధారి అర్జున.. ప్రవీణ్‌సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. ఈచిత్రంలో వరుణ్‌తేజ్ పక్కా యాక్షన్ మోడ్‌లో ఆకట్టుకో బోతున్నారు. సాక్షి వైద్య హీరోయిన్‌గా నటిస్తోంది..



ఇటీవల షూటింగ్ పూర్తి చేసుకున్న ఈచిత్రం పోస్ట్ ప్రొడక్షన్ పనులను పూర్తి చేసుకోవటంలో బిజీగా ఉంది.. ఆగస్టు 25న సినిమాను విడుదల చేస్తున్నారు.. ఈ యాక్షన్ ఎంటర్‌టైనర్ ప్రీటీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే వరుణ్‌తేజ్ మునుపెన్నడూ చేయని భారీయాక్షన్ సన్నివేశాల్లో నటించి నట్టు స్పష్టమవు తోంది.. ఆ యాక్షన్ సన్నివేశాలన చూస్తుం టే మహాభారతంలోని అర్జునుడి రథంలోని అశ్వాల శక్తి సామ ర్థ్యాలను తెలియ జేసేలా ఉంది.. అర్జునుడి రథ, ఓ పాత కారుని ప్రీటీజర్‌లో గమనించవచ్చు. దాన్ని కంటిన్యూ చేస్తూ కొన్ని సన్నివేశాలను ఫ్లాషప్ రూపంలో చూపించారు. చివరిగా ఓ రైఫిల్ పట్టుకుని పొగలో ఎంట్రీ ఇస్తారు.. ఈ సీన్ కచ్చితంగా థియేటర్‌లోని ఆడియెన్స్‌కు ఓ విందులా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. వరుణ్‌తేజ్ కెరీర్‌లో అత్యంత భారీ చిత్రంగా యూరోపియన్ దేశాలతోపాటు యుఎస్‌లోనూ షూటింగ్‌ను హ్యూజ్ బడ్జెట్‌తో ఎస్వీసీసీ పతాకంపై బివిఎస్‌ఎన్ ప్రసాద్, బాపినీడు నిర్మిస్తున్నారు.

# 'హాస్టల్ డేస్' అంటేనే..అల్లరి..:



హాస్టల్ డేస్ ఫ్రాంచైజీ యొక్క హిందీ, తమిళ వెర్షన్‌లకు విస్తృత ప్రశంసలు లభించిన తర్వాత, ప్రైమ్ వీడియో మరియు టివిఎఫ్ హాస్టల్ డేస్ పేరుతో తెలుగులో సిరీస్‌ను తీసుకురావటానికి సిద్ధంగా ఉంది.. ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు వీక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. మళ్లీ మన స్కూల్‌డేస్ జ్ఞాప కాలను దగ్గర చేయటానికి ఈ సిరీస్ మన ముందుకు రాబోతోంది.. ఆదత్య మండల దర్శకత్వం వహించిన , ఐదు ఎపిసోడ్‌ల సిరీస్ భావోద్వేగాలు, నాటకం వినోదం, నవ్వు మరియ అమూల్యమైన జీవిత పాఠాలతో కూడిన కథను చూపి స్తుంది.. ఈ కథను రాయటానికి తన హాస్టల్ అనుభూతులను గురించి చెప్పారు. నాకు కూడ హాస్టల్ రోజులు ఎలా ఉంటాయో తెలుసు.. ఆ ఎక్స్‌పీరియన్స్ చాలా ఇష్టపడతాను.. అని అన్నారు.. హాస్టల్ అంటేనే గుర్తుకొచ్చేది గ్యాంగ్ అన్నారు. నేటితరం విద్యార్థులు ఉన్నత విద్యా ప్రపంచంలోని ట్రెండ్ సెట్టర్స్, ఫ్రెండ్‌షిప్, బ్రదర్ హుడ్, సిస్టర్ హుడ్‌ను ఈ సిరీస్ స్పొట్రై చేస్తూ కాలేజీ అనుభూతులకు చాలా దగ్గరగా ఉంటుందన్నారు. ఇదివరకే గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన నాలాంటి వారికి ఇది ఈసిరీస్ మళ్లీ ఆ బెస్ట్ డేస్‌కి తీసుకెళ్తుందన్నారు.

# 'నాయకుడు' యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ: హీరో ఉదయనిధి స్టాలిన్



ఉదయనిధి స్టాలిన్ పొలిటికల్, యాక్షన్ డ్రామా మూవీ మామన్నన్.. రెడ్ జెయింట్ మూవీస్ పతాకంపై ఉదయనిధి స్టాలిన్ స్వయంగా నిర్మించారు. ఈచిత్రానికి మారి సెల్వరాజ్ దర్శకత్వం వహించారు. ఇప్పటికే తమిళనాడులో విడుదలై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. తెలుగులో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థలు ఏషియన్ మల్టీప్లెక్స్ ప్రైజలి., సురేష్ ప్రొడక్షన్స్ ఈచిత్రాన్ని నాయకుడు పేరుతో విడుదల చేస్తున్నారు. ఈనెల 14న ఈచిత్రం తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈసందర్భంగా స్టాలిన్ మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే.. ఈచిత్రాన్ని మల్టీ లాంగ్వేజెస్ కోసం రూపొందించాలని ప్లాన్ చేయలేదు. తమిళంలో ఓ సినిమా చేయాలనుకున్నాం. తెలుగులో నా గత చ్త్రిరాలు ఆశించిన ఫలితాలు ఇవ్వలేదు.. అందుకే ఈచిత్రాన్ని తమిళంలో మాత్రమే విడుదల చేయాలనుకున్నాం.. ఈచిత్రం తమిళంలో మంచి వసూళ్లను సాధించటంతో తెలుగు హక్కుల కోసం మమ్మల్ని సంప్రదించినపుడు తెలుగులో కూడ మంచి వసూళ్లు సాధిస్తుందని భావించాం.. ఇది చాలా మంచి కథ.. సమాజంలో సామాజిక న్యాయం , ప్రజల మధ్య సమానత్వం గురించి ఇందులో చర్చించాం.. పొలిటికల్ డ్రామా యూనివర్సల్ అప్పీల్ ఉన్న కథ, తెలుగు ప్రేక్షకులకు కూడ బాగా కనెక్ట్ అవుతుందని భావిస్తున్నాం.. ఈ రోజుల్లో సోషల్ మీడియా కారణంగా సినిమా అభిమానులందరికీ అన్ని భాషల కంటెంట్ గురించి బాగా తెలుసు.. ఒక భాషలో పాజిటివ్ టాక్ వస్తే ఇతర భాషల సినిమాలను చూసేందుకు ప్రేక్షకులు ఉత్సాహం చూపుతున్నారు. ఈసినిమా డబ్బింగ్ కోసం తెలుగు నుంచి చాలా ఆఫర్లు వచ్చాయి.. తెలుగులో అగ్ర నిర్మాతలు,డిస్ట్రిబ్యూటర్లుగా ఉన్న ఏషియన్,సురేష్ ప్రొడక్షన్స్ ద్వారా సినిమాను విడుదల చేయటం చాలా ఆనందంగా ఉంది. మొదట్లో కథ వినగానే చాలా ఆసక్తి కలిగింది. నా గత చిత్రాలన్నీ కామెడీ, డ్రామా అంశాలతో కూడిన కమర్షియల్ ఎంటర్‌టైనర్లు. కమల్‌హాసన్‌గారి ప్రొడక్షన్‌లో నేను ఓసినిమా చేయాల్సి ఉంది.. ఆ సమయంలో సినిమాల గురించి తప్పుకునే ఆలోచన లేదు. కర్మన్ విడుదలయ్యాక మారి సెల్వరాజ్‌కి ఫోన్ చేసి ఆయనతో కలిసి పనిచేయాలనుకుంటున్నానని చెప్పాను. తనకు చాలా కమిట్‌మెంట్స్ ఉన్నాయని చెప్పారు. నేను సినిమాల నుంచి తప్పుకోవాలని నిర్ణయించుకున్నపుడు నా చివరి సినిమాను బలమైన కథతో మారితో చేయాలనుకున్నాను.

# జిఎ2 పిక్చర్స్ కొత్త చిత్రం ప్రారంభం

బాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన జిఎ2 పిక్చర్స్ యంగ్ టాలెంట్‌ను ప్రోత్సహించటంలో ఎపుడూ ముందుంటుందనే సంగతి తెలిసిందే.. ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో వరుస హిట్ చిత్రాలను సొంతం చేసుకుంటున్నారు నిర్మాత బన్నీవాసు.తాజాగా జిఎ2



పిక్చర్స్ ప్రొడక్షన్ నెం9 మూవీ అన్నపూర్ణ గ్లాస్‌హౌస్‌లో లాంఛనంగా ప్రారంభమైంది..పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈమూవీలో నార్నే నితిన్ హీరోగా నటిస్తున్నారు. ముహూర్తపు సన్నివేశానికి అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. ప్రముఖ నిర్మాత దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు.. ప్రముఖ దర్శకుడు చందు మొండేటి గౌరవ దర్శకత్వం వహించారు. డైరెక్టర్ మారుతి స్క్రిప్టును మేకర్స్‌కు అందించారు. పలువురు సినీ ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈచిత్రంలో ప్రముఖ నటీనటులు, సాంకేతిక నిపుణులు వర్క్‌చేయబోతున్నారు. నార్నే నితిన్ హీరోగా నటిస్తున్న రెండో సినిమా ఇది..నయన్ సారిక హీరోయిన్‌గా నటిస్తోంది.. అంజిబాబు కంచిపల్లి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. రామ్ మిర్యాల సంగీతం అందిస్తున్నారు.




# అత్యధిక పరుగులు చేసిన ఐదో క్రికెటర్‌గా రోహిత్

**పోర్టాఫ్ స్పెయిన్:** వెస్టిండీస్‌తో తొలిటెస్టులో తొలిరోజే టీమిండియా పైచేయి సాధించింది. రవిచంద్రన్ అశ్విన్ ఐదు వికెట్లతో చెలరేగితే రవీంద్రజడేజా మూడు వికెట్లు తీసాడు. ఇక పేసర్లు మహ్మద్‌సిరాజ్, శార్దూల్‌ఠాకూర్ ఒక్కోవ ఇకెట్ తమ ఖాతాలో వేసారు. టీమిండియా ధాటికి విండీస్ బ్యాటర్లు విలవిల్లాడారు. 150 పరుగులకే తొలి ఇన్నింగ్స్ ముగించింది.
ఈ క్రమంలో ఆట ప్రారంభిం చిన భారత్‌కు తొలిరోజు గంటకుపైగా ఆడింది. అరంగేట్ర ఓపెనర్ యశస్విజైస్వాల్ 73 బంతుల్లో ఆరు




ఫోర్లసాయంతో 40 పరుగులు కెప్టెన్ రోహిత్‌శర్మ 65 బంతుల్లో మూడు ఫోర్లతో 30 పరుగులతోక్రీజులో నిలిచారు. తొలిరోజు ఆటముగిసేసరికి 80 పరుగులు స్కోరు చేసింది. అదే రెండోరోజు 104 పరుగులకు పెరిగింది. అయితే విండీస్ తొలిటెస్టుతో రోహిత్‌శర్మ అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక పరుగులు చేసిన ఐదో క్రికెటర్‌గా నిలిచాడు. కివీస్ వెటరన్ బ్యాటర్ టెస్టుల్లోప్రస్తుత నెంబర్ వన్ కేన్ విలియమ్సన్‌ను అధిగమించి టాప్‌ఫైవ్‌లో చోటు సాధించాడు. ఈమ్యాచ్‌లో 30 పరుగులుసాధించిన హిట్‌మ్యాన్ ఇంటర్నేషనల్ క్రికెట్‌లో17,145 పరుగులు చేసాడు. విరాట్‌కోహ్లీ 25,385పరుగులు చేస్తే, క్రిస్‌గేల్ 19,593, జోరూట్ 18చ, 336, డేవిడ్ వార్నర్17,267, రోహిత్‌శర్మ 17,145 పరుగులుచేసి వరుస 5స్థానాల్లో నిలిచారు.



# కోహ్లీ, ఛెత్రీల మధ్య విడదీయలేని మైత్రీ బంధం

**న్యూఢిల్లీ:** క్రికెట్ రంగంలో రారాజుగా వెలుగొందుతున్న విరాట్‌కోహ్లీ, భారత ఫుట్‌బాల్‌టీమ్ ఛాంపియన్ సునీల్‌ఛెత్రీలకు విడదీయరాని అనుబంధం ఉంది. ఈ స్టార్ ఆటగాళ్లు కలుసుకుంటేచాలు ఎంతో లోతైన విషయాలు చర్చించుకుంటారు. ఒత్తిడికి గురయిన పరిస్థితులను ఎలా ఎదుర్కోనాలన్న అంశాలను కూడా ఇరువురు పరస్పరం ప్రస్తావించుకుంటారు. చాలా సరదాగా ఉంటామని, జోక్స్ వేసుకుంటామని కోహ్లీ అన్నాడు. అర్థవంతమైన చర్చలుంటాయని, 24 గంటలు మాట్లాడుకోలేమని, ఒక్కోసారి నెలల తరబడి మాట్లాడుకోని రోజులున్నాయని అయితే ఎందుకు జరిగిందనేది ఇద్దరం పరస్పరం అర్థంచేసుకుంటామని చెప్పాడు. గతంలో ఎక్కడముగించామో అక్కడినుంచే మళ్లీప్రారంభిస్తామని ఒక్కోసారి ఆవేశంగా మాట్లాడతా. కొన్నిసార్లు విరాట్‌కూడా అదేస్థాయిలో స్పందిస్తాడని అయితే వ్యక్తిగతంగా తీసుకోమని ఛెత్రీ అన్నాడు.
ఎవరికైనా కలల జీవితంపై పుస్తకం రాసే అవకాశం వస్తే నాకు నచ్చినవిధంగా మాత్రం కచ్చితంగా రాయలేరు. ఎందుకంటే సునీల్ ఛెత్రి అనేవాడు ఒకే ఒక్కడున్నాడు. అయితే నేను ఇప్పుడుఎలా ఉన్నానో జీవితాంతం అలాగే ఉండటంనాకు గౌరవంగా అనిపిస్తుందని, కొన్నేళ్లుగా సాధించిన లక్ష్యాలు, ఆడిన మ్యాచ్‌లు, డ్రెస్సింగ్‌రూమ్‌లో పంచుకున్న అనుభవాలు ఇప్పటికీ నమ్మశక్యంగా లేవన్నాడు. ఇలాంటి అవకాశం ఇచ్చిన అభిమానులకు థ్యాంక్స్ అంటూ సునీల్ చెప్పాడు. వచ్చే ఏడాదిజనవరిలో ఆసియాకప్ ఉంది. తర్వాత సునీల్‌ఛెత్రి ఆటకు దూరం అవుతాడన్న గుసగుసలు కూడాపెరిగాయి.




# భారత్‌కు తప్పని ఓటమి

## అయినా 2-1తో సిరీస్ సాధించిన ఉమన్ ఇండియా

**మీర్పూర్:** బంగ్లాదేశ్‌పర్యటనలో ఉన్న భారత మహిళల జట్టుకు తొలి ఓటమి తప్పలేదు. మూడు టి20ల సిరీస్‌లోభాగంగా గురువారం జరిగిన మూడో టి20లో బంగ్లాదేశ్ నాలుగు వికెట్ల తేడాతో గెలిచింది. మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌చేసిన భారత మహిలల జట్టు నిర్ణీత 20 ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 102 పరుగులుచేసింది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్‌కౌర్ 41 బంతుల్లో మూడు ఫోర్లు సిక్స్‌తో 40, జెమీమా రోడ్రిగ్స్ 26 బంతుల్లో నాలుగు ఫోర్లతో 28పరుగులుచేసింది. మిగిలిన బ్యాటర్లంతా విఫలం అయ్యారు. స్మృతి మంధాన ఒకటి, షెపాలివర్మ 11తోనే ఔట్‌కాగా యస్తికాభాటియా 12, అమన్‌జోత్‌కౌర్ 21, పూజావస్త్రాకర్ రెండు, దీప్తిశర్మ నాలుగు,మిన్నునమణి ఒకే ఒక్కపరుగుచేసి నిరాశపరిచారు. బంగ్లా బౌలర్లలో సుల్తానా ఖాతున్ 17 పరుగులకు రెండు, రబేయా ఖాన్ 16 పరుగులకు మూడు, వికెట్లు తీసారు. నహీదా అక్తర్, ఫహిమా ఖాతున్, షోర్నా అక్తర్‌తలో వికెట్‌తీసారు. తర్వాత లక్ష్యఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 18.2 ఓవర్లలోనే ఆరు వికెట్లకు 103 పరుగులుచేసింది. షమీమా సుల్తానా 46 బంతుల్లో మూడు ఫోర్లతో 42పరుగులు, నహీదా అక్తర్ పదిపరుగులతో నాటౌట్‌గా రాణించారు. భారత్ బౌలర్లలో మిన్నుమణి, దేవికా వైద్య రెండేసి వికెట్లు తీయగా జెమీమా రోడ్రిగ్స్ ఒక వికెట్‌తీసింది. ఈ మ్యాచ్‌లో ఓడినా సిరీస్‌ను టీమిండియా కైవసంచేసుకుంది. వరుసగా రెండు టి20ల్లో విజయం సాధించిన భారత్ 2-1తోసిరీస్‌ను గెలిచింది.

# విండీస్ సిరీస్‌లో రికార్డులు తిరగరాసిన అశ్విన్

**రోసావు(డొమినికా):** వెస్టిండీస్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో వెటరన్ ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ చెలరేగిపోయాడు. అద్భుతమైన బౌలింగ్‌తో ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టాడు. ఈమ్యాచ్‌లో అశ్విన్ అందరి ప్రశంసలు అందుకున్నాడు. పిచ్‌నుంచి సహకారం లేకపోయినా తాను ఎంత ప్రమాదకరమో ప్రత్యర్థులకు తెలియజేసాడు. వరుసగా నేటికి 33 సార్లు ఐదు వికెట్లుకూల్చిన రికార్డుసాధించాడు. విండీస్ ఓపెనర్లతో పాటు ఆ టీమ్ మిడిలార్డర్‌ను కూడా అశ్విన్ దెబ్బకొట్టాడు. డొమినికా వేదికగా జరుగుతున్న ఈమ్యాచ్‌లో తన తొలివికెట్‌గా టగనరైన్ చందర్‌పాల్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసాడు. ఈమ్యాచ్‌లో చందర్‌పాల్‌ను క్లీన్‌బౌల్డ్‌చేసిన అశ్విన్ బౌల్డ్‌గా అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. ప్రస్తుతం ఉన్న యాక్టివ్ బౌలర్లలో బౌల్డ్‌గా ఎక్కువసార్లు ఐదు వికెట్లు సాధించిన రికార్డు అశ్విన్‌కే దక్కింది. ఇది వరుసగదా 33వ ఐదు వికెట్ల మార్కు అని రుజువయింది.అంతర్జాతీయ క్రికెట్‌లో 700కిపైగా వికెట్లుతీసిన మూడవ భారతీయ బౌలర్‌గా అవార్డుసాధించాడు. ఈ జాబితాలో కుంబ్లే 966, హర్భజన్‌సింగ్ 711 వికెట్లు తీసారు.
మూడోస్థానంలో అశ్విన్ నిలిచాడు. వెస్టిండీస్‌పై అత్యధికసార్లు ఐదు వికెట్లు తీసినఘనత అనిల్‌కుంబ్లేదే. సుభాష్ గుప్తే, ఇషాం త్‌శర్మ రికార్డులను ఇపుడు అశ్విన్‌సమంచేసాడు. అలాగే ఇప్పటివరకూ 95 మందిని క్లీన్ బౌల్డ్‌చేసాడు. ఈక్రమం లో అనిల్‌కుంబ్లే 94 రికార్డును అశ్విన్ దాటేసాడు.




# తొలిటెస్టులో విండీస్‌పై భారత్‌దే పైచేయి

## రెండోరోజు 45.6 ఓవర్లకు 128స్కోరుతో భారత్

**రోసేరు(డొమినికా):** వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలిటెస్టులో భారత్ పైచేయి సాధించింది. ఓవర్‌నైట్ స్కోరు 80తో భారత్‌రెండోరోజు ఆటను కొనసాగిస్తోంది. తొలిరోజు ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 150 పరుగులకే ఆలౌట్ అయింది. 45.6 ఓవర్లు పూర్తయ్యేసరికి భారత్ స్కోరు 128 పరుగులకు చేరింది. ఆతిథ్య జట్టుపై ఆధిక్యం సాధించాలంటే ఇంకా 22 పరుగుల దూరంలో ఉంది. క్రీజులో రోహిత్‌శర్మ 50 పరుగులతోను, యశస్విజైస్వాల్ 55 పరుగులతోను నిలిచారు. తొలిటెస్టు రెండోరోజు టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మ దూకుడు పెంచాడు. 30 పరుగుల ఓవర్‌నైట్‌స్కోరుతో బ్యాటింగ్‌చేసిన రోహిత్ 106 బంతుల్లో అర్ధశతకం చేసాడు.మరోవైపు యశస్వి అర్ధసెంచరీదాటేసి విండీస్ బౌలర్లకు సవాలుగా నిలిచాడు. కార్న్‌వాల్‌వేసిన 36వ ఓవర్‌లో విండీస్ తీసిన డిఆర్‌ఎస్ వృధా అయింది. యంగ్ బ్యాటర్ యశస్వి తనతొలి టెస్ట్‌మ్యాచ్‌లోనే అదరగొట్టాడు. 104 బంతులతో అర్ధశతకం సాధించాడు. 33 ఓవర్లు పూర్తయ్యేసరికే యశస్విజోరుతో భారత్ 104 పరుగులకు చేరింది. విండీస్ పిచ్‌లపై అవగాహనపెంచుకుపన్న యశస్వి మరింత సొంత వ్యూహంతో చెలరేగుతున్నాడు. మంచి ఫుట్‌వర్క్‌తో కచ్చితమైన టైమింగ్‌తో జైస్వాల్ కొట్టిన షాట్లు భారత్ మాజీ కెప్టెన్ గంగూలీ బ్యాటింగ్ శైలిని గుర్తుకు తెస్తున్నాయి. ఇప్పటివరకూ జట్టు దూకుడుగానే సాగిస్తున్నది. ఒక్క వికెట్‌కూడా నష్టపోకుండా టీమ్ కెప్టెన్ ఆటను వ్యూహాత్మకంగా ముందుకు నడుపుతున్నాడు. ఇదే తీరు కొనసాగితే తొలిటెస్ట్‌ను టీమిండియాకైవసం చేసుకోవడం మరింత సులువని ఫ్యాన్స్ ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు.

# ముగ్గురు విదేశీఆటగాళ్లకు లక్నో గుడ్‌బై!



**లక్నో:** ఐపిఎల్ సీజన్‌లో ట్రోఫీ సాధన లక్ష్యంగా దిగిన లక్నోసూపర్‌జెయింట్స్ ఆశించిన ఫలితాలు రాబట్టలేకపోవడంతో వచ్చే సీజన్‌కు పలు మార్పులకు తెరతీసింది. ఆర్సీబీతో ఎలిమినేటర్ మ్యాచ్‌లో ఓడి టోర్నీనుంచి నిష్క్రమించింది. ఈసారి కూడా ఎలిమినేటర్ మ్యాచ్‌ఖలోనే ముంబయి ఇండియన్స్ చేతిలో ఓటమి పాలయింది. కెఎల్ రాహుల్‌తోపాటు కీలకమైన ఆటగాళ్లు గాయాలతో జట్టుకు దూరం కావడం,యువ ఆటగాళ్ల వైఫల్యం స్టార్ ఆటగాళ్లు ఫామ్ కోల్పోవడం లక్నో టైటిల్‌ఛాన్స్‌లను దెబ్బతీసింది. 14 మ్యాచ్‌ల్లో ఎనిమిది గెలిచిన లక్నో మయూడో స్థానంలో నిలిచింది. ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో జట్టును మరింత శక్తివంతంచేసేందుకు మరింత చర్యలు చేపట్టింది. జట్టుకు అవసరం లేనివారనికి గుడ్‌బై చెప్పాలని నిర్ణయించింది. ముగ్గురు విదేశీ ఆటగాళ్లను వదులుకుంటోంది. నవీన్ ఉల్‌హక్ మంచిప్రదర్శన చేసినా విరాట్‌కోహ్లీతో జరిగిన ఘర్షణ ఫ్రాంచైజీ ప్రతిష్టకు భంగం కలిగించింది. లక్నో మెంటార్ గౌతమ్ గంభీర్‌కూడా ఈ గొడవకు ఆజ్యం పోయడంతో ఆ ఫ్రాంచైజీని అభిమానించేవారికంటే ద్వేషించేవారే ఎక్కువ ఉన్నారు. దీనికోసం ఫ్రాంచైజీ దిద్దుబాటను ప్రారంభించింది.ఇందుకోసం హక్‌తోపాటు మెంటార్ గౌతమ్‌గంభీర్‌ను కూడా వదిలేస్తోంది. అలాగే కైల్‌మేయర్స్ కీలక మ్యాచ్‌లో దారుణంగా విఫలం అయ్యాడు. ఆతని కారణంగా క్వింటన్ డీకాక్‌ను బెంచ్‌కు పరిమితంచేసి లక్నో మూల్యం చెల్లించుకుంది. అందువల్లనే ఇపుడు మేయర్స్‌ను వదులుకుంటున్నది. రొమారియో షెఫర్డ్‌ను బ్యాకప్ ప్లేయర్‌గా తీసుకుంది. ఒకే ఒక్క మ్యాచ్ ఆడిన రొమారియోకు బ్యాటింగ్, బౌలింగ్‌చేసే ఛాన్స్‌రాలేదు. ఇతర లీగ్‌లతోపాటు అంతర్జాతీయ క్రికెట్‌లోకూడా రొమారియో విఫలం అవుతుండటంతో ఆతడినివదిలేయాలని లక్నో మేనేజ్‌మెంట్ భావిస్తోంది.

# ఎన్‌ఎస్‌ఇ ట్రేడింగ్‌లో మార్పులు

**ముంబై, జులై 13:** గత కొన్ని నెలలుగా దేశీయ స్టాక్ మార్కెట్ల పని తీరును మెరుగుపరిచేందుకు ఎన్‌ఎస్‌ఇ అనేకమార్పులకు నాంది పలుకుతోంది. ఈ క్రమంలో ఇటీవల ఎస్‌జిఎక్స్ నిఫ్టీని 'గిఫ్ట్ నిఫ్టీ'గా పేరు మార్చడంతో పాటు ట్రేడింగ్ వేళల్లోనూ మార్పులు తీసుకొచ్చింది. అయితే తాజాగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ బ్యాంకు నిఫ్టీ, నిఫ్టీ మిడ్‌క్యాప్ సెలెక్ట్ ఫ్యూచర్స్ అండ్ ఆప్షన్స్ కాంట్రాక్టుల ఎక్స్‌పైరీ విధానంలో కొత్త మార్పులను తీసుకొచ్చింది. సెప్టెంబర్ 4, 2023 నుంచి బ్యాంకు నిఫ్టీ వీక్లీ ఎఫ్‌అండ్‌ఒ కాంట్రాక్టులు గురువారం కాకుండా బుధవారాలతో ముగియనున్నాయి. దీనిలో భాగంగా మొదటి బుధవారం వీక్లీ ఎక్స్‌పైరీ సెప్టెంబర్ 6, 2023కి షెడ్యూల్ చేయబడింది. ఒకవేళ బుధవారం ఏదైనా కారణాల వల్ల సెలవు దినం అయినా ముందరి రోజు కాంట్రాక్టుల గడువు ముగుస్తుందని ఎన్‌ఎస్‌ఇ స్పష్టం చేసింది. అయితే బ్యాంకు నిఫ్టీ నెలవారీ, క్వార్టర్లీ కాంట్రాక్టుల గడువు ముగింపు రోజుల్లో ఎటువంటి మార్పు లేదని తన సర్క్యులర్‌లో ఎన్‌ఎస్‌ఇ వెల్లడించింది. ఈ ఒప్పందాల గడువు మాత్రం ప్రతి నెల లేదా త్రైమాసికంలో చివరి గురువారం ముగుస్తుంది. 'ట్రేడింగ్ సైకిల్‌లో ఎటువంటి మార్పులేదు అంటే నిఫ్టీ బ్యాంకు 4 వీక్లీ ఎక్స్‌పైరీ కాంట్రాక్ట్‌లు, 3 నెలవారీ గడువు కాంట్రాక్టులు, 3 త్రైమాసిక గడువులు కొనసాగుతుంది' అని ఎన్‌ఎస్‌ఇ తెలిపింది. ఇదే క్రమంలో నిఫ్టీ మిడ్‌క్యాప్ విషయానికి వస్తే, వారాంతపు, నెలవారీ ఎక్స్‌పైరీ ఇకపై బుధవారానికి బదులుగా సోమవారానికి మార్చబడినట్లు ఎన్‌ఎస్‌ఇ తెలిపింది.




మొదటి సోమవారం గడువు ఆగస్టు 21, 2023న ముగుస్తుంది. కొత్త షెడ్యూల్ ప్రకారం, సోమవారం–నిఫ్టీ మిడ్‌క్యాప్ ఆప్షన్స్, మంగళవారం– నిఫ్టీ ఫైనాన్షియల్ సర్వీసెస్, బుధవారం– బ్యాంకు నిఫ్టీ, గురువారం– నిఫ్టీ 50 ఎక్స్‌పైరీ కానున్నాయి. అలాగే బిఎస్‌ఇ రీలాంచ్ చేసిన సెన్సెక్స్ బ్యాంకెక్స్ ఎఫ్‌అండ్‌ఒ కాంట్రాక్టుల గడువు శుక్రవారంతో ముగుస్తుంది.

# భారత్‌లో రూ.20లక్షలకే టెస్లా!

**న్యూఢిల్లీ, జులై 13:** భారత్ మార్కెట్లోకి వీలైనంత త్వరగా అడుగుపెట్టేందుకు ఎలక్ట్రానిక్ కార్ల దిగ్గజం టెస్లా ప్రయత్నాలు మరింత ముమ్మరం చేసింది. దేశంలో కార్ల ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు అవసరమైన పెట్టుబడి ప్రతిపాదనల కోసం భారత ప్రభుత్వంతో టెస్లా చర్చలు ప్రారంభించినట్లు తెలిసింది. యేటా ఐదులక్షల విద్యుత్ వాహనాల ఉత్పత్తి చేసే సామర్థ్యం గల ప్లాంట్‌ను ఏర్పాటుచేయాలని టెస్లా భావిస్తుంది. ఈ యూనిట్‌లో ఉత్పత్తి చేసిన కార్లను ఇండో–పసిఫిక్ ప్రాంతంలోని దేశాలకు భారత్ నుంచే ఎగుమతి చేయాలని ఎలాన్‌మస్క్ కంపెనీ ప్రణాళికలుచేస్తోంది. ఈ మేరకు ప్రభుత్వంలోని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. ఇక భారత్‌లో విద్యుత్ వాహనాల




ప్రారంభధర రూ.20లక్షలుగా ఉండనున్నట్లు తెలుస్తోంది. అయితే ఈ వార్తలపై టెస్లాగానీ, అటు కేంద్ర ప్రభుత్వం నుంచి గానీ ఎలాంటి స్పందనరాలేదు. గత నెల ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమెరికా పర్యటన సందర్భంగా టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ఆయనతో భేటీ అయిన విషయం విదితమే. ఆ తర్వాత మస్క్ మాట్లాడుతూ, భారత్‌లో టెస్లా కార్యకలాపాలు వీలైనంత త్వరగా ప్రారంభమవుతాయని, త్వరలోనే దీనిపై ప్రకటన ఉండే అవకాశముందని తెలిపారు. ఈ భేటీ తర్వాతే భారత్ ప్రభుత్వంతో టెస్లా సంప్రదింపులు మొదలైనట్లు తెలుస్తోంది. భారత మార్కెట్లోకి టెస్లా ప్రవేశంపై ఎప్పటి నుంచో చర్చ జరుగుతోంది. అయితే భారత్‌లోకి దిగుమతి చేసుకునే విలాసవంతమైన కార్లపై ప్రభుత్వం భారీ ఎత్తున సుంకం విధిస్తోంది. 'కాస్ట్ ఇన్సూరెన్స్ ఫ్రెయిట్' విలువ 40వేల డాలర్లు దాటిన కార్లపై 100 శాతం సుంకం వర్తిస్తోంది. టెస్లా మోడళ్లన్నీ దాదాపు ఈ కేటగిరీలోకే వస్తున్నాయి. దీంతో పన్నులను తగ్గించాలని టెస్లా సిఇఒ ఎలాన్‌మస్క్ ఇక్కడి ప్రభుత్వాన్ని కోరారు. తర్వాత విక్రయాల తీరును బట్టి స్థానికంగా తయారీపై ఆలోచిస్తామని తెలిపారు. దీనికి ప్రభుత్వం అంగీకరించలేదు. ఇతర వాహన తయారీ సంస్థల తరహాలోనే టెస్లాను కూడా పరిగణిస్తామని తేల్చి చెప్పారు. భారత్‌లోనే తయారీని చేపట్టడం వల్ల ఖర్చు చాలా తగ్గుతుందని, అప్పుడు కార్లకు డిమాండ్ ఉంటుందని చెప్పింది. కనీసం విడిభాగాలుగా తీసుకొచ్చి భారత్‌లో అసెంబుల్ చేసే విధానంపైనైనా దృష్టిసారించాలని టెస్లాకు భారత ప్రభుత్వం సూచించింది. ఈ క్రమంలోనే గతంలో కొంతకాలం పాటు ఈ ప్రణాళికలను టెస్లా నిలిపివేయగా, ఈ యేడాది నుంచి మళ్లీ ప్రయత్నాలు మొదలు పెట్టింది.


# 66వేల మార్క్ టచ్ చేసిన సెన్సెక్స్



**ముంబై, జులై 13:** దేశీయస్టాక్ మార్కెట్లు గురువారం లాభాల్లో ముగిసాయి. అమెరికా సహా ఆసియా స్టాక్ మార్కెట్లు పుంజుకోవడంతో ఆ ప్రభావం దేశీయ మార్కెట్లపై పడింది. దీంతో ఓ దశలో 66వేల మార్కును అందుకున్న సెన్సెక్స్, చివర్లో అమ్మకాల ఒత్తిడితో స్వల్ప లాభాలతో సరిపెట్టుకుంది. నిఫ్టీ కూడా 19,400 పాయింట్ల ఎగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 164.99 పాయింట్లు పెరిగి 65,558.89 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 29.45 పాయింట్ల లాభంతో 19,413.75 పాయింట్ల వద్ద నిలిచింది. టిసిఎస్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్, ఐసిఐసిఐబ్యాంకు వంటి షేర్లు పుంజుకున్నాయి. పవర్ గ్రిడ్ కార్పొరేషన్, మారుతి సుజుకి, ఎన్‌టిపిసి, రిలయన్స్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. బ్యాంకు, మెటల్, రియాల్టీ, ఐటి స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతు కనిపించగా, ఆటో, కేపిటల్ గూడ్స్, ఎఫ్‌ఎంసిజి, హెల్త్‌కేర్, ఆయిల్ అండ్ గ్యాస్, పవర్ సెక్టార్ షేర్లలో అమ్మకాలు కనిపించాయి.

# 200 మందికి నవీ టెక్నాలజీస్‌లో గుడ్‌బై

**ముంబై, జులై 13:** ఫ్లిప్‌కార్ట్ వ్యవస్థాపకుడు సచిన్ బన్సల్ నేతృత్వంలోని ఫిన్‌టెక్ స్టార్టప్ నవీ టెక్నాలజీస్ ఉద్యోగులకు షాకిచ్చింది. ఐపిఒ సన్నాహాల్లో ఉన్న ఆ కంపెనీ తాజాగా 200 మంది ఉద్యోగులపై వేటు వేసింది. అన్ని విభాగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను తొలగించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి.




కొన్ని వారాల క్రితమే ఈ ప్రక్రియ ప్రారంభమైనట్లు తెలిసింది. ప్రధానంగా ప్రొడక్ట్ డెవలప్‌మెంట్, మేనేజ్‌మెంట్ విభాగాల నుంచి 60–70 శాతం తొలగింపులు ఉన్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఉద్యోగుల తొలగింపుపై నవీ టెక్నాలజీస్ స్పందించలేదు. రానున్న రోజుల్లో మరిన్ని తొలగింపులు ప్రకటించే అవకాశం ఉందని విశ్వసనీయ వర్గాలు పేర్కొన్నాయి. తొలగింపుల కంటే ముందు కొత్త హెచ్‌ఆర్ పాలసీ కింద రెండు అప్రైజల్స్ రౌండ్స్‌ను కంపెనీ నిర్వహించినట్లు తెలిసింది. మరోవైపు నవీ టెక్నాలజీస్ ఐపిఒకు సన్నద్ధమవుతోంది. రూ.3,350 కోట్లు సమీకరించేందుకు ఇప్పటికే సెబీకి దరఖాస్తు చేసింది.

# ఇకపై ఫ్రాన్స్‌లోనూ భారత్ యుపిఐ


**ప్యారిస్, జులై 13:** దేశంలో యుపిఐ సేవల వినియోగం రాకెట్ వేగంతో దూసుకు పోతోంది. ఈ విధానం ఎంతో సులభంగా, సురక్షితంగా ఉండడంతో వివిధ దేశాలు కూడా యుపిఐ నెట్‌వర్క్‌లో భాగస్వామ్యం కావడానికి ఆసక్తి చూపిస్తున్నాయి. ఈ లిస్టులో యూరోపియన్ దేశం ఫ్రాన్స్ కూడా ఉండడం విశేషం. ఫాస్ట్‌పేమెంట్ సర్వీస్ యుపిఐని కేవలం దేశానికే పరిమితం చేయకుండా అంతర్జాతీయంగా విస్తరించాలని మోడీ ప్రభుత్వం దృఢ నిశ్చయంతో ఉంది. రక్షణ రంగానికి సంబంధించి చర్చల నిమిత్తం భారత ప్రధాని రెండు రోజుల పాటు ఫ్రాన్స్‌లో పర్యటించనున్నారు. ఈ పర్యటనలోనే అక్కడ యుపిఐ సేవలు ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇరు దేశాల డిజిటల్ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధికి ఇదొక గొప్ప ముందడుగుగా భావిస్తున్నారు. ఈ యేడాది ఫిబ్రవరిలోత సింగపూర్‌లోనూ యుపిఐ సేవలు ప్రారంభించారు. భారత్‌కు చెందిన ఎన్‌పిసిఐతో అక్కడి పేనా జతకట్టడంతో ఇరు దేశాల మధ్య క్రాస్ బోర్డర్ ట్రాన్సాక్షన్స్ ఊపందుకున్నాయి. ఫ్రాన్స్



ప్రభుత్వం కూడా ఇందుకు సహకరిస్తే యుపిఐ సేవలను కలిగిన మొదటి ఐరోపా దేశంగా అవతరించనుంది. అన్ని ఒప్పందాలు సకాలంలో పూర్తయితే మోడీ రెండు రోజుల పర్యటనలోనే ఈ సేవలను ఫ్రాన్స్‌లో ప్రారంభించే అవకాశం ఉంది. తద్వారా సింగపూర్ మాదిరిగానే ఫ్రాన్స్‌కు కూడా మొబైల్ అప్లికేషన్స్ ద్వారా మనీ ట్రాన్స్‌ఫర్ చేసుకునే వీలు కలుగుతుంది. ఇది ఇండియాలోని ఫిన్‌టెక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధిలో ఓ గొప్ప మైలురాయిగా నిలుస్తుందని అంచనా.

# హెచ్‌సిఎల్ చేతికి ఎసాప్ గ్రూప్


**ముంబై, జులై 13:** దేశీయ మూడోఅతిపెద్ద ఐటిసేవల సంస్థ హెచ్‌సిఎల్ టెక్ జర్మన్ ఆటోమోటివ్ ఇంజినీరింగ్ సేవల సంస్థ ఎసాప్ గ్రూప్‌లో 100శాతం ఈక్విటీ వాటాను కొనుగోలుచేసింది. హెచ్‌సిఎల్‌టెక్ యూకే అనుబంధ సంస్థ ద్వారా జరిగే ఈ ఒప్పందం సెప్టెంబర్ 2023 నాటికి ముగియనుంది. ఇది ఇప్పుడు రెగ్యులేటరీ ఆమోదానికి లోబడి ఉంటుందని సంస్థ గురువారం ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. అటానమస్ డ్రైవింగ్, ఇ–మొబిలిటీ, కనెక్టివిటీ రంగాలలో భవిష్యత్తు–ఆధారిత ఆటోమోటివ్ టెక్నాలజీలో తమ పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేయడంలో ఈడీల్ తోడ్పడుతుందని కంపెనీ భావిస్తోంది. అలాగే ఐరోపా, అమెరికా, జపాన్‌లోని కీలకమైన ఆటోమోటివ్ మార్కెట్లలో విస్తరణకు ఈ కొనుగోలు సాయపడుతుందని పేర్కొంది. హెచ్‌సిఎల్ టెక్ ఈ ఆర్థిక సంవత్సరం తొలిత్రైమాసికానికి ఆసక్తికర ఫలితాల్లోకన్సాలిడేటెడ్ ప్రాతిపదికన మొదటి త్రైమాసికంలో నికర లాభం వార్షికంగా 7శాతం పెరిగి రూ.3,534 కోట్లకు చేరింది. గతేడాది ఇదే కాలంలో రూ.3,324 కోట్లు సాధించింది. అయితే గతేడాది నాలుగవ త్రైమాసికంలో సాధించిన రూ.3,983 కోట్లతో పోలిస్తే లాభాలు 11శాతం తగ్గాయి. ఇక మొత్తం ఆదాయం 12శాతం పెరిగి రూ.26,296 కోట్లకు చేరింది. గతేడాది మొదటి త్రైమాసికంలో రూ.23,464 కోట్ల ఆదాయం నమోదైంది. కంపెనీ బోర్డు వాటాదారులకు షేరుకు రూ.10 చొప్పున మధ్యంతర డివిడెండ్‌ను ప్రకటించింది. డివిడెండ్ చెల్లింపునకు ఈ నెల 20 రికార్డు డేట్‌గా నిర్ణయించింది.




# వాణిజ్యం

## ఆభరణాల దిగుమతులపై కేంద్రం ఆంక్షలు

**న్యూఢిల్లీ, జులై 13:** కేంద్రప్రభుత్వం ట్రేడ్ డెఫిసిట్ తగ్గించుకునే క్రమంలో బంగారం దిగుమతులపై ఓ కన్నేసి ఉంచుతూనే ఉంటుంది. తాజాగా మరోసారి గోల్డ్ ఆర్నమెంట్స్ దిగుమతులపై కేంద్రం ఆంక్షలు విధించింది. అవసరం లేని వస్తువుల దిగుమతిని తగ్గించేందుకు కేంద్రం కొన్ని బంగారు ఆభరణాలు, వస్తువులపై దిగుమతి పరిమితులను పెంచేసింది. తాజా నిర్ణయం తర్వాత కొన్ని బంగారు వస్తువులను దిగుమతి చేసుకోవాలంటే ప్రభుత్వం నుంచి అనుమతి లేదా లైసెన్స్ తీసుకోవాల్సి ఉంటుందని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ ఒక నోటిఫికేషన్ జారీచేసింది. అయితే భారత్–యుఎఇ సిఇపిఎ టిఆర్‌క్యూ కింద ఎటువంటి దిగుమతి లైసెన్స్



లేకుండానే ఉచితంగా దిగుమతులు అనుమతించబడతాయని డిజిఎఫ్‌టి తెలిపింది. అలాగే భారత్–ఆసియాన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం ప్రకారం ఇండోనేషియా నుంచి దిగుమతులు పెరగడంతో కొత్త ఆంక్షలు విధించబడ్డాయి. ఇందులో కొన్ని గోల్డ్ వస్తువులు టాక్స్ లేకుండా వస్తాయి. ఆభరణాలను తయారు చేయడానికి భారత దేశంలో వాటిని తిరిగి వ్యాపారులు కరిగిస్తారని తెలుస్తోంది. కొత్త యేడాది ఏప్రిల్–మే మధ్యకాలంలో ఇండియా 112.09 మిలియన్ డాలర్లు విలువైన గోల్డ్ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంది. వీటిలో 76.28 మిలియన్ డాలర్లు ఇండోనేషియా నుంచి వచ్చాయి. ఈ దిగుమతులపై 15శాతం సుంకం విధించబడింది. ఇండోనేషియా ఇండియాకు గోల్డ్ సరఫరాదారు కానప్పటికీ, గత కొన్ని నెలలుగా ఇక్కడి బులియన్ ట్రేడర్లు ఎటువంటి దిగుమతి పన్నులు చెల్లించకుండా 3-4 టన్నుల గోల్డ్ ఇంపోర్ట్ చేసుకున్నట్లు ముంబైకి చెందిన ఒక ప్రైవేట్ బులియన్ దిగుమతి బ్యాంకు డీలర్ వెల్లడించారు. లొసుగులను వినియోగించి బంగారాన్ని దిగుమతి చేసుకుంటున్నట్లు వెల్లడైంది. ఇదే సమయంలో జనవరి–ఫిబ్రవరి మధ్యకాలంలో విలువైన రాళ్లు, ముత్యాల దిగుమతి 25.36 శాతం మేర తగ్గింది. అలాగే గోల్డ్ దిగుమతులు కూడా 40శాతం మేర పడిపోయాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14